ఆదివారం
గత నాలుగేళ్లుగా ఏకైక టాబ్లాయిడ్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
4-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 155 పేజీలు: 10+4 వెల: 6.50

రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ వాయిదా 2లో
హత్రాస్ తొక్కిసలాట తర్వాత బాబా ఎక్కడ? 5లో

# ప్రజల రాజధాని అమరావతి

- గత ప్రభుత్వం విధ్వంసక చర్యలకు పాల్పడింది..
- 29 వేలమంది రైతుల నోట మట్టికొట్టాలనుకుంది..
- రైతుల త్యాగాలు మరువను.. న్యాయం చేస్తా
- ఉపాధికల్పన, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాజధానిని నిర్మిస్తా
- శిథిలాల నుంచే బంగారు భవిష్యత్తుకు నాంది
- అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేసి ప్రసంగించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల రాజధాని అమరావతిని ఉపాధికల్పన,సంపదసృష్టి,పేదరిక నిర్మూలన లక్ష్యంగా నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.గతంలో ఎందరో పెట్టుబడులకు ముందుకు వచ్చారు.గత ప్రభుత్వ వికృత చేష్టలు,విధ్వంసక చర్యలతో వెనక్కు తగ్గారు.సింగపూర్ అమరావతి రాజధాని నిర్మాణానికి ఒక ప్రణాళికను ఇచ్చింది.ఆ దేశంలో కీలక కంపెనీ ఇక్కడ పెట్టుబడులకు ముందుకు వచ్చింది.గత ప్రభుత్వం ఏం చేసిందో తెలియనది కాదు. అమరావతి రైతుల త్యాగాలు మరవను, వారిపై గత ప్రభుత్వం పెట్టిన కేసుల విషయంలో త్వరలో కీలక నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద భూ సేకరణ ప్రాజెక్టు అమరావతి అన్నారు.ఇంత పెద్ద రాజధాని ఎక్కడా ఉండదన్నారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రాజధాని అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కొంత భావోద్వేగానికి గురయ్యారు. ఎంత నీచమైన పరిస్థితులు గత ప్రభుత్వం సృష్టించిందన్నారు. అందమైన భవనాలను తుది దశలో నిలిపివేసింది, రహదారులు, అంతర్గత దారుల స్దితి దారుణంగా మారిందన్నారు.

2019 ముందు అమరావతి పరిస్థితి,నేటి పరిస్థితులను చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.ఇది ఏ ఒక్కరి రాజధాని కాదు. యావత్ రాష్ట్ర ప్రజలదని తెలిపారు. ప్రతి తెలుగు బిడ్డ అమరావతి నాది అని గర్వంగా గుర్తించాలి చెప్పుకోవాలన్నారు కొత్తగా ప్రణాళికలు ఏమీ లేవని, పాత వాటినే కొనసాగిస్తూ నిర్మాణం చేస్తామని తెలిపారు. అమరావతి అనేది ఆ కాలంలో ప్రముఖ నగరం, రాష్ట్ర విభజన జరుగుతుందని అమరావతి రాజధాని >>2



బుధవారం అమరావతిపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌చేస్తున్న సిఎం చంద్రబాబు

అమరావతి అనుసంధాన రహదారుల అభివృద్ధి 3లో



## 3 నెలల్లో ఉచిత ఇసుక పాలసీ
### - మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,జులై 3,ప్రభాతవార్త :** రానున్న మూడునెలల్లో ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి ఉచితంగా ఇసుకను అందరికీ అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర గనులు,భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా నిర్మాణ రంగాన్ని పునరుద్ధరించి,ఆ రంగంపై ఆధారపడి కార్మికులు అందరికి >>2

## సముద్రపు కోతకు శాశ్వత పరిష్కారం
### ఉప్పాడ తీర ప్రాంతాన్ని పరిశీలించిన డి.సిఎం పవన్
### మారిటైం బోర్డు, కేంద్ర శాఖల అధికారులతో కలిసి తీరప్రాంతంలో పర్యటన


బుధవారం పిఠాపురం నియోజకవర్గంలో ప్రజల సమస్యలు వింటున్న డిప్యూటీ సిఎం పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 3, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే పనిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మొదలు పెట్టారు. ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడేందుకు గానూ కార్యాచరణకు దిగారు. బుధవారం ఉప్పాడ తీరంతో సముద్రపు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ మారీటైం బోర్డు, కేంద్ర ఖగోళ శాస్త్ర మంత్రిత్వ శాఖ (ఎర్త్ సైన్స్ మినిస్ట్రి) అధికారులు, రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపారు. సముద్రపు కోతకు గలకారణాలు, నివారణ మార్గాలను వారిని అడిగి తెల్సుకున్నారు. ఉప్పాడ తీరంలోనే సముద్రం ఎందుకు ముందుకు వస్తోంది..? దీనికి గల కారణాలు, తీరాన్ని కోతకు గురి కాకుండా చేయాల్సిన నివారణ మార్గాలు అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. దీనిపై శాస్త్రీయంగా సర్వే నిర్వహించి పనులు మొదలు పెట్టాలని చెప్పారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.ఉప్పాడ గ్రామ తీర ప్రాంతంలో మొత్తం 84ఎకరాల విస్తీర్ణంలో భూమి సముద్రంలో కలిసిపోయిందని జిల్లా సర్వేయర్ శ్రీ లక్ష్మి నారాయణ పవన్ కల్యాణ్‌కు సూచించారు. 60 ఎకరాలుకోతకు గురయ్యాక సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. సర్వే ప్రారంభించిన తర్వాత మరో 20 ఎకరాలు సముద్రంలోకి వెళ్లిపోయిన విషయాన్ని వివరించారు. మొత్తం యు.కొత్తపల్లి మండల పరిధిలోని 8 తీర ప్రాంత గ్రామాల్లో 1360 ఎకరాలు కోతకుగురైన విషయాన్ని తెల్సుకుని పవన్ కల్యాణ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చెన్నై నుంచి ఉప్పాడ తీర ప్రాంత కోతపై పరిశోధన జరిపేందుకు వచ్చిన కేంద్ర ఖగోళ శాస్త్ర మంత్రిత్వశాఖ అధికారులు, మారీటైంబోర్డు అధికారులను సముద్రపు కోతపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలనిస్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎంపి ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీవర్మ, జనసేన సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్, బిజెపి ఇంచార్జ్ కృష్ణంరాజు, జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పూల వర్షంతో స్వాగతించిన ఉప్పాడ ప్రజలు..**

ఉప్పాడ తీరప్రాంత కోతకు గురవుతున్న సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అధికారు లతో కలిసి వాటి అధ్యయనానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ విచ్చేశారు. ఆ ప్రాంతంలో ఉప్పాడ గ్రామ ప్రజలు, తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. మత్స్యకార మహిళలు పూల వర్షం కురిపించి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## ఆర్థిక పరిస్థితిపై పూర్తి వివరాలివ్వండి
### అధికారులను ఆదేశించిన ఆర్థిక మంత్రి పయ్యావుల



**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆర్థిక పరిస్దితులపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. అయిదేళ్లుగా ఆయా శాఖలో నిధుల వినియోగం, వాటితో నిర్వహించిన పనులు ఇతరంశాలపై సవివర నివేదికను ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ నెలలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వివరాలను కోరుతున్నారు. ఇప్పటి పరిస్దితుల్లో రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ ఉన్న బిల్లులపై ఆర్థిక శాఖ అధికారులు సమాచారం సేకరిస్తున్నారు. పెండింగ్ బిల్లులపై వెంటనే పూర్తి సమాచారం ఇవ్వాలని అన్ని శాఖలకు ఆర్థిక శాఖ లేఖలు రాసింది. అయితే, పెండింగ్ బిల్లులు అరకొరగా సమాచారాన్ని కొన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారు ఇస్తున్నారు.

మొత్తంగా 10వేల కోట్ల రూపాయలు మాత్రమే పెండింగ్ బిల్లులు ఉన్నట్టు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, శ్వేత పత్రం కోసం చేస్తున్న కసరత్తులో పెండింగ్ బిల్లుల అరకొర సమాచారం పై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అభ్యంతర వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం కోరుతూ మరోసారి అన్ని శాఖలకు లేఖలు రాయాలని ఆర్థిక మంత్రి వెల్లడించారు.

పెండింగులో సమాచారం ఇవ్వని అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని లేఖలో పేర్కొన్నాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలు జారీ చేశారు.

## ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ రాజీనామా



**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ బుధవారం రాత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నీజర్ ఆమోదించినట్టు తెలిసింది. కాగా గత అయిదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో గౌతమ్‌సవాంగ్ కొన్నాళ్లపాటు డిజిపిగా విధులు నిర్వహించారు. 2019 మే నుంచి 2022 ఫిబ్రవరి వరకు ఆ పదవిలోఉన్న ఉద్యోగ విరమణకు రెండేళ్ల ముందుగానే రాజీనామా చేసిన ఆయన్ని అనంతరం అప్పటి ప్రభుత్వం ఎపిపిఎస్సీ చైర్మన్‌గా నియమించిన సంగతి తెలిసిందే.

2022 మార్చిలో ఆయన ఆ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఒక దశలో సవాంగ్ వైఎస్సార్సీతో అంటకాగిన అధికారిగా ముద్రవేసుకున్నారు. అప్పట్లో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు వైఎస్సార్సీ మూకలు రాళ్లదాడికి యత్నిస్తే.. నిరసన తెలిపే హక్కు.. రాజ్యాంగం కల్పించిందని అంటూ సవాంగ్ చేసిన వ్యాఖ్యలు భారీస్థాయిలో వివాదాస్పదమయ్యాయనే విషయం విదితమే.

## 'నిఘా' అధిపతిగా లడ్డా బాధ్యతలు



**విజయవాడ,జూలై3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర నిఘా విభాగాధిపతిగా మహేష్‌చంద్ర లడ్డాను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 1998 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన లడ్డా కేంద్ర సర్వీసుల్లో డిప్యుటేషన్ ముగించుకుని ఎపి ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. దాంతో ఆయన్ను నిఘా విభాగాధిపతిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. లడ్డా గతంలో ప్రకాశం, నిజామాబాద్, గుంటూరు జిల్లాల్లో ఎస్పీగా పని చేశారు. హైదరాబాద్ ఈస్ట్ డిసిపిగా, జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎలో దాదాపు ఐదేళ్లపాటు ఎస్పీగా, డిఐజిగా విధులు నిర్వర్తించారు. విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమిషనర్‌గా, విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా, నిఘా విభాగంలో ఐజీగానూ పని చేశారు. 2019- >>2

# 'కృష్ణ'కు గోదావరి నీరు

### పట్టిసీమ 2, 4, 6 పంపులద్వారా నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల
### రాయలసీమకోసం కృష్ణా జలాలు
### కృష్ణా డెల్టాలో ముందస్తు ఖరీఫ్ పంట


పట్టిసీమ నీరు ప్రవాహ మార్గాన్ని పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, జులై 3, ప్రభాతవార్త:** దేశంలోనే నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని 2,4,6 పంపుల ద్వారా గోదావరి జలాలను బుధవారం ఉదయం మంత్రి విడుదల చేశారు.

ఈ సందర్భంగా యంత్రాల వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు,ముప్పిడి వెంకటేశ్వర రావు, పత్సమట్ల ధర్మరాజులతో కలిసి పూజలు చేశారు అనంతరం నీరు విడుదల ప్రదేశంలో గోదారమ్మకు పూజలు చేసి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఏటా వేలాది టీఎంసీల గోదావరి వరద నీరు వృధాగా సముద్రంలోని పోతుందని,పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యేలోగా దానిలో కొంతమేరైనా సాగుకి, త్రాగునీటికి వినియోగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014లో నదుల అనుసంధానం కార్యక్రమంలో భాగంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రణాళిక చేశారన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 2016, 2017, >>2

## మెగా డిఎస్సీ గడువు పెంపు - మంత్రి లోకేష్



2లో



## రాహుల్‌కు అదనపు భద్రత
### హిందూత్వ వ్యాఖ్యలతో విపక్ష నేతకు దాడి హెచ్చరికలు

**న్యూఢిల్లీ,జులై 3:** ఇండియా కూటమి లోక్‌సభా పక్షనేత ఎంపి రాహుల్ గాంధీకి ఢిల్లీపోలీసులు భద్రతను పెంచారు. కొన్ని హిందూత్వ గ్రూపులనుంచి ఆయనపై దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో పోలీసులు వెంటనే ఆయనకు భద్రతను పెంచారు. స్థానిక పోలీసులతోపాటు ఒక పారామలిటరీ ప్లాటూన్‌ను రాహుల్‌గాంధీ నివాసంముందు ఏర్పాటుచేసారు. కాషాయపార్టీపైనా, హిందూత్వంపై అనుచిత వ్యాఖ్యలుచేసారని రాహుల్‌పై కొన్ని హిందూ అతివాద సంస్థలు, నేతలు హెచ్చరికలుచేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాహుల్ గాంధీకి సిఆర్‌పిఎఫ్ సెక్యూరిటీ ఉన్న సంగతి తెలిసిందే. లోక్‌సభలో ప్రతిపక్ష నేత కావడం, ఇండియా కూటమి పక్షనేతగా వ్యవహరిస్తుండటంతో ఆయన భద్రతను సమీక్షించిన ఢిల్లీ పోలీసులు అదనపు సిబ్బందినినియమించారు. ఒక పారామిలిటరీ బృందంతోపాటు ఢిల్లీ పోలీసుల బృందం కూడా ఆయన నివాసం వద్ద అదనంగా నియమించారు. కాగా రాహుల్ గాంధీ పార్లమెంటులో చేసినప్రసంగాలపై అధికారపక్షం నుంచి హిందూ సంఘాలు, ఆర్ఎస్ఎస్ >>2



బుధవారం అమరావతి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# ఉచిత ఇసుక పాలసీ

>> పెద్దఎత్తున ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన ఇసుక విధానం వల్ల రాష్ట్రంలో నిర్మాణ రంగమంతా కుదేలైందని,ఆ రంగంపై ఆధారపడ్డ 40రంగాలకు చెందిన కార్మికులు రోడ్డున పడటం జరిగిందన్నారు.ప్రైవేటు ఏజన్సీలకు గత ప్రభుత్వం ఇసుకను అమ్ముకోవడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునే అంశంపైనే దృష్టి సారించడం వల్ల కోట్లాది మంది కార్మికులు ఎంతగానో నష్టపోయారన్నారు.ప్రస్తుతం వర్షాకాలం అవ్వడం వల్ల సెప్టెంబర్ లోపు రీచ్‌ల నుండి ఇసుక తవ్వకాలకు వీలుండదన్నారు.రానున్న పది పదిహేను రోజుల్లోపు రాష్ట్రంలో అధికారికంగా, అనధికారికంగా ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లను గుర్తించి వాటిల్లో అందుబాటులో ఉన్న ఇసుకను ప్రజలకు ఉచితంగా పంపిణీచేస్తామన్నారు. రానున్న 3నెలలపాటు దాదాపు కోటి టన్నుల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. స్టాక్ పాయింట్ల నుండి ఇసుక రవాణాచేసే వాహనాల చార్జీలను కూడా నియంత్రించి అతి తక్కువ చార్జీలకే ఇసుక రవాణా అయ్యే విధంగా,ఇసుక బ్లాక్ మార్కెటింగ్ కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మెగా డిఎస్సీ గడువు పెంపు

**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మెగా డిఎస్సీకి సన్నద్ధమయ్యే అభ్యర్థులకు 'కూటమి' ప్రభుత్వం తియ్యటి 'వార్త' చెప్పింది. పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం ఇవ్వాలని వినతులు రావటంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.
'టెట్'కు 90 రోజులు, మెగా డిఎస్సీకి 90 రోజులు సమయం ఇచ్చింది. అభ్యర్థుల నుంచి అత్యధికంగా వినతులు రావటంతో మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. పూర్తి షెడ్యూల్‌తో ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ వెలువరించనుందని తెలిపారు.

**వయోపరిమితిపై నిర్ణయం:**
మెగా డిఎస్సీలో వయోపరిమితి సడలింపుపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. మెగా డిఎస్సీలో కొన్ని జిల్లాలకు ఎస్జీటీ పోస్టులు తక్కువగా ఉన్నాయని పలువురు తన దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ఎలా ఉండాలో తల్లి దండ్రుల నుంచి అభిప్రాయలు సేకరించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల రెన్యూవల్ విషయంలో అనవసర ఆంక్షలు విధించొద్దని మంత్రి సూచించారు. టెట్ సిలబస్‌లో మార్పు చేయలేదని సిలబస్ వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచామని అధికారులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు.

# రాజధాని అమరావతి

>> అవుతుందని ఎవరూ ఊహించలేదు. రాజధానికి అమరావతి పేరు పెట్టాలని రామోజీరావు సూచించారు. అమరావతి పేరును క్యాబినెట్‌లో వందశాతం అంగీకరించారు. ప్రతి గ్రామం నుంచి మట్టి నీరు తెచ్చి అమరావతిలో ఉంచాం.యమునా నది నీరు, పార్లమెంట్ మట్టిని ప్రధాని మోడీ తెచ్చారు. దేశంలోని ప్రముఖ దేవాలయాల పవిత్ర జలం, మట్టి తెచ్చాం. ఆ పవిత్ర జలం, మట్టి మహిమ అమరావతిలో ఉంది. అందుకే అమరావతిని ఎవరూ కదిలించలేకపోయారు. రాష్ట్రంలో ఎటుచూసినా సమదూరంలో ఉన్న ప్రాంతం ఇది. రాష్ట్ర భవిష్యత్తును ఆకాక్షించే ఎవరైనా అమరావతిని ఒప్పుకోవాలి. విజయవాడ, గుంటూరు మధ్యే రాజధాని ఉండాలని శివరామ కృష్ణ కమిటీ కూడా చెప్పింది. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన అనుభవం నాకుఉంది. తొమ్మిదేళ్లలో సైబరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం. కృష్ణానది నుంచి నీళ్లు తెచ్చి సైబరాబాద్‌కు ఇచ్చాం. 29 వేల మంది రైతులు 34,400 ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారు. రైతులు ఇచ్చిన భూమికి ఏటా పరిహారం ఇచ్చాం. పదేళ్ల వరకు పరిహారం ఇస్తామని రైతులకు చెప్పాం. రైతు కూలీలకు కూడా పరిహారం ఇచ్చాం. రైతులు ఇచ్చింది, ప్రభుత్వ భూమి కలిపి 53,745 ఎకరాలు సమకూరింది. రాజధాని రాష్ట్రానికి నడిమధ్యనే ఉండాలని ఆనాడు ప్రతిపక్షనేతగా జగన్ చెప్పారు. కానీ, అధికారంలోకి వచ్చాక జగన్ ఏం చేశారో ప్రజలే చూశారు. దేశంలో ఏ నగరానికి లేని సౌలభ్యత అమరావతికి ఉంది. ఇన్నికిలోమీటర్ల రివర్ ఫ్రంట్ ఎక్కడా లేదు. ఒక వైపు గోదావరి, మరో వైపు కృష్ణా రెండు నదుల అనుసంధానంతో ఎప్పుడూ ఫ్రెష్ వాటర్ అందుబాటులో ఉంటుంది. విభజన సమయంలో మనకు లోటు బడ్జెట్ ఉంది. ప్రాజెక్టు ఏదైనా విన్ విన్ పరిస్థితిలోనే ముందుకు తీసుకెళ్లా అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక మంది ముందుకొచ్చారు. సింగపూర్ మనకు మాస్టర్‌ప్లాన్ ఇచ్చింది. తొమ్మిది విభాగాల్లో అమరావతి హబ్‌గా మారాలని ఆకాంక్షించాం. ఫైనాన్షియల్, నాలెడ్జ్, టూరిజం, ఎలక్ట్రానిక్, హెల్త్ సిటీ ప్రతిపాదించాం. దేశం లోని ఏ నగరానికీ అమరావతిలా సౌలభ్యం లేదు. జగన్ వచ్చాక అమరావతిలో జరుగుతున్న పను లనుఆపేశారు. అధికారంలోకి వచ్చినవెంటనే ప్రజా వేదిక కూల్చేశారు. ఏ కట్టడం కట్టాలన్నా పదిసార్లు ఆలోచిస్తాం. అమరావతి రైతులను అనేక రకాలుగా అవమానించారు.శ్రీకాకుళం యాత్రకు వెళ్తే మధ్యలోనే అడ్డుకున్నారు. అమరావతి రైతుల త్యాగం చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది.రాజధానిని మార్చిన వ్యక్తి గతంలో ఎవరూ లేరు. క్యాపిటల్ మార్పు జరిగితే ఏం జరుగుతుందో దేశానికిది కేస్ స్టడీ. ఇంతగా విధ్వంసం చేసిన వ్యక్తి రాజకీయాలకు అర్హుడేనా? కేసులు ఎదుర్కొంటున్న అమరావతికి రైతులకు న్యాయం చేస్తాం. ఏం జరిగినా వెనక్కి చూడను. ముందుకే వెళ్తా న్యాయపరమైన చిక్కులుతొలగించి పనులు శరవేగంగాపూర్తి చేస్తాం. ఒకసారి నమ్మకం కోల్పోతే పెట్టుబడిదారులు మళ్లీరారు. ఇప్పుడు పెట్టుబడి దారులను రప్పించాలంటే చాలా కష్టపడాలి. మళ్లీ ఇబ్బందులు రావని భరోసా ఏమిటని అడుగుతున్నారు?మన రాష్ట్రంలో అవకాశాలు లేవా ప్రజలకు తెలివితేటలు లేవా? మన రాష్ట్రం రైస్‌బౌల్ అని దేశవ్యాప్తంగా పేరుంది. మనకు మంచి భూములు ఉన్నాయి. పండించే రైతులు ఉన్నారు. అమరావతికి బ్రాండ్ ఇమేజ్ ఎలా తేవాలనే ఆలోచిస్తున్నాం. ఈ శిథిలాల నుంచే బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతాం. ఇక్కడ సంపద సృష్టి, ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన జరగాలి. అమరావతిలో పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. అంచెలంచెలుగా పూర్తి చేస్తాం అని చంద్రబాబు తెలిపారు.

**అన్ని సమస్యలు చర్చిండానికే ఢిల్లీ వెళ్తున్నాను**

రాష్ట్రానికి చెందిన అన్ని సమస్యలు ముఖ్యంగా పోలవరం,అమరావతి,ఆర్థికస్థితిగతలుపై కేంద్రంతో చర్చించేందుకే ఢిల్లీ వెళ్తున్నానని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఆయన ఈ సాయంత్రం ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లారు. ఆయన రాత్రికి అక్కడ బసచేస్తారు.రాష్ట్రం నుంచి కేంద్రమంత్రి వర్గంలో ఉన్న టిడిపి,బిజెపికి చెందిన మంత్రులతో ఆయన మాట్లాడతారు.గురువారం ప్రధాని నరేంద్రమోడీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, జలశక్తి శాఖా మంత్రులతో సమావేశం అవుతారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన కీలకంశాలను చర్చిస్తానన్నారు. ఇదే సందర్భంలో ఆయన రాష్ట్రంలో పెన్షన్లతో సహా ఏ ఒక్క లబ్దిదారును తొలిగించమన్నారు.అందరికి గతంలో అందుతున్న సంక్షేమం అందుతుందన్నారు.

# రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ వాయిదా

**విజయవాడ, జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ నెల 28న జరగవలసిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను వాయిదా వేసారు.ఆ మేరకు ఎపిపిఎస్సీ కార్యాలయం నుంచిపత్రికా ప్రకటన విడుదలయింది. పాలనాపరమైన కారణాలతోనే పరీక్షలను వాయిదా వేసినట్లు ఎపిపిఎస్సీ విడుదలచేసిన ప్రకటనలోస్పష్టం చేసింది. పరీక్ష తేదిని త్వరలోనే వెల్లడిస్తామని తెలిపింది. తేది వెల్లడి సందర్భంలోనే విధి,విధానాలు, తదితర వివరాలు వెల్లడిస్తామని వివరించింది.



బుధవారం బెంగలూరులో కర్ణాటక డిప్యూటీ సిఎం డి.కె. శివకుమార్‌తో భేటీ అయిన పిసిసి చీఫ్ షర్మిల

# 'కృష్ణ'కు గోదావరి నీరు

>> 2018 సంవత్సరాలలో ఏటా పదిలక్షల ఎకరాలకు సాగునీరు అందించామని, 40వేల కోట్ల రూపాయల విలువైన పంటను రైతులు పండించి, సంపద సృష్టించారని ఇది ముఖ్యమంత్రి దూరదృష్టికి నిదర్శనమన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణడెల్టాకి సాగు నీరు అందించడం ద్వారా ముందస్తు ఖరీఫ్ పంట వేసుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందన్నారు.
కృష్ణా జలాలను అటు రాయలసీమకి వినియోగించడం జరుగుతుందన్నారు.2014లో తమ ప్రభుత్వం గెలిచిన తర్వాత పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రైతుల కలలను నెరవేర్చేందుకు ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన తెలంగాణతోనే ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపాలని కేంద్ర ప్రభుత్వంపై చంద్రబాబు నాయుడు చొరవ కారణంగానే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమమైందని మంత్రి చెప్పారు.పట్టిసీమ ద్వారా 20 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాలోని సాగు త్రాగునీటికి వినియోగిస్తామన్నారు. పట్టిసీమ రాష్ట్రానికి బంగారుసీమ అని మంత్రి కొనియాడారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రాధాన్యతాక్రమంలో రాష్ట్రంలోని అన్నీ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. ఒకే రోజు పట్టిసీమ, తడిపూడి, పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల పథకాలద్వారా నీటిని విడుదల చేయడం ఒక రికార్డు అని మంత్రి చెప్పారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 8 వేల క్యూసెక్కులు, తాడిపూడి ద్వారా 875 క్యూసెక్కులతో కృష్ణా డెల్టాలోని రైతులకు పురుషోత్తపట్నం ద్వారా 3500 క్యూసెక్కులు, పుష్కర ఎత్తిపోతల పథకాల ద్వారా 1200 క్యూసెక్కులు నీటిని విడుదల చేసి ఏలేరు రిజర్వాయర్‌లో నీటినిల్వలను పెంచి ఉత్తరాంధ్రకు సాగునీరు ప్రజలకు త్రాగునీరు అందిస్తామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కూడా నీరు అందిస్తామన్నారు.2014 డయాఫ్రమ్‌వాల్ పూర్తి కాకుండా నిర్మాణ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులను మార్చవద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటీ హైదరాబాద్‌కు చెందిన ఐఐటి నిపుణులు చెప్పినప్పటికీ గత ప్రభుత్వం నిర్మాణ ఏజెన్సీని మార్చి, ఇంజనీరింగ్ అధికారులను బదిలీ చేసి చారిత్రాత్మిక తప్పిదం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సమస్యలను తొందర్లోనే అధిగమించి ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి చెప్పారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలో నీటి విడుదల చేసిన అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు తాడిపూడి ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్లి అక్కడ కూడా నీటిని విడుదల చేశారు.జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి,ఐటిడిఏ పిఓఎం.సూర్యతేజ,శాసన సభ్యులు చిర్రి.బాలరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజే,ఆర్డీఓ కె.అద్దయ్య,ఇరిగేషన్ శాఖ ఎస్ఈ. నరసింహమూర్తి, ఈఈబి. ఏసుబాబు, డిఈ పెద్దిరాజు,రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, తహశీల్దార్ జివి.ప్రసాద్, ఎంపిడిఓ జి.శ్రీనివాస్,సర్పంచ్ సబ్బవరపు శ్రీరామమూర్తి,ఎంపిటిసి సోమరోతు అనితా కుమారి,బొరగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పోలవరం ప్రాజెక్ట్ సైట్ ఆఫీస్ సమావేశపు హాలులో అంతర్జాతీయ నిపుణుల బృందం సభ్యులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమావేశమై వివరాలను అడిగి తెలుసుకున్నారు.


**THE GOVERNMENT OF BODOLAND**
Results of 03/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:03/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- ND 816776
2nd Prize Rs.1000000/- 332567
3rd Prize Rs.7000/- 65444
4th Prize Rs.3500/-
12799 37378 47877 60619 85900
88030 88956 90788 94361 98654
5th Prize Rs.200/-
0098 1872 1904 2372 2962
3207 3614 3984 4142 9295
6th Prize Rs.100/-
0455 0971 3802 6234 7088
7244 8287 8310 9550 9684
7th Prize Rs.50/-
016 133 257 328 497
555 649 731 896 981
8st Prize Rs.100000/- 816776
9st Prize Rs. 50000/- 16776
10st Prize Rs. 30000/- 6776
11st Prize Rs. 1000/- 776
12st Prize Rs. 100/- 76
13st Prize Rs. 10/- 6

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SK 181408
2nd Prize Rs.1000000/- 661484
3rd Prize Rs.7000/- 98261
4th Prize Rs.3500/-
13539 17233 29005 29367 37147
56465 58743 60972 73114 84459
5th Prize Rs.200/-
0117 0425 1017 2389 2834
4545 4746 5229 6368 8382
6th Prize Rs.100/-
2099 2922 2970 3042 3823
4385 5375 6224 6786 9525
7th Prize Rs.50/-
052 193 212 399 443
538 663 759 846 962
8st Prize Rs.100000/- 181408
9st Prize Rs. 50000/- 81408
10st Prize Rs. 30000/- 1408
11st Prize Rs. 1000/- 408
12st Prize Rs. 100/- 08
13st Prize Rs. 10/- 8

DrawDate on:03/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LC 852474
2nd Prize Rs.1000000/- 856536
3rd Prize Rs.7000/- 42777
4th Prize Rs.3500/-
02403 14032 16200 40020 70461
73115 78072 92307 94991 98033
5th Prize Rs.200/-
0357 0786 2005 4138 5942
6314 6624 8671 8901 9265
6th Prize Rs.100/-
1908 2297 3011 3250 5025
7672 7790 8176 8698 8985
7th Prize Rs.50/-
038 167 287 320 458
530 697 719 895 916
8st Prize Rs.100000/- 852474
9st Prize Rs. 50000/- 52474
10st Prize Rs. 30000/- 2474
11st Prize Rs. 1000/- 474
12st Prize Rs. 100/- 74
13st Prize Rs. 10/- 4

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- RK 232986
2nd Prize Rs.1000000/- 789859
3rd Prize Rs.7000/- 15722
4th Prize Rs.3500/-
04069 04287 22279 32915 42796
55763 64492 68100 87396 90405
5th Prize Rs.200/-
0240 1135 3434 4455 4613
6054 6783 7131 7445 8411
6th Prize Rs.100/-
0210 2059 2683 2689 2888
4533 4911 5797 8895 9033
7th Prize Rs.50/-
082 190 255 363 447
502 606 704 838 930
8st Prize Rs.100000/- 232986
9st Prize Rs. 50000/- 32986
10st Prize Rs. 30000/- 2986
11st Prize Rs. 1000/- 986
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

DrawDate on:03/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- EB 049122
2nd Prize Rs.1000000/- 157303
3rd Prize Rs.7000/- 13540
4th Prize Rs.3500/-
04624 07783 13509 19790 48712
49286 62040 70768 95964 98849
5th Prize Rs.200/-
0205 0680 0898 0991 1002
2006 3060 7530 9529 9568
6th Prize Rs.100/-
0210 1013 1062 4371 4380
4681 5138 7667 7922 8391
7th Prize Rs.50/-
028 115 212 363 456
571 640 721 828 976
8st Prize Rs.100000/- 049122
9st Prize Rs. 50000/- 49122
10st Prize Rs. 30000/- 9122
11st Prize Rs. 1000/- 122
12st Prize Rs. 100/- 22
13st Prize Rs. 10/- 2

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- DB 691286
2nd Prize Rs.1000000/- 642860
3rd Prize Rs.7000/- 47861
4th Prize Rs.3500/-
01238 06448 09268 25447 29997
54767 63852 80459 81054 99607
5th Prize Rs.200/-
1831 1981 4115 5559 5606
6295 8641 8746 9096 9733
6th Prize Rs.100/-
0348 0996 1031 1586 2185
3005 3195 5290 6709 7602
7th Prize Rs.50/-
057 166 285 391 407
583 615 716 801 963
8st Prize Rs.100000/- 691286
9st Prize Rs. 50000/- 91286
10st Prize Rs. 30000/- 1286
11st Prize Rs. 1000/- 286
12st Prize Rs. 100/- 86
13st Prize Rs. 10/- 6

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 03/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:03/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 884478
2nd Prize Rs.7000/- 13355
3rd Prize Rs.3500/-
03089 10667 16209 36942 69613
76694 83999 84269 86602 99414
4th Prize Rs.200/-
1535 5011 5079 5713 7073
7474 7841 9129 9523 9894
5th Prize Rs.100/-
2970 3115 5204 5734 6291
6377 6551 7129 7283 9561
6th Prize Rs.50/-
022 198 279 369 409
534 625 778 837 969

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 112880
2nd Prize Rs.7000/- 53330
3rd Prize Rs.3500/-
02327 03811 15877 18672 36028
46717 52834 77775 96906 97224
4th Prize Rs.200/-
1530 2683 3201 3212 5522
6378 7713 7794 8659 9799
5th Prize Rs.100/-
0682 0769 0829 2754 3583
5707 5829 7485 8125 8202
6th Prize Rs.50/-
087 134 279 397 473
524 613 773 863 990

DrawDate on:03/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 957937
2nd Prize Rs.7000/- 48919
3rd Prize Rs.3500/-
12684 16052 21248 26811 34838
44836 72173 74244 86636 99105
4th Prize Rs.200/-
1765 2209 3055 4038 4081
4779 4966 5491 8309 8937
5th Prize Rs.100/-
0189 1374 1467 3087 3476
4060 4937 5434 7102 7894
6th Prize Rs.50/-
034 116 285 323 419
552 618 716 822 967

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 364443
2nd Prize Rs.7000/- 52462
3rd Prize Rs.3500/-
00445 03105 11127 12576 47320
52733 62084 63225 86649 99350
4th Prize Rs.200/-
0791 1558 3464 6217 6505
6517 8237 8368 8802 9774
5th Prize Rs.100/-
1532 1723 1741 2857 3018
5927 6642 7770 7833 9864
6th Prize Rs.50/-
044 158 231 395 434
534 674 740 814 970

DrawDate on:03/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 546934
2nd Prize Rs.7000/- 81944
3rd Prize Rs.3500/-
13680 24548 35133 35696 46223
57494 68758 79157 92560 92776
4th Prize Rs.200/-
0467 0539 1702 1896 2899
4248 6261 6385 7588 8787
5th Prize Rs.100/-
1119 1188 2486 2572 3057
4561 5194 7635 8512 9907
6th Prize Rs.50/-
018 143 289 361 469
569 678 792 878 914

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 256221
2nd Prize Rs.7000/- 89965
3rd Prize Rs.3500/-
12514 12879 23314 34781 45389
45710 56554 67287 78607 91981
4th Prize Rs.200/-
0445 0624 1506 1596 4849
5312 5973 6829 8630 9500
5th Prize Rs.100/-
2259 2284 2512 4192 4615
4709 5812 7308 7392 9357
6th Prize Rs.50/-
098 109 206 393 498
545 629 727 813 980


# రాహుల్‌కు అదనపు భద్రత

>> వాదులనుంచి తీవ్ర అభ్యంతరాలువ్యక్తం అయ్యాయి. ఆయనకు వ్యతిరేకంగా బ్యానర్లు, పోస్టర్లు వెలిసే అవకాశం ఉందని తేలింది. ఒక్కో ప్లాటూన్‌లో 16 నుంచి 18 మంది పోలీసులు, పారామిలిటరీ సిబ్బంది ఉంటారు. తుగ్లక్‌రోడ్ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఎనిమిదినుంచి 20 మంది అదనపు పోలీసులను ఏర్పాటుచేస్తారు. న్యూఢిల్లీ సరిహద్దులను మూసివేసి క్షుణ్ణంగా తనిఖీలుచేసిన తర్వాతనే అనుమతిస్తూ పెట్రోలింగ్‌ను కూడాపెంచారు. న్యూఢిల్లీ జిల్లా పోలీస్ డిప్యూటి కమిషనర్ దేవేష్ మహాలా జిల్లాలోని అందరు ఎసిపిలు, పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలకు భద్రతను పెంచాలని ఆదేశాలిచ్చారు. అన్ని పోలీస్ స్టేషన్లపరిదిలో నిఘా వ్యవస్థను పటిష్టంచేయాలని, హిందూసంస్థలపై నిఘా పెట్టడమే కాకుండా భవిష్యత్ కార్యక్రమాలను ఆరాతీయాలని ఆదేశించారు. రాహుల్‌నివాసం వద్ద ఇతర ప్రాంతాల్లో ఎక్కడా పోస్టులు, బ్యానర్లు రానీయకుండా చూడాలని డిసిపి ఆదేశించినట్లు కాంగ్రెస్‌నేతలు చెపుతున్నారు.

# జార్ఖండ్ సిఎం పీఠంపై మళ్లీ హేమంత్ సోరెన్!

## చంపై సోరెన్ రాజీనామాతో వడివడిగా పరిణామాలు

**రాంచి, జులై 3:** జార్ఖండ్‌లో శరవేగంగా జరుగ ుతున్న రాజకీయపరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం హేమంత్‌సోరెన్ మళ్లీ జార్ఖండ్ సీఎంగా పగ్గాలు చేపట్టబోతున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా ప్రస్తుత సీఎం చంపై సోరెన్ ముఖ్యమంత్రిగా రాజీనామా లేఖను రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్‌కు అందచేసారు. కేవలం ఐదునెలలు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్న చంపైసోరెన్‌కు పార్టీపరంగా కీలక బాధ్యతలు ఇస్తారని అంచనా. హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టుచేసిన రెండురోజుల తర్వాత అంటే ఫిబ్రవరి 2వ తేదీ ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. ఇపుడు సోరెన్‌కు బెయిల్ లభించడం, పైగా గండీ ఉప ఎన్నికలో సోరెన్ భార్య కల్పానాసోరెన్ విజయం సాధించడం వంటిపరిణామాలతో ముఖ్యమంత్రి మార్పు అనివార్యం అని ఖరాఖండిగా తేలిపోయింది. అందుకు అనుగుణంగానే చంపైసోరెన్ రాజీనామా ఇందుకు బలంచేకూర్చింది. తర్వాత శాసనసభా పక్ష నేతగా సోరెన్‌ను ఎన్నుకోవడం, తమను ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు ఆహ్వానించాలని హేమంత్‌సోరెన్ గవర్నర్‌ను కలిసి లేఖ ఇవ్వనున్నట్లుకూడా పార్టీనేతలు చెపుతున్నారు. ఇదిలా ఉంటే ఇండియా కూటమి సమావేశం రాంచిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగింది. కూటమి భాగస్వాములు కూడా ఇప్పటికే ఏకాభిప్రాయానికి వచ్చారు. రాష్ట్రంలో నాయ కత్వ మార్పు అవసరం ఏర్పడిందని నాయకులు అభిప్రాయపడ్డారు. జార్ఖండ్ సీఎంగా మూడోసారి హేమంత్‌సోరెన్ పదవీబాధ్యతలు చేపడుతున్నారు. ఇప్పటి వరకూ సీఎంగా ఉన్న చంపైసోరెన్‌కు యుపిఎ కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్‌గాను, జెఎంఎం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. ఇండియా కూటమి ఎమ్మెల్యేలు గవర్నర్ సిపి రాధా కృష్ణన్‌ను కలిసి చర్చలుజరుపుతారని తెలు స్తోంది. చంపైసోరెన్ తన రాజీనామా అందచేస్తారని, వెనువెంటనే హేమంత్‌సోరెన్ ప్రభుత్వ ఏర్పాటుకుతమను ఆహ్వానించాలని కోరతారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇండి కూటమి, జెఎంఎం శాసనసభా పక్ష సమా వేశంలో హేమంత్‌సోరెన్‌ను మళ్లీ నాయకుడిగా ఎన్నుకుంటారు. జైలునుంచి బెయిల్‌పై వచ్చిన తర్వాత జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ అన్ని పార్టీల ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు సోరెన్ కూడా ఇదే తరహా సమావేశం ఆయన అరెస్టుకు ముందు నిర్వహించారు. ఆనాటి సమావేశంలో ఆయన సతీమణి కల్పనాసోరెన్‌ను జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎంపికచేసేందుకు అవసరమైన సంతకాలన్నింటినీ కూడా తీసుకున్నారు. జైలునుంచి వచ్చినతర్వాతకూడా కల్పానాసోరెన్ సీఎం అవుతారని కొట్టిపారవేయలేని పరిస్థితులు కూడా ఇపుడున్నాయి.
ఈనెల 2,3 తేదీల్లోసీఎం చంపైసోరెన్ కార్యక్రమాలు దుంకా, రాంచీల్లో ఉన్నాయి. వాటిని రద్దుచేసుకున్నారు. వాతావరణం మారడంతో దుంకా కార్యక్రమంరద్దు చేసారని, హేమంత్‌సోరెన్ సోదరుడు మంత్రి బసంత్‌సోరెన్ సమక్షంలోనే కార్యక్రమాన్ని క్లుప్తంగా ముగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజ కీయ వాతావరణంలో జెఎంఎం మిత్రపక్షాలతో కలిసి సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఐదునెలల తర్వాత హేమంత్‌సోరెన్ విడుదలయినందున ఈసమావేశం నిర్వహించాల్సి వచ్చిందని చెపుతున్నారు.

# 8 నుంచి ఉచిత ఇసుక పంపిణీ

## -సిఎం చంద్రబాబు కీలక నిర్ణయం

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉచిత ఇసుక పంపిణీ విధానం మళ్లీ పునరావృతం కాబోతోంది. ఈమేరకు సిఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదేళ్ల క్రితం టిడిపి ప్రభుత్వ హయాంలో అమలైన ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని ఇపుడు కొనసాగించాలని నిర్ణయించారు. ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని ఈనెల 8వ తేదీ నుంచే అమల్లోకి తీసుకురావాలని సంకల్పించారు. ఈమేరకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు సిఎం ఆదేశాలు జారీచేశారు.ఇదిలా ఉండగా ఈ పథకానికి సంబంధించి జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఆధ్వర్యలో ఇసుక లోడింగ్, రవాణా చార్జీలను నిర్ణయించనున్నారు.

# లడ్డా బాధ్యతలు

>> 20 మధ్య ఎపి పోలీస్ పర్సనల్ విభాగం ఐజీగా పని చేసి కేంద్ర సర్వీసులకు డిప్యుటేషన్ పై వెళ్లారు. అక్కడ సీఆర్‌పీఎఫ్‌లో ఐజీగా నాలుగేళ్ల పాటు పని చేసి, ఇప్పుడు ఎపికి తిరిగొచ్చారు. మహేశ్ చంద్ర లడ్హా ప్రకాశం జిల్లా ఎస్పీగా పని చేసిన సమయంలో ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయిస్టులు క్లైమోర్‌మైన్స్‌తో పేల్చేశారు. అది బుల్లెట్‌ప్రూఫ్ వాహనం కావడంతో లడ్హా, ఆయన ఇద్దరు గన్‌మన్లు, డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. ఆయనను ఇంటిజెన్స్‌గా నియమించే అంశంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర సర్వీసుల్లోకి తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి తె.5.54, చతుర్దశి తె.4.58
మృగశిర రా.3.54
వర్జ్యం 9.40-11.15
దు.మ.ఉ.10.08-11.01
2) మ.3.24-4.17
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి, ఇంటా బయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

**వృషభం :** పనులు సాఫీగా సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** శ్రమకు తగిన ఫలితం కష్టమే. పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**సింహం :** పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఇంటాబయట ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల:** కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలగుతాయి. క్రయ విక్రయాల్లో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** ఇంటాబయటా ఏర్పడిన చికాకులు తొలగుతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**కుంభం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు, గృహాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** అనుకోని ప్రయాణాలు చేస్తారు. బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారించుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## యండపల్లి ఎస్సీ కాలనీని సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 3, ప్రభాతవార్త :** ఉప్పాడలో సముద్ర తీర ప్రాంతం కోతకు గురవుతోంది. దీనిని పరిశీలించేందుకు బుధవారం ఉదయం చేబ్రోలు క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్ళారు. యు.కొత్తపల్లి మండలం యండపల్లి జంక్షన్ వద్ద ఉన్న ఎస్సీ కాలనీని పవన్ కళ్యాణ్ సందర్శించారు. కాలనీ వాసులతో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. వారి అవసరాలను అడిగి తెల్సుకున్నారు. దూర ప్రాంతం నుంచి మంచినీరు తెచ్చుకునేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, తమ కాలనీకి మంచినీటి సదుపాయం కల్పించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కాలనీ వాసులు కోరారు.

## నేడు టీచర్స్ ఫెలిసిటేషన్ వేడుక యుఎస్ఎ స్కూల్-2024

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టీచర్ ఫెలిసిటేషన్ వేడుక-యుఎస్ఎ స్కూల్-2024 వేడుకలను ఈనెల 4న టిడిపి కేంద్ర కార్యాలయంలో జరుగుందని నిర్వాహకులు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ, ఎన్నారై ఎంపవర్‌మెంట్, రిలేషన్స్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఎన్నారై టిడిపి అధ్యక్షుడు డాక్టర్ రవి కుమార్ వేమూరి, అక్లైమ్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సిఇఒ రవి శాఖమూర్తి అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. విద్యావేత్తలు అందరూ పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## స్క్రూడ్రైవర్‌తో మెడపై పొడిచి.. భర్తను చంపేసిన భార్య

**విజయవాడ,జూలై 3,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాజిల్లాలో ఓ దారుణం చోటు చేసుకుంది. భర్తను భార్య హత్యచేసింది. క్షణికావేశంలోనే ఆమె భర్తను చంపేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. ఈ ఘటన కృష్ణా జిల్లాలో చోటుచేసుకుంది. బంటుమిల్లి మండలం చిన్న తుమ్మడికి చెందిన జి.అప్పారావు(30) మద్యం మత్తులో భార్య కీర్తనతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన కీర్తన స్క్రూడ్రైవర్‌తో అప్పారావు మెడపై పొడిచింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. వీరికి తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే పోలీసులకు సమాచారం అందడంలో కొంత జాప్యం జరిగింది.ఈ ఘటనను గోప్యంగా ఉంచాలని హంతకురాలి బంధువులు ప్రయత్నించినప్పటికి, సమాచారం పోలీసులకు తెలిసి రంగంలో దిగారు. బంటుమిల్లి ఎస్సై జి.వాసు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితురాలు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉంది.

## కళలు సంస్కృతికి దర్పణాలు

### - సీమ రైల్వే డివిజన్ సాంస్కృతిక పోటీలు ప్రారంభం



ఇంట్రా రైల్వే డివిజనల్ సాంస్కృతిక పో టీల సందర్భంగా మాట్లాడుతున్న ఎడిఆర్ఎం సుధాకర్

**గుంతకల్లు రైల్వే, జులై 3 ప్రభాతవార్త** రసజ్ఞత రాహిత్యంతో అంతరించిపోతున్న క ళలను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు ఎడిఆర్ఎం సుధాకర్ అన్నారు. స్థానిక రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో బుధవారం ను ంచి శుక్రవారం వరకు మూడు రోజులపాటు నిర్వహించే రైల్వే డివిజన్ పరిధిలోని సాంస్కృతిక పో టీలను ఆయన జ్యోతి ప్రజ్వలనను చేసి ప్రారంచారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రైల్వే కార్మికులలోని కళానైపుణ్యాన్ని వెలికితీసి కళాకారులను ప్రోత్సహించాలనే అభిప్రాయంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజులపాటు జరిగే పోటీలలో ఏకపాత్రాభినయం, శాస్త్రీయ సంగీతం, నృత్య ప్రదర్శనల వంటి పో టీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో పని ఒత్తిడి కారణంగా అలిసిపోయిన కార్మికులకు లలిత కళల పోటీలు మానవ హృదయానందానికి తోడ్పడుతాయన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల రైల్వే ఉన్నతాధికారులు జయశంకర్‌చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, మనోజ్, శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, యల్లయ్య, మధుసూధనరావు, రైల్వే ఇన్స్‌ట్యూట్ కార్యదర్శి మల్లికార్జున, రైల్వేలోని ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది, రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దర్శన దళారులకు గడ్డుకాలమే!

- బోర్డు ఏర్పాటుకు ముందే కొండపై ప్రక్షాళన
- పిఆర్ఒల పేరుతో పెత్తనరాయుళ్లపై ఏవీ చర్యలు?

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండపై పెత్తనం చేస్తున్న పలువురు దర్శన దళారులపై టిటిడి నూతన ఇఒ శ్యామలరావు దృష్టి సారించారా!...టిటిడి బోర్డు ఏర్పాటుకు ముందే కొండపై దళారీ వ్యవస్థను నిర్మూలించి అక్రమాలకు తావులేకుండా ప్రక్షాళన చేస్తారా? అసలు దళారులు అనే వ్యక్తులు చలామణి అవుతున్నారా??అనే ప్రశ్నలు ఇప్పుడు టిటిడి వర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. వీరందరినీ పెంచి పోషిస్తున్న ప్రజాప్రతినిధులకు తగిన విధంగా సూచనలు, సలహాలు చేసే దిశగా అడుగులు వేయనున్నారా!?అనేది కూడా రసవత్తరంగా ఉంది. అసలు టిటిడి బోర్డు ఏర్పాటైతే ప్రైవేట్ పిఆర్ఒల పేరుతో చలామణి కానున్న వారి ఆగడాలకు బ్రేక్ పడుతుందా!అనేది అందరి నోటా బహిరంగంగానే వ్యక్తమవుతోంది. ఇప్పటికే తిరుమలకొండపై పలువురు ప్రజా ప్రతినిధులు ఎంపిలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంఎల్‌సిల పేరుతో తాము పిఆర్ ఒలమంటూ టిటిడినే శాసించే రీతిలో దర్శనాలు, వసతి సదుపాయాలు, లడ్డూప్రసాదాలకోసం అధికారులపై పెత్తనం చేస్తున్న వారిని నేరుగా కట్టడిచేయలేక పోతున్నా... తాజాగా దళారీవ్యవస్థపై టిటిడి ఇఒ శ్యామలరావు దృష్టి సారించడం ఒకింత సంచలనం రేకెత్తిస్తోంది. అయితే ఇవన్నీ సక్రమంగా చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ధేశం చేశారనే వ్యాఖ్యలు మరీ పిఆర్ఒల సంగతి ఏంచేస్తారనేది ఇప్పుడు అందరిలోనూ హల్‌చల్‌గా మారింది. సామాన్యభక్తులకు వసతి, దర్శనం మరింత సంతోషకరంగా ఏర్పాటు చేసేదిశగా అడుగులేస్తున్న టిటిడి ఉన్నతాధికారులు ఇప్పుడు దళారులపై కొరఢా ఝుళిపించేందుకు సిద్దమవ్వడం అభినందనీయ పరిణామంగా మారింది. తిరుమలలో పలు రకాల పిఆర్ఒల పేరుతో దాదాపు వంద మందికిపైగానే రోజువారీగా తమ పెత్తనం పద్మా వతి విచారణ కార్యాలయం, ఎంబిసి, జెఇఒ కార్యాలయంలో పనిచేసే అధికారులపై చలా యిస్తున్నారు. వీరికి అడ్డుచెబితే తమ పరిస్థితి ఏంటనే అంతర్మథనం కొందరు డిప్యూటీ ఇఒ స్థాయి అధికారులు వ్యక్తం చేస్తున్నారంటే పిఆర్ఒల పేరుతో ఉన్న బయటి వ్యక్తుల అజమాయిషీ ఏంటో అర్ధమవుతుంది. ఇప్పుడు దళారుల ఏరివేతపై చర్యలు తీసుకోవడం మరింతగా సంచలనంగా మారింది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి క్షణకాలం దర్శనం కోసం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ...కూడబెట్టుకున్న ముడుపులతో తిరుమలకు వస్తున్న వేలాదిమంది సామాన్యభక్తులు తమకు వసతి సౌకర్యంతో బాటు వీలైనంత వరకు త్వరగా దేవుని దర్శనం జరిగితే చాలని అభిప్రాయపడుతుంటారు. అలాంటి వాళ్ళు నేరుగా తిరుమలకు వస్తే 50,100 రూపాయలు గదులు కూడా దొరకని పరిస్థితి ఉంది. సాధారణ రోజుల్లోనే ప్రత్యేక పర్వదినాలు, రద్దీరోజుల్లో మరెంత గగనమో వేరే చెప్పవలసిన అవసరం లేదు. తిరుమలలో 7వేలవరకు కాటేజీల నుండి అతిదిగృహాల వరకు ఉన్నాయి. వీటిల్లో సామాన్యభక్తులకు కేటా యించే సిఆర్ఒ జనరల్ పరిధిలో50 రూపాయలు అద్దె గదినుండి 2వేల రూపాయల వరకు కాటేజీలు ఉన్నాయి. సరాసరి 2వేల గదులు ఆఫ్‌లైన్‌లో, కరెంట్‌బుకింగ్‌లో, సిఫార్సు లేఖలపై మంజూరుచేస్తున్నారు. ఎంబిసి విచారణ కార్యాలయం పరిధిలో 100 నుండి 3,100 రూపాయలు అద్దె గదుల వరకు 600 గదులు ప్రముఖులు, సిఫార్సులేఖలపై గదులు మంజూరవుతున్నాయి. పద్మావతి విచారణ కార్యాలయం 100 రూపాయల నుండి 8,100 రూపాయల వరకు అద్దె గదులు కేటాయిస్తుంటారు.

## ఉప్పుటేరు మొగ తవ్వడానికి కలెక్టర్ చర్యలు

**ప్రభాతవార్త: నరసాపురం :** ఉప్పుటేరు మొగ పూడికతీత పనులకు సంబంధించి తక్షణమే ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆధేశించారు.బుధవారం మొగల్తూరు మండలం మోళ్ళపర్రు వద్ద ఉప్పుటేరు ఏటి మొగ సముద్రంలో కలిసే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి సి.నాగరాణి పరిశీలించారు ఆకివీడు మండలం దుంపగడప నుండి 64 కిలోమీటర్లు ప్రవహించి మొగల్తూరు మండలం మోళ్ళపర్రు వద్ద సముద్రంలో కలిసే ఈ ఉప్పుటేరు పరివాహక ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు ఎనిమిది లక్షల ఎకరాల పరివాహక ప్రాంతం నుండి వచ్చిన మురుగు,వర్షపు నీటిని ఉప్పుటేరు ద్వారా ప్రవహించి కొల్లేరు సరస్సు అవుట్‌లెట్ బయలకు ప్రవహించే ఏకైక ద్వారం ఉప్పుటేరని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.ఉప్పుటేరు మొగ పూర్తిగా ఇసుక మేటలతో పూడుకపోవటం వలన వర్షాకాలంలో దీని పరివాహక ప్రాంత ఆయకట్టు ముంపుకు గురి అవుతుందని డ్రెయినేజీ శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఏటి మొగ దగ్గర పూడికతీత పను లకు సంబంధించి తక్షణం ప్రతిపాద నలను తయారుచేసి సమర్పించాలని సంబంధిత శాఖల అధికాలను జిల్లా కలెక్టర్ శ్రీమతి సి.నాగరాణి ఆదేశించారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ అచ్యుత అంబారీష్, డ్రెయినేజీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంవివి. కిషోర్, డిఈఎ. సుబ్రహ్మణేశ్వరరావు, ఏఈలు ఎం దుర్గారావు, రమ్య రాధిక,నరసాపురం తహశీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్, మొగల్తూరు తహశీల్దార్ బిఆర్ఎస్. భాస్కర్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.

## శనివారం 'ప్రజావేదిక' వాయిదా

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించతలపెట్టిన ప్రజావేదిక కార్యక్రమాన్ని వాయిదా వేయటం జరిగిందని పార్టీ తెలిపింది. పార్టీ శ్రేణులు, అభిమానులు గమనించగలరని టిడిపి కార్యాలయం కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు తెలిపారు.

## వివేకా వాచ్‌మెన్ రంగయ్యకు అస్వస్థత

### - కడప రిమ్స్‌కు తరలింపు



**పులివెందుల, జూలై 3, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి వాచ్‌మెన్ రంగయ్య అస్వస్థతకు గురయ్యాడు. వివేకా హత్యకేసులో సాక్షిగా రంగయ్య ఉన్నారు. రంగయ్య కు శ్వాసకోశ ఇబ్బందులతో పులివెందులలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరారు. అయితే రంగయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఏరియా ఆసుపత్రి వైద్యులు చేతులెత్తేశారు. దీంతో వైద్యుల సలహా మేరకు రంగయ్యను కడప రిమ్స్‌కు తరలించారు. కడప రిమ్స్ హాస్పిటల్‌లో రంగయ్య చికిత్స పొందుతున్నాడు. రంగయ్య ఆరోగ్య పరిస్థితి కొద్దిమేరకు మెరుగైనట్లు రిమ్స్ వైద్యులు తెలిపినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా రంగయ్య అనారోగ్యంతో బాధపడు తున్నాడు. రెండు క్రితం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చేరాడు. రెండు రోజుల నుండి చికిత్స పొందుతున్న రంగయ్యకు బుధవారం మధ్యాహ్నం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండడంతో చేసేది లేక వైద్యులు రిమ్స్‌కు తరలించారు. వివేకా హత్యకేసులో ప్రధాన సాక్షిగా రంగయ్య ఉండడంతో రంగయ్య ఆరోగ్య పరిస్థితిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది.

# తిరుమల సమాచారం

## భక్తులను మోసగించే దళారులను ఉపేక్షించొద్దు

### - విజిలెన్స్, పోలీసు అధికారులకు టిటిడి ఇఒ ఆదేశం



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తులకు అవసరమైన వసతి, దర్శనం, ఆర్జిత సేవల టిక్కెట్లకు సంబంధించి భక్తులను మోసగిస్తున్న దళారులను ఉపేక్షించొద్దని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. కొండపై దళారులు భక్తులను మోసగిస్తున్న వ్యవహారంపై అందిన ఫిర్యాదులతో బుధవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, విఎస్ఒ గిరిధర్, నందకిశోర్‌తో సమావేశం నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి భక్తులను మోసగిస్తున్న దళారులను కనిపెట్టి ఎప్పటికప్పుడువారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇఒ శ్యామలరావు ఆదేశించారు. దళారులపై వెంటవెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిఎస్ఒ వివరించిన అవసరం మేరకు ఐటి అనుబంధంగా ఉన్న కేసులను సత్వరం పరిష్కరించేందుకు సైబర్‌క్రైమ్ టీమ్ ఏర్పాటు పరిశీలించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. తిరుమలో దర్శన దళారులకు సంబంధించి ఆన్‌లైన్‌ద్వారా, డిప్ సిస్టంద్వారా, రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులు, దొంగతనం కేసులు, మద్యపానం, నకిలీ వెబ్‌సైట్లు తదితర అంశాలకు సంబంధించి కేసులు ఏఏ దశల్లో ఉన్నాయని తెలుసుకున్నారు. వారంరోజుల్లో ఈ కేసుల్లో దళారులకు చట్టపరంగా తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసుఅధికారులకు సూచించారు.

## శ్రీవారి సేవలో భారత్ మహిళా క్రికెటర్లు



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని భారత మహిళ క్రికెటర్లు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మహిళ క్రికెటర్లు హర్మన్‌ప్రీత్‌కౌర్, షఫలి వర్మ, రేణుకసింగ్, పూజవస్త్రకర్, దీపిశర్మ తదితరులు ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధి కారులు స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందుని ప్రసాదాల తయారీ దిట్టంపై అపోహలు నమ్మొద్దు :టిటిడి విజ్ఞప్తి



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్‌తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నివేదించే అన్నప్రసాదాల తయారీలో బియ్యం వాడకం, ప్రసాదాల తయారీలో దిట్టం పెంచినట్లు వస్తున్న పుకార్లను నమ్మొద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అన్నప్రసాదాల తయారీలో సేంద్రీయ బియ్యం వాడకాన్ని నిలిపివేసి గతంలో వినియోగంచే బియ్యాన్ని వాడాలని టిటిడి నిర్ణయించిందని, అన్నప్రసా ాల దిట్టం కూడా పెంచాలని టిటిడి నిర్ణయం తీసుకుందని వస్తున్న సోషల్ మీడియా వార్తలను నమ్మవద్దని తెలిపింది. టిటిడి ఇఒ జె.శ్యామలరావు అర్చకులతో, ఆలయ అధికారులతో స్వామివారికి నివేదించే అన్న ప్రసాదాల గురించి, వాటి దిట్టం గురించి సుదీర్ఘంగా చర్చించారని పేర్కొంది. వీటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది.

## విఆర్ఓల సమస్యలు పరిష్కరించండి

### మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతి



మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

**విజయవాడ, జూలై 3, ప్రభాత'వార్త' :** రోజుకు వంద టార్గెట్ పెట్టి క్యాస్ట్ సర్టిఫికెట్లను జారీ చేయాలని గత ప్రభుత్వం విధించిన నిబంధనలను తొలగించి విఆర్ఓలు ఎదుర్కొంటున్న పనివత్తిడి తగ్గించాలని ఐక్యవేదిక చైర్మన్ కెఆర్ సూర్యనారాయణ, రెవెన్యూ సంఘ నేత, తహసీల్దార్ చొప్ప రవీంద్రబాబు, తహసీల్దార్ సుగుణమ్మ, రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణలు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత ్యప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం మంత్రి చాంబర్‌లో వారు కలిసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విఆర్‌వోలు పడుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే విఆర్ఓలకు వన్‌టైం సెటిల్‌మెంటు, రేషియో విషయం, గ్రేడ్1, గ్రేడ్2 విఆర్‌వోలకు కామన్ డిడివోగా తహసీల్దార్ వుండే ఫైల్ పరిష్కరించాలని, గ్రేడ్2 నుండి గ్రేడ్1 గా ప్రమోషన్ జిఓ 166 ఇచ్చి సంవత్సరమవుతున్నా అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని, గ్రేడ్2 విఆర్ఓలకు ప్రొబేషన్ డిక్లేర్ చేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని, 111 జివో ప్రకారం 417 జివో ప్రకారం కారుణ్య నియామకం ద్వారా నియామకమైన వారికి ప్రొబేషన్ డిక్లేర్ చేయాని కోరారు. తదుపరి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని నకలిసి బిఎల్‌వోలకు ఇవ్వాల్సిన గౌరవవేతనం బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

## పిఠాపురం నియోజకవర్గంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించిన డిప్యూటీ సిఎం పవన్

### ప్రజా సమస్యలపై ఆరా - పలు గ్రామాల్లో వినతులు స్వీకరణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 3, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గంలో నాగులాపల్లి వద్ద సూరప్ప చెరువు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నాబార్డు నిధులతో 22 ఎకరాల్లో నిర్మించిన ఈ ట్యాంకు ద్వారా యు.కొత్తపల్లి మండల పరిధిలోని 54 గ్రామాలకు నీటిని అందిస్తున్నారు. బుధవారం ఉప్పాడ తీర ప్రాంత సందర్శనకు వెళ్తూ మార్గమధ్యలో సూరప్ప చెరువును డిప్యూటీ సీఎం పవన్ పరిశీలించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, తాగునీటిని శుభ్రపరిచే విధానం, ల్యాబ్‌లు పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎంపి ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అలాగే ఉప్పాడ తీర ప్రాంతంలో సముద్రపు కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్తూ గ్రామ గ్రామాన ప్రజలను పవన్ కళ్యాణ్ కలిశారు. వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు. పిఠాపురం, నవకండ్రవాడ, వాకతిప్ప, యు.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించారు. దారి పొడవునా ప్రజలు పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలికారు. అందరిని అభివాదం చేసుకుంటూ పవన్ ముందుకు కదిలారు. ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి వెంట జడ్పి సీఈఓ శ్రీరామచంద్రమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎంవి సత్యనారాయణ, డిపిఓ కె.భారతి సౌజన్య, ఆర్డీఓ ఇట్ల కిషోర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ ను పరిశీలించిన పవన్

# అమరావతి అనుసంధాన రహదారుల అభివృద్ధి

**విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతికి అనుసంధాన రహదారి అభివృద్ధి, కరకట్ట రోడ్డు విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ రోడ్డు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది.ఇందుకు అనువుగా నిధులు కేటాయింపు,కొత్తగా టెండర్లు ఆహ్వానం చేయాలనే దిశలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం .2016 నాటికే రాజధాని అభివృద్ధిలో రహదారులు అత్యంత కీలకమని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాలమైన సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి రూపకల్పన చేశారు. ఆయన హయాంలో పనులు శరవేగంగా సాగినా, 2019లో వైకాపా అధికారంలోకొచ్చాక ఆగిపోయాయి. ఐదేళ్ల తర్వాత ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే సీఎం చంద్రబాబు రాజధాని పునర్నిర్మాణంపై దృష్టి పెట్టారు. అమరావతిలో సువిశాలమైన రహదారులు నిర్మించి, చెన్నై-కోల్‌కతా హైవేతో అనుసంధానించాలన్న ఆలోచనతో గతంలో సీఎం చంద్రబాబు సీడ్ యాక్సెస్ రోడ్డు (ఈ3) నిర్మాణాన్ని రూ.242.30 కోట్లతో చేపట్టారు. దీని పొడవు 21.37 కొలోమీటర్లు. ఈ ప్రాజెక్టును ఎన్‌సీసీ సంస్థ దక్కించుకుంది. మొదటి దశలో 14.47 కి.మీ. పొడవున నిర్మించాల్సి ఉంది. దొండపాడు నుంచి మంతెన సత్యనారాయణ ఆశ్రమం వరకు పనులు చేశారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చేనాటికి 86శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. మూడు చోట్ల భూమి సేకరించాల్సి ఉంది. రాయపూడి పెట్రోల్ బంకు పక్కన చర్చి అడ్డుగా ఉంది. దొండపాడు ప్రాంతంలో హెచ్‌టీ లైన్లను మార్చాల్సి ఉంది. ఈ రోడ్డు నిర్యాణానికి రైతులు భూమిలివ్వకుండా అప్పటి మంగళగిరి వైకాపా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెర వెనుక మంత్రాంగం నడిపారు. కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారు. అమరావతిపై వైకాపా ప్రభుత్వ అక్కసు కారణంగా భూసేకరణలో అడ్డంకులు తొలగకపోగా, ఏ ఒక్క పనీ అంగుళమైనా ముందుకు కదల్లేదు.భూసేకరణకు సిద్ధం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రాధాన్యక్రమంలో చేపట్టాలని నిర్ణయించింది. ఆశ్రమం నుంచి ఉండవల్లి వరకు 3.80కి.మీ. రోడ్డును ఆరు వరుసలుగా, మధ్యలో ప్రజా రవాణా కోసం బీఆర్టీఎస్ (బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం) ఉండేలా ప్రణాళిక రూపొందించింది. ఈ రోడ్డు కోసం 36 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. మూడో దశలో ఉండవల్లి నుంచి మణిపాల్ ఆసుపత్రి వరకు 3.10 కి.మీ. పొడవున 6 వరుసల పైవంతెన నిర్మించనున్నారు.

దీని నమూనాలు రూపొందించినా, అంచనాలు సిద్ధం కాలేదు.4 వరుసలుగా కరకట్ట విస్తరణ.కృష్ణానది కుడి కట్ట విస్తరణ పనులకు 2021 జూన్‌లో నాటి ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. రూ.150 కోట్లతో 15.525 కి.మీ. పొడవున రెండు వరుసలుగా విస్తరించాలన్నది ప్రణాళిక.

ఈ పనులు సాగాలంటే 31 మంది రైతుల నుంచి 1.18 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. అయితే ఆ పనులు సరిగ్గా జరిగిన దాఖలాలు లేవు. ప్రస్తుత ప్రభుత్వం భవిష్యత్ అవసరాల దృష్ట్యా కరకట్ట రోడ్డును 2 వరుసలకు బదులు 4 లేన్లుగా వెడల్పు చేసే యోచనలో ఉంది. దీని వెంబడి వాణిజ్య ప్రాంతం అభివృద్ధి చెందొచ్చని అంచనా వేస్తోంది.

# సకలలోకాలను రక్షించేది జగజ్జనని దుర్గమ్మ

### అవధాన సామ్రాట్ డా మేడసాని మోహన్

**ఇంద్రకీలాద్రి, జూలై 3, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ జగజ్జనని అయి సకల లోకాలను సంరక్షిస్తుందని అవధాన సామ్రాట్ డా మేడసాని మోహన్ ప్రవచించారు. బుధవారం సాయంత్రం దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై ఆయన దుర్గమ్మ వైభవాన్ని ప్రస్తుతిస్తూ ప్రవచనామృతాన్ని భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గమ్మ లోకరక్షణ ఎలా చేస్తుందో వివరించారు. దేవస్థానం కళావేదికపై ధార్మిక ప్రవచన కార్యక్రమం అనంతరం డా మేడసాని మోహన్‌కు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ జ్ఞాపిక, శ్రీ అమ్మవారి ప్రసాదాలను అందించారు. ముందుగా డా మేడసాని మోహన్ దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందజేసి తదుపరి వేదాశీర్వచనాలందించారు. దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఇచ్చే విరాళాన్ని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు బుధవారం దాత ఇంటికెళ్ళి స్వీకరించారు. విజయవాడకు చెందిన వృద్ధురాలు వి అనసూయమ్మ తాను చాలా రోజుల నుండి దాచుకున్న రు.1,50,00లను నిత్యాన్నదాన పథకానికి, అలాగే దుర్గమ్మ ఆలయ స్వర్ణతాపడం పనులకు రు.1,50,000లు సమర్పించదలచి తాను స్వయంగా రాలేని పరిస్థితిని ఫోను ద్వారా వివరించగా ఇఓ కెఎస్ రామారావు దాత ఇంటికెళ్ళి ఆవిరాళాన్ని స్వీకరించి దాతకు దుర్గమ్మ ప్రసాదం, చీర, మెమొంటో అందిం చారు. దుర్గమ్మ ఆలయానికి జరిగే స్వర్ణతాపడం పనులకు గాను విజయవాడకు చెందిన వై శ్రీనివాసరావు, ఆయన కుటుంబసభ్యులు యంత్రాతి దర్శన్ పేరిట రు.5లక్షలకు విరాళంగా ఇఓ కెఎస్ రామారావుకు అందిం చారు. ఈ మొత్తంలో అన్నదానంకు రు.1, 01,116లు, మరియు రోజుకు 500 మందికి అన్నదానం జరపడానికి రు.21, 000, స్వర్ణ తాపడం రు.5లక్షల విరాళాన్ని అందించారు.



డా మేడసాని మోహన్‌కు దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

వార్త

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.

-దావిన్సి

# ప్రాణాంతక వైఫల్యం!


ఉత్తరప్రదేశ్ హత్రాస్ జిల్లా పుల్‌రయిగ్రామంలో మంగళవారం చోటుచేసుకున్న మహావిషాదం గుండెలను పిండి చేస్తోంది. ఆప్రాంతంలో ప్రసిద్ధుడైన బోలే బాబా ప్రవచనాలు, వినేందుకు వచ్చిన అమాయక భక్తులు ఆయన పాదధూళి కొరకు ఒక్కసారిగా ఎగబడడంతో జరిగిన తొక్కిసలాటలో 120మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో వంద మందికిపైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలోకొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ దురదృష్టకర సంఘటనపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశాలు ఇచ్చింది. బోలేబాబా కొన్నేళ్లుగా అక్కడ సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సారికూడా అలాంటి కార్యక్రమాలు మొదలుపెట్టి మంగళవారం ముగింపు చేయనుండడంతో ఆయనను దర్శించుకుని పాదాలచెంత ఉన్న మట్టిని తీసుకువెళ్లేందుకుభారీగా భక్తులు తరలివచ్చారు. అప్పటివరకు బోలేబాబా ప్రవచనాలు, భక్తుల కీర్తనలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన ఆ ప్రాంతం కొన్ని నిమిషాల వ్యవధిలో ఈవిషాద సంఘటన చోటు చేసుకున్నది. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు స్థానిక సబ్‌డివిజన్ మేజిస్ట్రేట్ నుంచి అనుమతులు పొందారు. మంగళవారం మధ్యాహ్నం భక్తులకు గంటన్నరకు పైగా ఆధ్యాత్మిక బోధచేశారు. కార్యక్రమాలు జరిగే ప్రాంగణం బయట పోలీసులు భద్రత కల్పించగా లోపల నిర్వాహకులు ఏర్పాట్లు చూసుకున్నారు. కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తన వాహనం వద్దకు తిరిగి వెళ్తున్న బాబా ఆశీస్సులు తీసుకునేందుకు ఆయన అడుగులు వేసిన చోట పవిత్రమైన మట్టి ఉంటుందని దాన్ని సేకరించేందుకు భక్తులు ఎగబడడంతో తొక్కిసలాట జరిగిందని అధికారవర్గాలు వివరిస్తున్నాయి. ప్రధానంగా ఆ ప్రాంతమంతా బురద ఉండడంతో తోపులాటలో కాళ్లుజారి కింద పడటంతో జరిగిన తొక్కిసలాటలో ఊపిరాడక కొందరు, బురదలోకూరుకుపోయి ఇంకొందరు మృత్యువాతపడినట్లు చెప్తున్నారు. దీనికితోడు పక్కనేఉన్నా కాలువ ఒడ్డున నిలబడి ఉన్నవారు తోపులాటలో కాలువలో పడి మరణించినట్లు మరికొందరు చెప్తున్నారు. అయితే ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులురావడంతో కిక్కిరిసిపోయి ఈ తొక్కులాటకు కారణమైందని కూడా మరొక వాదన వినిపిస్తున్నది. భద్రతా ఏర్పాట్లలో పోలీసు యంత్రాంగం విఫలమైందనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఆ ప్రాంతంలో అనుమతి ఇచ్చినప్పుడు నిర్వాహకులు చేసిన ఏర్పాట్లు ఏమిటి? ఎంతమంది వస్తున్నారు? తదితర వివరాలు పోలీసు అధికారులు ముఖ్యంగా నిఘావిభాగంఅధికారులు అంచనా వేయాల్సి ఉంటుంది. అంతేకాదు వచ్చే జనాన్ని గురించి కూడా వారికిముందే సమాచారం ఉంటుంది. ఆ ప్రాంతానికి ఎన్ని వాహనాలు వస్తున్నాయి? కాలినడకన ఎంతమంది వస్తున్నారు. కార్లు, ఇతర వాహనాల్లో ఎంత మంది చేరుకుంటున్నారు? తదితర అంశాలపై నిఘా విభాగానికి స్పష్టమైన అంచనా ఉంటుంది. అంచనాలకు మించి జనం చేరుకుంటుంటే ఆ ప్రాంతానికి దూరంగానే ఆపివేస్తారు. కానీ ఇక్కడ ఆ చర్యలు తీసుకున్నట్లు కన్పించడం లేదు. ఇలాంటి సంఘటనలు జరగడం దేశంలో ఇది మొదటిదికాదు, చివరిది కూడా కాకపోవచ్చు. దేశంలో ఎందరో అమాయకభక్తులు ఇలాంటి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. సంఘటన జరిగి అసువులు బాసిన తర్వాత ఎన్నిలక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినా, మరెన్ని ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ఆప్తులను పోగొట్టుకున్నవారి దుఃఖాన్ని తీర్చలేవు. 1954 ఫిబ్రవరి మూడునఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్‌లో నిర్వహించిన కుంభమేళలో జరిగిన తొక్కిసలాటలో దాదాపు ఎనిమిదివందల మంది మృత్యువాతపడ్డారు. అలాగే 2003లో నాసిక్ దగ్గర గోదావరి తీరంలో జరిగిన తొక్కిసలాటలో నలభైమంది, 2005 జనవరి 25న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో మందారదేవి ఆలయఉత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మూడువందల నలభైమందికిపైగా భక్తులు ప్రాణాలు కోల్పోయారు. అలాగే2008 సెప్టెంబరు 30న రాజస్థాన్ జోత్‌పూర్‌నగరంలో చాముండేశ్వరిదేవి ఆలయంలోజరిగిన తొక్కిసలాటలో250మందికిపైగా అసువులు బాసారు. అదే సంవత్సరం ఆగస్టు మూడున హిమాచల్‌ప్రదేశ్‌లో బిలాస్‌పూర్ జిల్లాలో మైనాదేవి ఆలయంలోజరిగిన తొక్కిసలాటలో 162 మంది ప్రాణాలు పోయాయి. 2013 అక్టోబరు 13న మధ్యప్రదేశ్‌లో రతన్ గడ్ ఆలయంలో నవరాత్రి వేడుకల సందర్భంగా జరిగిన తొక్కులాటలో 115మంది మృతిచెందారు. ఆంధ్రప్రదేశ్‌లో 2015లో జరిగిన గోదావరి పుష్కరాల్లో రాజమండ్రిఘాట్ వద్ద స్నానం ఆచరించి పునీతులు కావాలని గంపెడు ఆశతో వచ్చిన భక్తుల్లో ముప్పై మందికిపైగా కోరిక తీరకుండానే తొక్కిసలాటలో మృత్యు వాతపడ్డారు. దేశంలో తరుచుగా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. పాలకపెద్దలు విచారణకు ఆదేశించడం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, ఓదార్పు మాటలతో చేతులు దులుపుకుంటున్నారు. భక్తులు ఎవరూ ఒక్కసారిగా ఆకాశం నుంచి ఊడిపడరు. బోలేబాబాకు ఉత్తరప్రదేశ్‌లోనేకాక పరిసర రాష్ట్రాల్లో కూడా లక్షల సంఖ్యలో భక్తులున్న విషయం తెలియంది కాదు. ఏయే ప్రాంతాల నుండి, జిల్లాల నుండి, ఎన్నెన్ని వాహనాల్లో, రైళ్లల్లో, బస్సుల్లో వస్తున్నారని తెలుసుకోవడం పోలీసుల విధుల్లో ఒకభాగం. కెపాసిటీకి మించి జనం వస్తున్నప్పుడు ఎక్కడికక్కడ నిలిపివేసి క్రమబద్ధీకరణ చేయకపోవడం లాంటి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇకనైనా భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రణాళికబద్ధమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

యేడాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంతకాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.



ఫ్రాంక్లిన్

క్రమ శిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరుక్కురళ్

## ప్రజావాక్కు



### సైకిళ్లను పంపిణీ చేయాలి

విద్యాహక్కు చట్టం ప్రకారం పక్క గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం రవాణాసదుపాయం కల్పించాలి. లేదంటే రవాణా రుసుము చెల్లించాలి. కానీ ఈ నిబంధన పెద్దగా ఎక్కడాఅమలు అయినట్లు దాఖలాలులేవు. ఇందుకు ప్రత్యామ్నాయంగా 2017-2018 మధ్య ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం బడికొస్తా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసింది. ఫలితంగా అమ్మాయిలు బడికి సక్రమంగా వెళ్లారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో తిరిగి సైకిళ్లనీ వీలైనంత త్వరగా పునఃపంపిణీ చేయాలి. మారుమూల గ్రామాల్లో రవాణా సదుపాయాలు లేవు. ఆటోల్లో ప్రయాణించే ఆర్థిక స్తోమత విద్యార్థులకు లేదు. ఇందువల్ల అమ్మాయిలు మధ్యలోనే బడి మానేసే అవకాశంఎక్కువగా ఉంటుంది. సైకిళ్లను పంపిణీచేస్తే, పిల్లల సంఖ్య పెరిగి ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంటుంది.

-యం.రాం ప్రదీప్, తిరువూరు

### ఫీజుల మోతను నియంత్రించాలి

రాష్ట్రంలోని పలు ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారం చేస్తూ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. విద్యనభ్యసించే విద్యార్థులకు, తల్లిదండ్రులకు అధిక ఫీజుల మోతతో పాటు అదే పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, టై, బెల్ట్‌లను అధిక ధరలకు విక్రయిస్తూ, పేరుకే పాఠశాలలుగా దుకాణాల వలెదర్శనమిస్తూ, తమ పాఠశాలల్లోనే అన్ని వస్తువులను నిర్ణయించిన ధరలకే విక్రయించాలనే నిబంధనతో తల్లిదండ్రులకు అధిక భారం తలెత్తుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్

### ఆ వృద్ధుల మరణాలకు బాధ్యులెవరు?

ఎన్నికల కోడ్ అమలులోఉండగా, వృద్ధులకుపింఛన్ ప్రభుత్వ సిబ్బందే చెల్లించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వృద్ధులకు ఇళ్లవద్ద ఇవ్వడం సాధ్యపడదని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. వైకాపా నేతలయితే 31 మంది వృద్ధులు ప్రాణాలు కోల్పోయారని, అందుకు చంద్రబాబే బాధ్యులని తప్పుడు ప్రచారం చేశారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కొత్త చట్టాలు న్యాయం చేయాలి

నిన్నటి నుండి దేశంలో మూడు నూతన న్యాయ చట్టాల స్మృతిఅమల్లోకివచ్చింది. బ్రిటిష్‌కాలం నుండివస్తున్న ఇండియన్ పీనల్ కోడ్, ఎవిడెన్స్ చట్టం, నేర విచారణా ప్రక్రియల స్థానంలో తీసుకువచ్చిన భారతీయ చట్టాలు ఇక ముందు సమాజాన్ని నడిపిస్తాయి. నేరానికి శిక్ష అన్న దృష్టి పాత చట్టాలదైతే, ఈ భారతీయ చట్టాలునేరమూ, న్యాయమూ కేంద్రకంగా ఉంటాయని ప్రభుత్వం చెప్తోంది. అంటే బాధితుడికి న్యాయం అందించడమే ప్రధాన భావనగా ఉంటుందని, కొన్ని చిన్నచిన్న నేరాలకు సామాజిక సేవని శిక్షగా నిర్ణయించడం కొత్త ఆలోచనా ధోరణికి సంకేతం. అయితే ఈ చట్టాలపై సమాజంలో అవగాహన బాగా పెరగాలి. చట్టాలు రూపొందించే ముందు ఎన్నిచర్చలు జరిగినా అవి ప్రజా బాహుళ్యంలోకి పోలేదు. పార్లమెంటులో తగినంత సమయం దొరకలేదు. కాబట్టి వీటిపై చైతన్యం కలిగించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కేంద్రం జోక్యం తప్పనిసరి

పాక్ జలసంధి, తమిళనాడు సముద్ర తీరాల్లో చేపల వేట సాగిస్తున్న మత్స్యకారులను గత కొద్దిరోజులుగా శ్రీలంక నేవీ అధికారులు అరెస్టు చేయడం రాజకీయ వేడి పుట్టిస్తోంది. ఇప్పటికీ భారత్, శ్రీలంక, మధ్య సముద్ర జలాల్లో వేటవిషయమైన ఏకాభిప్రాయం లేదు. గతంలో రెండు దేశాల విదేశీ వ్యవహారాల మంత్రులుఒప్పందంకుదుర్చుకున్నా ఉల్లంఘనలుఆగడం లేదు. తాజాగా శ్రీలంక నేవీ నాయకుడు మరణానికి, నేవీ ఆస్తుల విధ్వంసానికి భారతీయ మత్స్యకారులే కారణమనిశ్రీలంక ప్రభుత్వం భారత ప్రభుత్వానికి లేఖ పంపింది. గత ఆరు నెలల్లో 190 మంది మత్స్యకారులను అరెస్టు చేసి, వారి పడవలను శ్రీలంక నావికాదళం స్వాధీనం చేసుకోవడంతో సముద్రంలో వేటకు వెళ్లాలంటేనే మత్స్యకారులు భయపడుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

ఖరీఫ్‌సీజన్ ప్రారంభం కానున్న సందర్భంలో రైతులకు విత్తనాలు ఎరువులు ప్రతి రైతుకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ రైతులు బయట వ్యాపారుల దగ్గర అధిక ధరలు కొనుగోలు చేస్తున్నారు. పైగా వారు కల్తీవిత్తనాలు ఎరువులు అమ్ముతున్నారు. రైతులు ఫర్టిలైజర్‌లతో మోసపోకుండా ప్రభుత్వమే రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పేదరికంపై చట్టసభల్లో చర్చలేవి?

**వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వాలు ఇచ్చే నగదు వలన పేద ప్రజలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. పేదలకు పాలకులు చిత్తశుద్ధితో శాశ్వత ప్రయోజనాలు కల్పించినప్పుడు మాత్రమే వారి జీవన ప్రమాణాలు పెరిగి దేశంలో ఉన్న పేదరికం క్షేత్రస్థాయిలో వాస్తవికంగా తగ్గుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది జరగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద పేదరిక నిర్మూలనకు అవసర మైన నిర్దిష్ట ప్రణాళికలు ఉండాలి. దీనికి ఉభయ పార్లమెంటు సభల్లో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని శాసనసభల్లో విస్తృతంగా చర్చ జరగాలి. అది జరిగినప్పుడే దేశవ్యాప్తంగా రాష్ట్రాల వారీగా నిజంగా పేదరికం ఎంతఉందో బయటపడ్తుంది. అదే విధంగా ఏమి చేస్తే దేశంలో ఉన్న నిజమైన పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చో పాలకులకు స్పష్టంగా అర్థమవుతుంది.**

కైలాసాని శివప్రసాద్

భారతదేశానికి నాలుగు పర్యాయాలు సుదీర్ఘకాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఇందిరా గాంధీని 1971 సాధారణ ఎన్నికల్లో ఓడించేందుకు ఆమె ప్రత్యర్థులందరూ ఒక్కటై సర్వశక్తులూ ఒడ్డారు. అనూహ్యంగా ఆ ఎన్నికల్లో ఇందిరాగాంధీ గరీబీ హటావో నినాదం ఎత్తుకోవడంతో ఆమె ప్రత్యర్థుల ఆశలు అడియాశలు అయ్యాయి. పేదరికం నిర్మూలించాలి, దేశాన్ని రక్షించాలి అనే నినాదాన్ని 1917 ఎన్నికల్లో ఇందిరాగాంధీ స్వయంగా దేశమంతా ప్రచారం చేసి తిరిగి ఆ ఎన్నికల్లో విజయం సాధించి అధికారాన్ని చేపట్టారు. అందుకు అనుగుణంగానే ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలనకు అయిదవ పంచవర్ష ప్రణాళికలో పెద్దపీట వేశారు. 1978లో మురార్జీ దేశాయ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అప్పటి వరకు పేదరిక నిర్మూలన కొరకు ఇందిరాగాంధీ అమలు చేసిన ప్రణాళికలన్నీ రద్దు చేశారు. అప్పటి నుంచి దేశంలో పేదరిక నిర్మూలన అనే పదం చాలా అరుదుగా వినిపించేది. అదీ ఎన్నికల సమయంలో మాత్రమే. 2014లో నరేంద్రమోడీ ప్రధాని పగ్గాలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన అనే పదం ప్రతి నిత్యం వినిపిస్తూ ఉంది. భారతదేశంలో 2014 నుంచి నీతి ఆయోగ్ అధికారిక గణాంకాల ప్రకారం పేపర్లలో పేదరికం గణనీయంగా తగ్గడం గమనార్హం. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలో పేదరికం కేవలం అయిదు శాతంలోపు ఉన్నట్లు నీతి ఆయోగ్ అధికారిక గణాంకాలు తెలియచేస్తున్నాయి. అదే సమయంలో భారతదేశంలోని 67శాతం మంది ప్రభుత్వాలు ఇచ్చే రేషన్ బియ్యం, ఇతర ఆహార ధాన్యాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖా మంత్రి 2023 సంవత్సరం జులై 25వ తేదీ దేశ అత్యున్నత చట్ట సభ అయిన పార్లమెంటుకు తెలియచేశారు. దేశంలో ప్రభుత్వ రేషన్ ద్వారా ఆహార ధాన్యాలు ఇచ్చేది పేద ప్రజలకే. కనుక కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖామంత్రి ప్రకటన ప్రకారం 67 శాతం ప్రజలకు ప్రభుత్వం రేషన్ బియ్యం, ఇతర ఆహార ధాన్యాలు ఇస్తున్నారంటే దేశంలో 67శాతం పేదలున్నట్లే కదా! దీని ప్రకారం దేశంలో పేదరికం సింగిల్ డిజిట్‌కే పరిమితమైందని నీతి ఆయోగ్ ఛైర్మన్ చేసిన ప్రకటనను ఎలా చూడాలి? ఒకే సమయంలో ఒకే ప్రభుత్వానికి చెందిన ఇద్దరు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు దేశంలో పేదరిక కొలమానానికి సంబంధించిన విషయంపై చేసిన భిన్నమైన ప్రకటనలపై అప్పట్లో పార్లమెంటులో చర్చ జరిగి ఉండాలి. కానీ జరగలేదు. పేద ప్రజలకు సంబంధించిన పేదరికం అనే ఈ విషయందేశాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్యగా గౌరవ పార్లమెంటు సభ్యులకు కనిపించకపోవడం బాధాకరం. గత పది సంవత్సరాల్లో 25 కోట్లమంది దేశంలో పేదరికం నుంచి బయట పడినట్లు స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంటులో



వెల్లడించారు. అదేవిధంగా కేవలం నలభై రోజుల వ్యవధిలో సుమారు 28కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందినట్లు కొద్ది రోజుల క్రితం నీతి ఆయోగ్ తెలియచేసింది. ప్రభుత్వ పెద్దలు చేస్తున్న విభిన్న ప్రకటనలను క్షుణ్ణంగా పరిశీలిస్తే పేదరికంపై వెలువడుతున్న అధికారిక గణాంకాలన్నీ తప్పులతడకగా తేటతెల్లం అవుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కొరకు ప్రత్యేకంగా ఏమి చేశాయని పేదరికం తగ్గుతుంది? దశాబ్దాకాలం క్రితంతో పోలిస్తే ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు రెట్టింపు అయ్యాయి. ఫలితంగా రవాణా సౌకర్యాల ఛార్జీలు అమాంతం పెరిగాయి. గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు మూడింతలు పెరగడం గమనార్హం. పేద ప్రజలకు అత్యంత అవశ్యకాలైన ప్రభుత్వ విద్య, వైద్యవ్యవస్థలు రెండూ కార్పొరేట్ శక్తుల కబంధహస్తాలలో చిక్కుకొని పేదలకు అందని ద్రాక్షపండుగా మారాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత దిగజారాయి. దీంతో నిరుద్యోగ సమస్య రూపుమాపలేని స్థాయికి పెరిగిపోయింది. ఈ విధమైన అనేక కారణాల దృష్ట్యా పేదప్రజల జీవన ప్రమాణాలు దేశవ్యాప్తంగా మరింత దిగజారాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే దేశంలో పేదరికం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యిందని చెపుతున్న ప్రభుత్వ పెద్దల మాటలలో ఎంతవరకు విశ్వసనీయత ఉందో సులభంగా అర్థం చేసుకోవచ్చు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 77వసంతాలు పూర్తికావస్తున్నా ఇంకా దేశంలో పేదరిక నిర్మూలన గురించి చర్చ జరుగుతూ ఉండడం పాలకులు తలదించుకోవాల్సిన అంశం. దీనిని విస్మరించి ప్రస్తుత పాలకులు పేదరికం గురించి అవాస్తవ గణాంకాలు తెలియచేస్తూ ఉండడం శోచనీయం. దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన గణనీయంగా తగ్గిందని గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనుసరిస్తున్న వ్యూహం ఏమిటి? ప్రభుత్వాల వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటి? అనేది ఎవరికీ తెలియదు. కేవలం వివిధ రకాల సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు నగదు ఇచ్చినంత మాత్రాన పేదల జీవితాలలో ఎటువంటి మార్పు రాదు. అదే విధంగా పేదల జీవన ప్రమాణాలు పెరిగే అవకాశం ఏమాత్రం ఉండదు. వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వాలు ఇచ్చే నగదు వలన పేద ప్రజలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. పేదలకు పాలకులు చిత్తశుద్ధితో శాశ్వత ప్రయోజనాలు కల్పించినప్పుడు మాత్రమే వారి జీవన ప్రమాణాలు పెరిగి దేశంలో ఉన్న పేదరికం క్షేత్రస్థాయిలో వాస్తవికంగా తగ్గుతుందనడంలో ఎటువంటి సందేహంలేదు. ఇది జరగాలంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వద్ద పేదరిక నిర్మూలనకు అవసరమైన నిర్దిష్ట ప్రణాళికలు ఉండాలి. దీనికి ఉభయ పార్లమెంటు సభల్లో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని శాసనసభల్లో విస్తృతంగా చర్చ జరగాలి. అది జరిగినప్పుడే దేశవ్యాప్తంగా రాష్ట్రాల వారీగా నిజంగా పేదరికం ఎంత ఉందో బయటపడ్తుంది. అదే విధంగా ఏమి చేస్తే దేశంలో ఉన్న నిజమైన పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చో పాలకులకు స్పష్టంగా అర్థమవుతుంది. దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకునే అవకాశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పాలకులకు ఏర్పడుతుంది. ●

# గణతంత్ర రాజ్యంలో కులగణనకు ఇంకెన్నాళ్లు!



సాదం వెంకట్
సీనియర్ జర్నలిస్టు

రెండురెళ్లు నాలుగు అనేదిఎంత నిజమో ఈ దేశంలో బిసిలు 60 శాతం దాకా ఉన్నారనేది అంతే నిజం. నోరులేని మూగజీవులు బిసిలు. సకల రంగాలలో వారికి జరుగుతున్న అన్యాయం ఏమిటో సరిగా చెప్పుకోలేని సాంఘిక వెనుకబాటుతనంలో ఉన్న రాజకీయ అనాథలు బిసిలు. వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనాన్ని ఆసరాగా చేసుకొని ఏడున్నర దశాబ్దాలుగా వంచనకు సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురిచేస్తున్నారు. ఈ అవమానాలకు అసమానతలకు గురవుతున్న బిసిలు ఎందుకు ఐక్యం కాలేపోతున్నారు. సంఖ్య ఎక్కువగా ఉండి సంపద తక్కువగా ఉండడం ప్రధాన కారణం. పాలక కులాల సంఖ్య అతి తక్కువగా ఉండి, సంపద ఎక్కువ కలిగి ఐక్యంగా ఉండటం. పాలక కులాలకు సంపద ఎక్కడినుంచి వచ్చింది అంటే? నిజాం నవాబు వంటి అతి సంపన్నులుగా ఉన్న వారిదగ్గర, తాపెదార్లుగా, జాగీర్దారులుగా, పెత్తందార్లుగా ఉన్నారు. నిజాం నవాబు లాంటి రాజుల శకం అంతం కావడంతో భూమి అస్సలుదారుల కాలంలో జాగీర్దారులు జమిందారులు తమ పేర్లు రాసుకుని కోట్లకు అధిపతులయ్యారు. అప్పటికే స్వాతంత్ర్యం వచ్చింది. రూమి టోపీ తీసి ఖద్దరు ధరించి కాంగ్రెస్‌లో చేరి గెలుపు గుర్రాలుగా మారి దశాబ్దాలుగా రాజకీయంగా శాసిస్తున్నారు. పాలక కులాలకు, బిసిలకు రాజకీయపోటీ వికలాంగులకు సకలాంగులకు పోటీగా మారింది. వీటికి అతీతంగా మార్పు రావాలంటే కుల ఆధారిత లెక్కపత్రం తేల్చాల్సిందే. ఎన్నికల్లో వందలాది కోట్లు పాలకకులాలు విచ్చలవిడిగా ఖర్చుపెట్టడం, బిసిలలో ఉన్నసామాజిక, రాజకీయ వెనుకబాటుతనం, నీటి మీద రాత లాంటి బిసిఉద్యమాలు, చిత్తశుద్ధిలేని పాలకులు కూడా కారణాలు. ఇటీవల కాలంలో చదువుకోవటం వల్ల గుణాత్మక మార్పు, కాలానుగుణంగా పరిణాత్మక మార్పులు వస్తున్నాయి. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో బిసి జనాభా లెక్కలు చేయమన్న బిజెపికి బిసిలు చుక్కలు చూపించారు. అందుకని ఈ పరిణాత్మక గుణాత్మక మార్పులు గుర్తించి తెలంగాణ, ఎపి, సహా భారతదేశవ్యాప్తంగా పక్కగా కుల ఆధారిత లెక్కలు తీయాలి. సమాజంలో సగానికిపైగా ఉండి అవమానాల్లో అవకాశాలో మగ్గిపోతున్న బిసిలకు లెక్కలు కావాలి. సకల రంగాలలో అసమాన పంపిణీని సమానం చేసేందుకు బిసిలు ముక్తకంఠంతో లెక్కలు అడుగుతున్నారు. ఈదేశంలో చెట్లకు పుట్టలకు లెక్కలున్నాయి. సమాజంలో ప్రాణం ఉన్న మనుషులకు ఎందుకు లెక్కలు తీయరు. ఆకాశం నివాసయోగ్యంగా మారుతున్న నేడుభూమి మీద మనుషుల లెక్కల కోసం మల్లగుల్లాలెందుకు? ఈ లెక్కలతోనే అభివృద్ధిని, శాస్త్రీయంగా సామాజిక గ్రూప్స్ వారీగా పాలకులు బడ్జెట్ కేటాయింపులకు వీలుంటుంది. తద్వారా దేశప్రజలు అభివృద్ధి చెందుతారు. గత ప్రభుత్వం రకరకాల కారణాలతో కేవలం పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 17-18 శాతానికే పరిమితం చేసిబిసిలకు అన్యాయం చేసింది. రాహుల్ గాంధీ కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో బిసిలకు 42శాతం రిజర్వేషన్స్ ఇస్తామని ప్రకటించడంతో దేశవ్యాప్తంగా చర్చ అయింది. ఇండియా కూటమిలో కూడా ఎలక్షన్ ఎజెండగా మారింది. రేవంత్‌రెడ్డి కూడా జనగణ చేస్తామని హామీఇచ్చి సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గమనించాల్సింది ఏమిటంటే సోషల్ మీడియా తదితర సాంకేతిక మార్పులతో కాలనుగుణంగా బిసిలు ఇటీవల చైతన్యమయ్యారు. చదువుతో గుణాత్మక మార్పులువచ్చాయి. ఈ రెండు రకాల చైతన్యంతో బిసిలున్నారు. దీన్ని గమనించి అయినా ముఖ్యమంత్రి బిసి లెక్కలకు శ్రీకారంచుట్టి ఈ మార్పులకు అనుగుణంగానైనా పాలించాల్సిన అవసరం ఉంది. బిసి కమిషన్ మధ్యంతర ఉత్తర్వులతో మమ అనిపించొద్దు. ఇంటింటి సర్వేతో అన్నీకులాల లెక్కలు తీయాలి. కులసంఘాలన్నీ బిసి కుల మేధావులతో సమగ్రంగా చర్చించాలి. కొన్నిరకాల మీటింగులకు విద్యార్థులను వాడుతున్నారు. వారిని అలా కాకుండా కులగణనకు ఉపయోగించుకోవచ్చు. టిక్‌లు కొట్టే కాలమ్స్ ఉంటాయి తేలికగా చేయవచ్చు. అన్నిరకాల ఉద్యోగులతో తప్పులకు తావులేకుండా కుల ఆధారిత లెక్కలు తీయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బిసి లెక్కలను ఎన్నికలు సమీపించగానే తప్పుల తడక అని ప్రచారం చేసి కేంద్రం తప్పించుకుంది. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం చేయాలనుకుంటున్నా విమర్శలకు, తప్పులకు తావులేకుండాచేయాలి. ●

# ఎమర్జెన్సీ లాంటిదే మావోల నియంతృత్వం!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి యాభై యేళ్లయింది. ప్రజాస్వామ్యాన్ని కాలరాసి అత్యయిక పరిస్థితిని విధించడంతో అదొక చీకటి అధ్యాయంగా భారత చరిత్రలో నిలిచి పోయింది. పౌరుల ప్రాథమిక హక్కులు కాలరాయడంతో నాటి ప్రధాని ఇందిరాగాంధీని ఓ నియంతగా అభివర్ణించారు. దాదాపు 21 నెలలపాటు (25 జూన్, 1975 నుంచి 21 మార్చి 1977) వరకు కొనసాగిన ఈ చీకటి అధ్యాయం అనేకానేక కొత్త రాజకీయ దుష్టశక్తులు పోరాడేందుకు ఇంధనమయింది. అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని తులనాత్మకంగా పరిశీలిస్తే దక్షిణాదికన్నా ఉత్తరాదిలో ఎక్కువ కనిపించింది. దానికి కారణం లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆరోజుల్లో ప్రారంభించిన సంపూర్ణ విప్లవం (టోటల్ రెవల్యూషన్) నిజంగా దేశాన్ని కుదిపేసింది. గుజరాత్ విద్యార్థులు, బీహార్ యువకులు అగ్నికణికల్లా మండుతూ సరికొత్త దిశగా దేశాన్ని తీసుకెళ్లేందుకు చేసిన ప్రయత్నాన్ని అధికారంలో ఉన్న ఇందిరాగాంధీ ఉక్కుపాదంతో అణచివేసేందుకు నిశ్చయించి ఎమర్జెన్సీని ప్రకటించడంతో అరెస్టులు, వేధింపులు, కర్కశత్వం, జైళ్లు పెద్దఎత్తున నోళ్లు తెరుచుకోవడం, పోలీసుల దాష్టీకం కనివినీ ఎరుగని రీతిలోకొనసాగింది. దేశ రాజధాని ఢిల్లీలో ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ అరాచకత్వం, నియంతృత్వ వైఖరి శృతిమించింది. హేమాహేమీలైన ప్రతిపక్ష నాయకులు జయప్రకాశ్ నారాయణ్, జార్జి ఫెర్నాండెజ్, మురార్జీ దేశాయ్, వాజ్‌పేయి, చరణ్‌సింగ్, రాజ్‌నారాయణ్ లాంటి ఎందరో నిర్బంధానికి గురయ్యారు. ప్రధాన రాజకీయ స్రవంతిలోని పార్టీలన్నింటిపై ఎమర్జెన్సీ ప్రభావం తీవ్రంగా పడింది. ఢిల్లీ కేంద్రంగా అణచివేత కొనసాగడంతో ఉత్తరాదిలోనే దాని దుష్ప్రభావాలు ఎక్కువగా కనిపించాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దుష్ప్రభావాలు చాలా తక్కువనే చెప్పాలి. కానీ కాంగ్రెస్ వ్యతిరేక శక్తులు ముఖ్యంగా వామపక్ష తీవ్రవాద భావాలు గల సంఘాలు, పార్టీలు బాహాటంగా నిరసనలు, ప్రదర్శనలు, ధర్నాలు, సభలు, సమావేశాలు నిర్వహించి ఖండించేందుకు, తూర్పారపట్టేందుకు అవకాశం లేదు. గనుక అజ్ఞాతంగా ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పనిచేశాయి. అందులో భాగంగా తమ ఉనికిని స్థిరపరచుకోవడానికి ప్రణాళికలు రచించాయి. అప్పటికీ దేశవ్యాప్తంగా సంపూర్ణ విప్లవ ఉద్యమ ప్రభావం బలంగా ఉండటం, విద్యార్థులు, యువత, మేధావులు తెలుగునేలపై కెరటంలా లేచిన సందర్భం ఉండటంతోపాటు దశాబ్దాలుగా వారు పక్షభావజాల వ్యాప్తి కూడా సజీవంగా ఉండటంతో కొత్తతరం పిడికిలి బిగించి గళం విప్పి తిరుగుబాటు తత్వానికి జై కొట్టడానికి సంసిద్ధంగా ఉంది. దీన్ని నక్సల్స్ గ్రూపులు పసిగట్టి అలాంటి శక్తులను ఆర్గనైజ్ చేయడానికి సర్వశక్తులను కేంద్రీకరించాయి. అప్పటికి నక్సల్ బరిలో సాయుధ తిరుగుబాటు అణచివేతకు గురైంది. ఆ వెనువెంటనే శ్రీకాకుళంలో బయల్దేరిన గిరిజన తిరుగుబాటును కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదంతో తొక్కివేసింది. ఆ రెండు చోట్ల పోరాటం ఉద్యమం పూర్తిగా మసకబారడంతో కొత్త ప్రాంతాలకు ఆ దివిటీని తీసుకెళ్లాలన్న ఆలోచనతో, లక్ష్యంతో ఉన్న వామ



పక్ష తీవ్రవాద భావాలు గల గ్రూపులు ఎమర్జెన్సీ సమయంలో అజ్ఞాతంగా ఉంటూ విశేషంగా కృషి చేశాయి. ముఖ్యంగా మార్క్సిస్టు పార్టీ నుంచి వెలుపలికొచ్చిన తరిమెల నాగిరెడ్డిగ్రూపు, నక్సల్‌బరి ఉద్యమానికి నాయకత్వం వహించిన చారు మజుందార్ మార్గాన్ని విశ్వసించిన మరికొంత మంది, అలాగే శ్రీకాకుళం ఉద్యమ వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుని కొత్త పద్ధతిలో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావించిన వారిలో చంద్రపుల్లారెడ్డి, కొండపల్లి సీతారామయ్య గ్రూపులు ముఖ్యమైనవి. అలా నాగిరెడ్డి, పుల్లారెడ్డి, కెఎస్ గ్రూపులు క్రియాశీలకంగా విద్యార్థి, యువజన, కార్మిక మేధావి వర్గాల్లో చైతన్యాన్ని రాజేశాయి. అప్పటికే విశాఖలో విరసం ఏర్పడింది. అనంతరం హైదరాబాద్‌లో జననాట్య మండలి సాంస్కృతిక సంస్థ ఆవిర్భవించింది. ఈ రెండింటితోపాటు పౌరహక్కుల సంఘం అత్యంత క్రియాశీలక పాత్రను పోషించింది. పౌరహక్కులను కాపాడేందుకుగాను న్యాయవాదులు ముందుకొచ్చారు. వారికి నైతిక మద్దతుగా కొందరు జర్నలిస్టులు, ప్రొఫెసర్లు, సామాజిక న్యాయం జరగాలని అభిలషించే మేధావులు నిలిచారు. వివిధ విశ్వవిద్యాలయాల్లోని అధ్యాపకులు, విద్యార్థులు చాలా మంది పై సంస్థల్లో ఏదో ఒక దానితో మమేకం కావడం వల్ల ఆయా గ్రూపు విప్లవ భావజాలం క్రమంగా విస్తృతమవసాగింది. అయితే కాలక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా చైనాలో మావోమరణం పలచబడింది. తరువాత కమ్యూనిజం కాన్సెప్ట్ మారింది. 1980లో అప్పటి చైనా నాయకుడు డెంగ్ జియావోపింగ్ ప్రవేశపెట్టిన సంస్కరణలను, ఆర్థిక ఎదుగుదలకు ఇచ్చిన ప్రాధాన్యతను ఉమ్మడి ఏపిలోని విప్లవ గ్రూపులు పసిగట్టలేకపోయాయి. మావోబోధనలు ఇంకా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయన్న భ్రమలో ఉండటం వల్ల వాస్తవ స్థితిని, ప్రపంచగతిని పసిగట్టడంలో విఫలమయ్యాయి. వాస్తవానికి అత్యయిక పరిస్థితిలోని నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా గళమెత్తి, పిడికిలి బిగించినవారు చివరకు కమ్యూనిస్టు నియంతృత్వానికి జై కొట్టడం, అది మినహా మానవాళికి సంక్షేమం లేదు. సమసమాజం కేవలం కమ్యూనిజం నియంతృత్వ మూల సూత్రాల ద్వారానే సాధ్యమని దండకారణ్యంలోకి మకాం మార్చి తరువాత మావోయిస్టులుగా మారి దశాబ్దాలుగా నియంతృత్వ విధానాల అమలుకై అమాయకులను బలితీసుకుంటున్న వైనం నిత్యం కనిపిస్తోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్ టేకల్ గూడెం సమీప అడవుల్లో సిఆర్‌పిఎఫ్ క్యాంప్ సమీపాన ఆధునిక మందుపాతర పేల్చి ఇద్దరు కోబ్రాజవాన్లను పొట్టనపెట్టుకున్నారు. ఈ క్రమంలో ఎందరో ఆదివాసీలను ఇన్‌ఫార్మర్లపేర హతమార్చారు. ఒకదశలో ఆదివాసీ గూడాలలోని పాఠశాల భవనాలను, వంతెనలను పేల్చేశారు. దండకారణ్యంలో తమ జనతన సర్కారే కొనసాగుతోందంటూ భద్రతా బలగాలను రానీయకుండా మెరుపుదాడులు చేసి, మందుపాతరలు పేల్చి పెద్ద సంఖ్యలో భద్రతా బలగాలను హతమార్చిన సంగతి విదితమే. భూస్వామ్య, సామ్రాజ్యవాద నియంతృత్వాన్ని తుదముట్టించాలని బయల్దేరిన నక్సల్స్ ఎమర్జెన్సీని తూర్పారపట్టి, అందుకు వ్యతిరేకంగా అజ్ఞాతంగానైనా ఉద్యమించి చివరకు కమ్యూనిస్టు నియంతృత్వం నెలకొల్పుతామని, అందుకు ఎత్తిన తుపాకి దించబోమని, తుపాకి బరువైతే భుజం మార్చుకుంటాం తప్ప కిందపెట్టమని ప్రతిజ్ఞ చేస్తే ప్రజాస్వామ్య యుగంలో అదెంత అప్రాసంగికమో, తెలియకపోతే ఎలా మిత్రమా? ఇటీవల దొంగనోట్ల ముద్రణ, చలామణిలో మావోయిస్టులు ఆరితేరారని వార్తలు వెలువడిన నేపథ్యంలో మావోయిస్టుల నియంతృత్వపోకడలు ఎంత దిగజారుడు తనానికి నిదర్శనమో తేటతెల్లమవుతోంది. వారిదెంత డొల్లవాదనో బట్టబయలయింది. ఎమర్జెన్సీని వ్యతిరేకించినట్టుగానే మావోల నియంతృత్వాన్ని అందరూ ఎండగట్టాల్సిన సమయమిది. ●

# రాజ్యాంగంపై ఇదేనా మీ గౌరవం?





## విపక్షాలు తమ ప్రవర్తనతో రాజ్యసభను అవమానపరిచాయి: ప్రధాని మోడీ

### రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని అడ్డుకున్న విపక్షాలు, వాకౌట్

**న్యూఢిల్లీ, జులై 3:** రాజ్యసభలో మోడీ ప్రసంగిస్తుండగా ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. దీంతో ఛైర్మన్ ధన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు తమ ప్రవర్తనతో రాజ్యసభను అవమానపర్చాయని ప్రధాని మోడీ దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోడీ నేడు రాజ్యసభలో సమాధానమిచ్చారు. అయితే, ఆయన మాట్లాడుతుండగా.. విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశాయి. దీనిపై ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారు రాజ్యాంగస్ఫూర్తిని కాలరాస్తున్నారంటూ ఛైర్మన్ దుయ్యబట్టారు. ప్రధాని మోడీ ప్రసంగంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు గట్టిగట్టిగా నినాదాలు చేశారు. వారి ఆందోళన నడుమే మోడీ ప్రసంగం కొనసాగించగా.. ప్రతిపక్ష ఎంపీలు సభ నుంచి వెళ్లిపోయారు. దీంతో మోడీ ప్రసంగాన్ని నిలిపివేశారు. ఈ పరిణామలపై రాజ్యసభ ఛైర్మన్ మాట్లాడుతూ.. 'విపక్ష నేతలు సభను కాదు. మర్యాదను విడిచివెళ్లారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించారు. సభలో ప్రతి సభ్యుడికి అకాశం ఇస్తున్నాం. కానీ, వారు రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్నారు. రాజ్యాంగంపై హేళనగా ప్రవర్తించడం సమంజసం కాదు. రాజ్యాంగం అనేది చేతిలో పుస్తకం కాదు. జీవితానికి మార్గదర్శకం' అని విపక్షాలపై మండి పడ్డారు. అనంతరం మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న పార్టీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. ఇది సాధారణ విషయం కాదు. పదేళ్లుగా సేవ భావంతో ఏన్డీయే ముందుకెళ్తోంది.

మాపాలనను ప్రజలు మరోసారి సమర్థిం చారు. దేశానికి సేవచేసే వారినే ప్రజలు ఆశీర్వదించారు. మాపై వారు చూపిన విశ్వాసానికి గర్వంగా సేవచేసే ఓటర్లు సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి.. విభజన ఎజెండాను ఓడించారు. ఈ పరిణామాలతో కొందరు అసంతృప్తిగా ఉన్నారు. దేశ ప్రజలు నిర్ణయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఫలితాలు వచ్చినప్పటి నుంచి ఓ కాంగ్రెస్ నేత పదే పదే మమ్మల్ని 'మూడో వంతు ప్రభుత్వం' అని మోడీ కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు. విపక్షాల హయాంలో రిమోట్ కంట్రోల్ పాలన నడిచేదంటూ సోనియాగాంధీని ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణలను ప్రధానితిప్పికొట్టారు. 'రాజ్యాంగం అంటే కేవలం ఆర్టికల్స్ అనుసరించడం మాత్రమే కాదు. అది లైట్‌హౌస్‌లా మనకు మార్గనిర్దేశం చేస్తుంది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలుజరపాలి' అని మోడీ వివరించారు. ఆర్థిక వృద్ధిలో భారత్‌ను పది నుంచి ఐదో స్థానానికి తీసుకొచ్చామని.. రానున్న ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానానికి చేరుస్తామన్నారు.



కర్ణాటక ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం చికమగళూరులో సైకిల్ ప్రదర్శన జరిపిన బిజెపి కార్యకర్తలు

# ఎగువసభలో విపక్షంతో కలిసి వాకౌట్‌చేసిన ఒకప్పటి మిత్రపక్షం



**న్యూఢిల్లీ,జులై 3:** ఒకప్పుడు బిజెపికి మిత్రపక్షంగా ఉన్న నవీన్‌పట్నాయక్ ఆధ్వర్యంలోని బిజు జనతాదళ్ ఈసారి ప్రతిపక్షంతో జతకలిసింది. రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్ సందర్భంగా ఇతర విపక్షనేతలతోకలిసి బిజెడి ఎంపిలు సైతం వాకౌట్‌చేసారు. పార్టీకి రాజ్యసభలో తొమ్మిది మంది ఎంపిలున్నారు. యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీపైచేసిన వ్యాఖ్యలకు నిరసనగా విపక్షం మొత్తం వాకౌట్‌చేసింది. ఈ వ్యక్తులు ప్రభుత్వాలను ఆటోపైలట్; రిమోట్‌పైలట్ మాదిరిగా నడపాలని భావిస్తున్నారని, పనిచేసి మన్ననలు పొందడంపై వారికి నమ్మకం ఉండదని, వారికి ఎలా వేచిచూడాలో బాగా తెలుసునని ప్రధానిమోడీ సోనియానుద్దేశించి చేసిన వ్యాఖ్యలపై విపక్షం పెద్దపెట్టున నినాదాలుచేస్తూ వాకౌట్‌చేసింది. రాజ్యసభలో విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే జోక్యంచేసుకుంటానని అనుమతించాలని ఛైర్మన్ జగదీప్ ధంకర్‌ను కోరితే ఆయన మీ వైఖరి సజావుగా లేదంటూ తిరస్కరించారు. దీనితో మొత్తం బిజెపితోపాటు మొత్తం విపక్ష సభ్యులాంతా వాకౌట్‌చేసారు. గడచిన ఏడాది కాలంగా నవీన్‌పట్నాయక్ బిజెడి పార్టీ వివాదాస్పద బిల్లులు రాజ్యసభలో ఆమోదించుకోడానికి బిజెపికి ఉపయోగపడింది. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి వారుపోటీచేయడంతో బిజెపి అధికారంలోకి వచ్చింది. పార్టీకి లోక్‌సభలోకూడా ఒక్కస్థానం కూడారాలేదు. మొత్తం 12స్థానాలు కోల్పోయింది. పట్నాయక్ 24 ఏళ్ల రాష్ట్ర నాయకత్వానికి గండిపడింది. జమ్ము కాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దు, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఏర్పాటు, యుఎపిఎ చట్టానికి సవరణలు, సమాచారహక్కు చట్టం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు రాజధాని అధికారులపై పూర్తిపట్టు కల్పిస్తూజారీచేసిన బిల్లులకు మద్దతు పలికింది. ఈసారి మాత్రం రాజ్యసభలో బిజెపి, కాంగ్రెస్‌లతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తోంది. కేంద్రానికి అంశాలవారీగా మద్దతిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత పట్నాయక్ తన ఎంపిలందరినీ మరింత పటిష్టమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని సూచించారు. బిజెడి రాజ్యసభా పక్ష నాయకుడు సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ ఒడిశా ప్రయోజనాలనునిర్లక్ష్యంచేస్తున్న కాంగ్రెస్‌పై పోరాటం తప్పదని అన్నారు. కేవలం కీలక అంశాలపై మాట్లాడమే కాదు, ఒడిశా ప్రయోజనాలను విస్మరిస్తే తప్పకుండా ప్రతిఘటిస్తామన్నారు. బిజెడి ఎంపిలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారని పార్లమెంటులో ఒడిశా ప్రజల హక్కులకోసం విజృంభిసానతమన్నారు. బిజెపికి మద్దతు ఉండదని, కేవలం ప్రతిపక్షంగా మాత్రమే ఉంటామన్నారు. ఒడిశాప్రయోజనాలకోసం ఏస్థాయికైనా పోతామని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఒడిశా సహేతుకమైన డిమాండ్లను విస్మరిస్తోందని దుయ్యబట్టారు.



# డిక్టేటర్ ఎవరో ఇప్పుడు చెప్పండి

## మోడీ, రాహుల్ విడియోలు షేర్ చేసిన బిజెపి

**న్యూఢిల్లీ, జులై 3:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతోంది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర విపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోడీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ నేపథ్యంలో మోడీ, రాహుల్ లోక్‌సభలో వ్యవహరించిన తీరును చూపిస్తూ బిజెపి కొన్ని దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసింది. వీటిని చూస్తే నియంతలా ప్రవర్తించేది ఎవరో తెలుస్తుందని వ్యాఖ్యానించింది. రెండు విరుద్ధమైన దృశ్యాలివి. మొదటి వీడియోలో సభలో నిబంధనలు ఉల్లంఘించాలని, వెల్‌వైపు దూసుకెళ్లాలని, ప్రధాని ప్రసంగానికి ఆటంకం కలిగించాలని రాహుల్ ఎంపిలకు సూచిస్తున్నారు. మరోవైపు ఇంకో వీడియోలో తనకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఎంపికీ ప్రధాని మోడీ తాగేందుకు నీరు అందించారు. ఇక్కడ నియంత ఎవరు? అసలు రాహుల్‌కు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉండే అర్హత ఉందా? అని బిజెపి నేత షెహజాద్ పూనావాలా విమర్శించారు. ఆయన షేర్ చేసిన ఒక వీడియోలో విపక్ష ఎంపిలకు రాహుల్ ఏవో సూచనలు చేయడం కనిపిస్తోంది. ఇంకోదాంట్లో ఒక ఎంపికి మోడీ మంచినీటి గ్లాసు అందించగా సదరు నేత సున్నితంగా తిరస్కరించారు. కానీ పక్కనే ఉన్న మరో విపక్ష ఎంపి మాత్రం ఆ గ్లాసు తీసుకుని, మంచినీళ్లు తాగారు. లోక్‌సభలో రాహుల్ చేసిన ప్రసంగంపై మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఆయనది పిల్లచేష్ట అని, వంద సీట్లు గెలుచుకోకపోయినా, తమపై గెలిచినట్లు చూపించుకోవాలని అనుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ఓటమి చవిచూడాల్సి వచ్చినందుకు కొందరు పడుతున్న బాధను తాను అర్థం చేసుకోగలనన్నారు. వారు ఆత్మ విమర్శ చేసుకోకుండా, అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మోడీ వ్యాఖ్యలపై ఖర్గే ధ్వజం

## నీట్‌నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రధాని యత్నం: అఖిలేష్

**న్యూఢిల్లీ, జులై 3 :** కాంగ్రెస్‌ను 'పరాన్న జీవి' అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. 2021లో రైతులు నిరసన చేపట్టినప్పుడు అదే మాట అన్నారని, మళ్లీ అదే మాట అంటూ అవమానిస్తున్నారన్నారు. లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీవి పిల్లచేష్టలు అని ప్రధాని నరేంద్రమోడీ అన్న వ్యాఖ్యలపై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. లోక్‌సభలో ప్రధాని మాట్లాడుతూ.. విపక్షనేత రాహుల్ గాంధీవి పిల్ల చేష్టలు అని ఎద్దేవా చేశారు. కేవలం సానుభూతి పొందడం కోసమే సభలో కాంగ్రెస్ కొత్త నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. 'దేశంలో ఆర్థిక అరాచకత్వం సృష్టించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఓటమిని అంగీకరించకుండా అహంకారంతో ప్రవర్తిస్తోంది. ఒబిసిలను దొంగలుగా సంభోదించినందుకు వారికి శిక్షపడింది. దేశ అత్యున్నత న్యాయ స్థానంపై బాధ్యతారాహిత్య వ్యాఖ్యలకు వారు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. సందర్భానికి తగ్గట్టు స్వరం మార్చే అలాంటి నేత ఇలాంటి అరాచకమైన మార్గాన్ని ఎంచుకోవడం.. దేశాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేయడమే.. వారి మాటతీరు, వ్యవహార శైలి బాగా లేదు. సభలో ఉన్నట్టుండి ఎవరివద్దకో వెళ్లి కౌగిలించుకుంటారు..లేదంటే సభలో కూర్చొని కన్నుకొడతారు.

60ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీకి అనుభవజ్ఞులైన నాయకులున్నా అరాచక, అబద్ధాల రహదారిపై వెళ్లాలనుకోవడం అత్యంత ఆందోళనకరం. అందుకే వారితో ఒరిగేదేమీ లేదని ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు'అని మోడీ అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు స్పందిస్తూ.. ఈ ఎన్నికల్లో 140కోట్ల మంది భారతీయులు మీతో ఒరిగిందేమీ లేదని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలియజేశారని విమర్శించాయి. కాంగ్రెస్‌ను 'పరాన్న జీవి' అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్ వేదికగా స్పందించారు. 2020-21లో రైతుల నిరసన సమయంలో వారిని ఉద్దేశించి మోడీ అదే పదాన్ని ఉపయోగించారు. ఈ రోజు కాంగ్రెస్‌ను అలాగే అవమానిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 140 కోట్ల మంది భారతీ యులు మీ ప్రభుత్వంతో ఒరిగిందేమీలేదని చెప్పకనే చెప్పారు. మోడీజీ మీరు ముందు ప్రజలు మనోభావాలను అర్థం చేసుకోండి. నియంతృత్వాన్ని వదిలివేయండి' అని కాంగ్రెస్ చీఫ్ పేర్కొన్నారు.



సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ.. నీట్‌పై ఎవరూ ప్రశ్నలు వేయకూడదని ప్రధాని ఈ విషయాలన్నీ మాట్లాడుతున్నారు. పిల్ల చేష్టలు అని మాట్లాడేవారే పిల్ల చేష్టలు చేస్తుంటారు. ఎందుకంటే ప్రజలు ఎన్నుకున్న నాయకులగురించి ఇటువంటి వ్యాఖ్యలు చేయకూడదని వారికి తెలియదు. కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటికీ ఎంతో మంది చేతకాని పిల్లలు ఉన్నారు. వారు దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోలేరు' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# హత్రాస్ తొక్కిసలాట అనంతరం బాబా ఎక్కడ?



**లక్నో, జులై 3:** హత్రాస్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కన్పించకుండా పోయిన భోలే బాబా కోసం గాలిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమం పలు కుటుం బాల్లో తీరని విషాదం నింపింది. బాబా పాద ధూళి కోసం జనం ఒక్కసారిగా ఎగబడడంతో భారీ తొక్కిసలాట చోటు చేసుంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 121కి చేరింది. కాగా.. ఈ విషాదం తర్వాత భోలే బాబా ఆచూకీ తెలియ రావట్లేదు.

ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారు. 'తొక్కిసటాల తర్వాత ఘటన జరిగిన క్యాంపస్‌లో భోలే బాబా కన్పించలేదు. ఆయన ఇక్కడ లేరు' అని డీఎస్పీ సునీల్‌కుమార్ వెల్లడిం చారు. ప్రస్తుతం ఆయన ఎక్కడున్నారన్నది ఇంకా తెలియ రాలేదు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సత్సంగ్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ముఖ్య సేవాదార్ దేవ్‌ప్రకాశ్ మధుకర్, ఇతర ఆర్గనైజర్ల పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. బాబా పేరును ఇందులో పేర్కొనలేదని పోలీసులు తెలిపారు.

**సత్సంగ్‌కు 2.5 లక్షల మంది..**

హత్రాస్ జిల్లా ఫుల్‌రయీ గ్రామంలోని ఓ ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక షెడ్లు వేసి ఈ సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 80 వేల మంది వరకు హాజరయ్యేందుకు పోలీసులు అనుమతినిచ్చారు. కానీ 2.5 లక్షల మందికిపైగా వచ్చినట్లు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈఘటనపై దర్యాప్తు నిమిత్తం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. మరోవైపు, హాథ్రస్ ఘటనపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. గతంలో జరిగిన తొక్కిసలాట ఘటనల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని, దీనిపై కఠిన మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషన్ అభ్యర్థించారు. అటు ఘటనపై సిబిఐ దర్యాప్తు చేపట్టాలని అలహాబాద్ హైకోర్టులో మరో వ్యాజ్యం దాఖలైంది.



# 17.42 గంటల్లో ఇంగ్లిష్ ఛానల్ ఈదిన భారతీయ మాతృమూర్తి

**న్యూఢిల్లీ, జులై 3:** ఇంగ్లిష్ ఛానల్‌ను ఈదిన మొదటి భారతీయ మాతృమూర్తిగా మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన తన్వీ చవాన్ దేవరె (33) రికార్డు సృష్టించారు. బ్రిటన్‌లోని డోవర్ నుంచి ఫ్రెంచ్ తీరం వరకు 42 కిలోమీటర్ల దూరాన్ని ఇద్దరు పిల్లల తల్లి అయిన తన్వీ 17.42 గంటల్లో చేరుకున్నారు. జూన్ 29 ఉదయం 8 గంటలకు ప్రారంభించి, మధ్యలో ఎలాంటి విశ్రాంతిలేకుండా లక్ష్యం పూర్తి చేశారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లను వేరుచేసే ఇంగ్లిష్ ఛానల్‌ను ఈదడం చాలా కష్టమైన ప్రక్రియ. ఇందుకోసం ప్రతిరోజు 8 నుండి 10 గంటల పాటు అభ్యాసం చేసినట్లు తన్వీ తెలిపారు. 16 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న చల్లటి నీటిలో ప్రయాణాన్ని మొదలుపెట్టినప్పుడు ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని వివరించారు.

# 132 సీట్ల బస్సు.. విమానం తరహాలో సౌకర్యాలు



## పైలట్ ప్రాజెక్టుపై నితిన్ గడ్కరీ!

**న్యూఢిల్లీ, జులై 3:** వ్యక్తిగత, ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కాలుష్యం రహిత మార్గాలను అన్వేషిస్తున్నామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కాలుష్యం అనేది దేశంలో అతిపెద్ద సమస్యగా మారిందని, ఈ నేపథ్యంలో వ్యక్తిగత, ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కాలుష్యరహిత మార్గాలను అన్వేషిస్తున్నామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ ఇటీవల నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. 132 సీట్లతో కూడిన బస్సులను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందుకోసం నాగ్‌పూర్‌లో పైలట్ ప్రాజెక్టు కొనసాగుతోందని చెప్పారు. 'కాలుష్యం ముప్పును ఎదుర్కొనేందుకు దిగుమతి ప్రత్యామ్నాయం, కాలుష్య రహితం ఇంధనం, స్వదేశీ పరిజ్ఞానం, తక్కువ ఖర్చు వంటి పరిష్కార మార్గాలు అవసరం. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాలు వచ్చాయి. వందల సంఖ్యలో ఇథనాల్ పంపులు ఏర్పాటు కానున్నాయి. రూ. 120 లీటరు పెట్రోల్‌కు ఖర్చుపెట్టే బదులు.. రూ.60తో ఇథనాల్ వాడొచ్చు. డీజిల్ బస్సు కి.మీ. ప్రయాణానికి రూ.115 ఖర్చు అవుతుంది. అదే ఎలక్ట్రిక్ ఏసీ బస్సుకు రూ.50 నుంచి రూ.60 అవుతుంది. దీంతో టికెట్ ధర 15 నుంచి 20 శాతం తగ్గుతుంది' అని నితిన్ గడ్కరీ వెల్లడించారు. 'చెక్ రిపబ్లిక్ వెళ్లినప్పుడు అక్కడ మూడు బస్సులు కలిపి ఒకే ట్రాలీ బస్సుగా ఉండటం చూశాను. ఇక్కడ కూడా టాటా సహకారంతో నాగ్‌పూర్‌లో ఓ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాం. మన ప్రాజెక్టులోనూ 132 మంది కూర్చునే విధంగా బస్సును రూపొందిస్తున్నాం. 40 కి.మీ. దూరంలో వెళ్లాక ఛార్జింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. కేవలం 40 సెకన్ల పాటు ఛార్జింగ్ చేస్తే మరో 40 కి.మీ. దూరం వెళ్లాక ఛార్జింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. కేవలం 40సెకన్ల పాటు చార్జింగ్ చేస్తే మరో 40 కి.మీ. వెళ్లొచ్చు. దీంతో కి.మీ. ఖర్చు రూ. 35 నుంచి రూ. 40 మాత్రమే అవుతుంది' అని కేంద్ర మంత్రి తెలిపారు.

సౌకర్యాలు : 'ఈ బస్సులో విమానంలోలా సీటింగ్,ఎసీ, సీటు ముందు ల్యాప్ టాప్ పెట్టుకొనే సౌలభ్యం ఉండాలని సూచించా. ఎయిర్ హోస్టెస్ మాదిరిగా పండ్లు, ప్యాక్ చేసిన ఆహారం, శీతల పానీయాలు అందించేందుకు 'బస్ హోస్టెస్' ఉంటారు. డీజిల్ బస్సుతో పోలిస్తే దీని నిర్వహణకు 30 శాతం ఖర్చు తగ్గుతుందని అంచనా వేస్తున్నాం. ఒకవేళ సోలార్ పవర్ వినియోగిస్తే ఈ ఖర్చు మరింత తగ్గుతుంది' అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఇలా దేశంలో కాలుష్యరహిత రవాణా సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు అనేకమార్గాలు అన్వేషిస్తున్నామని చెప్పారు.

# జికావైరస్‌పై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

## పుణేలో మరో రెండు కేసులు నమోదు

### గర్భిణులకే జికావైరస్ ముప్ప ఎక్కువ!




**ముంబయి, జులై 3:** మహారాష్ట్రనుంచే జికా వైరస్ కేసులు పెరుగుతుండటంతో కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్రాలను అలర్ట్‌చేసింది. ముఖ్యంగా గర్భిణీలపై ఎక్కువ శ్రద్ధచూపించాలని, జికావైరస్ పాజిటివ్ ఉన్న మహిళల గర్భంలో పిండం పెరుగుదలపైనా పరిశీలనచేయాలని సూచించింది. ఆసుపత్రుల్లో ఇందుకు సంబంధించిన ఆరోగ్య సౌకర్యాలు, అన్ని వనరులు కల్పించాలని, అంతేకాకుండా ఏడీస్ దోమలరహితప్రాంతాలుగా ఆసుపత్రులను తీర్చిదిద్దాలని ఆదేశించింది. అంతేకాకుండా నివాసిత ప్రాంతాల్లో దోమల నిర్మూలనకు ఎక్కువప్రాధాన్యత ఇవ్వాలని, నివాసితులను కూడా అప్రమత్తంచేయాలని సూచించింది. నివాసితప్రాంతాలు, ఉద్యోగులు పనిచేసే ప్రాంతాలు, నిర్మాణ ప్రాంతాలు, వైద్య కేంద్రాలు, పాఠశాలల్లోను దోమల నిర్మూలనకు ఎక్కువ కృషిచేయాలని సూచించింది.అదనంగా జికావైరస్ ఇపుడు పూణెప్రాంతంలో మరింతగా ప్రభలుతోంది. ఇప్పటికే నాలుగు కేసులు నమోదుకాగా పూణెలో మరో రెండు కేసులు నమోదయ్యాయి. ఎరండ్‌వాణెలో ఒక గర్భిణీకి సైతం ఈ వైరస్ సోకినట్లు తేలింది. ఒక వైద్యుని కుమార్తెకు మొట్టమొదటిగా ఈ కేసునమోదయింది. అదేప్రాంతంలో మరో రెండు కేసులు వెలుగులోకి వచ్చాయి. వైరస్ సోకిన కుటుంబాల నుంచి రక్తనమూనాలుసేకరించి పరీక్షలకు పంపించినట్లు తెలిపారు. పూణె మున్సిపల్ కార్పొరేషన్ వైద్య అధికారి డా.కల్పనాబలివంత్ మాట్లాడుతూ 25 నమూనాలుసేకరించామని, వీటిలో 12 వరకూ ఎరండ్‌వానేలోను, మరో ఏడు గర్భిణీలనుంచి సేకరించామని, వీటిలో కేవలం రెండు మాత్రమే పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు. అదనంగా మరో 13 నమూనాలను ముంధ్వానుంచి సేకరించామని, అయితే పాజిటివ్ రాలేదని ఆమె తెలిపారు. జికావైరస్ సోకిన గర్భిణీలకు ఎక్కువ సమస్యలుంటాయని, ముందుగా స్కానింగ్‌చేయించుకోవడం ఉత్తమమనిఅన్నారు. అలాగే పూణె మున్సిపల్ కార్పొరేషన్‌కూడా పౌరులను అప్రమత్తంచేసింది. పోలీస్ శాఖసైతం ఈ వైరస్‌కు సంబంధించి ప్రజలను అప్రమత్తంచేస్తూ నివాసిత ప్రాంతాలను పరిశుభ్రం చేసుకోవాలని హెచ్చరికలు జారీచేసింది.

# బీహార్‌లో కూలిపోయిన రెండు వంతెనలు

## పక్షంరోజుల్లోనే ఏడు వంతెనలు కూలినట్లుగా నివేదికలు



**పాట్నా,జులై 3:** బీహార్‌లో మరో రెండు వంతెనలు కూలిపోయాయి. ఈ వంతెనలను 35 ఏళ్లక్రితం కట్టినట్లుగా అధికారులు చెపుతున్నారు. ఒక వంతెనను 1998లోను, మరో వంతెనను 2004లోను నిర్మించారు. అప్పటినుంచి వీటికి ఎలాంటి మరమ్మతులు చేయలేదు. బీహార్‌లో ఇలా గడచిన 15 రోజుల్లోనే ఏడు వంతెనలు కూలినట్లుగా తెలుస్తోంది. బీహార్‌లోని సివాన్ జిల్లాలో ఈ రెండు వంతెనలు కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. అయితే ఎలాంటి ప్రాణహాని జరగలేదని తెలుస్తోంది.

జిల్లాలోని డియోరియా బ్లాక్‌తోపాటు మహరాజ్ గంజ్‌ను అనేక గ్రామాలను కూడా కలుపుతుంది. తాజాగా ఈ రెండు వంతెనలు కూలడంతో ట్రాఫిక్‌కు విపరీతంగా అంతరాయం ఏర్పడింది. ఓపక్క భారీ వర్షాలు కురుస్తుండటంతో ఈ వంతెనలు కూలి ప్రజలకు మరింత ఇక్కట్లను పెంచాయి. ఒక వంతెనను ఎంపి ప్రభునాథ్ సింగ్ నిధులు ఆరులక్షల రూపాయలతో నిర్మిస్తే మరో వంతెనను 2004లో అదే ఎంపి నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించారు. గడచిన రెండుమూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కూడా ఒక కారణం అయిందని చెపుతున్నారు. గండకి నదికి భారీ వర్షాల కారణంగా భారీ ఎత్తున వరదలు రావడంతో ఈ వంతెన కట్టడాలు కూలిపోయినట్లు చెపుతున్నారు. 11 రోజులక్రితమే సివాన్‌లో మరొక వంతెన కూలిపోయింది.

జూన్ 22వ తేదీ దరౌండా ప్రాంతంలో ఒక వంతెనలో కొంతభాగం కూలిపోయింది. మధుబని, అరారియా, తూర్పు చంపారన్; కిషన్‌గంజ్ ప్రాంతాల్లోకూడా ఇలాంటి సంఘటనలే నమోదయ్యాయి. బీహార్ ప్రభుత్వం ఈ సంఘటనలపై ఒక కమిటీని నియమించి ఎందుకు ఇలా జరుగుతున్నాయో విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి.

# రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సాంకేతిక సమస్యలను అధిగమించాలి

## అధికారులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశం



**విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి:**డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో రిజిస్ట్రేషన్‌శాఖ పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు ఈ స్టాంపింగ్ లేదా స్టాంపుల ద్వారా జరిగే రిజిస్ట్రేషన్ విధానం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మ్యుటేషన్ల విషయంలోనూ జాప్యం జరగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్స్ లేనందున, కనీసం వంద మందిని తాత్కాలిక పద్ధతిలో నియమించేందుకు ప్రభుత్వ అనుమతి కోరినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ అంశాలకు సంబంధించి లావాదేవీలు నిర్వహణకు సంబంధించి ప్రజలకు అవగాహన అవసరమన్నారు. ఈ విషయంలో వారికి అన్ని విషయాలను తెలియపర్చాలన్నారు. సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అనుసరించి ల్యాండ్ టైలింగ్ యాక్ట్‌ను పదవి బాధ్యతలు స్వీకరించిన రోజే రద్దు చేసారన్నారు. జగన్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన భూహక్కు పత్రాలను వెనక్కి తీసుకుని, రాజముద్రతో తిరిగి హక్కుదారులకు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో భూ పరిపాలనశాఖ ప్రధాన కమిషనర్ జి.సాయిప్రసాద్, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రామకృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీల్లోనూ రెడ్ల సామాజిక వర్గం

## రాష్ట్ర రెడ్డి సంఘం రాష్ట్రాధ్యక్షుడు గంగులకుంట నరేష్‌కుమార్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న నరేష్‌కుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి

**విజయవాడ, జూలై 3, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలోని అన్ని పార్టీల్లోనూ రెడ్ల సామాజిక వర్గం వారున్నారని, వారిని ఓటుబ్యాంకుగా మాత్రమే వాడుకుని, వారికి సంక్షేమం, అభివృద్ధి కోసం స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కృషి చేయలేదని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్రాద్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో 50 మంది రెడ్లు ఎమ్మెల్యేలుగా వుంటే, ఇప్పటి కూటమి ప్రభుత్వంలో 20 మంది రెడ్లు ఎమ్మెల్యే, ఎంపిలుగా ఎన్నికయ్యారన్నారు. కొత్త ప్రభుత్వమైన రెడ్డి కార్పొరేషన్‌కు అధిక నిధులు కేటాయించి రెడ్డియువతకు, మహిళలకు సబ్సిడి రుణాలు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రెడ్డి వ్యాపారులను, రైతులను, ఉద్యోగులను, అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ఇబ్బందులు పెడుతున్నారని వారికి ప్రజాప్రతినిథులు, పోలీసులు వంతపాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై రెడ్డి ప్రజా ప్రతినిథులు స్పందించాలన్నారు. ఇలాంటి వాటికి ప్రభుత్వం, పోలీసులు అడ్డుకట్ట వేయాలని, టిడిపి, జనసేన ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనకు కృషి చేయాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ, 108, ఫీజురీయింబర్స్‌మెంట్, వంటి పలు ప్రజాసంక్షేమ పథకాలు అమలుచేసి రాష్ట్ర ప్రజలందరి మనస్సులో నిలిచిపోయారని, అటువంటి నేత విగ్రహాలను ధ్వంసం చేయడం సరికాదని, ధ్వంసం చేసినవారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంఘం ఏ పార్టీకి అనుకూలం, ప్రతికూలం కాదు అని, రెడ్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి, ప్రజాప్రతినిథులు దృష్టికి తీసుకెళ్ళి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ సంఘం విస్తృత స్థాయి సమావేశం త్వరలో నిర్వహిస్తామన్నారు.

# బస్సులో దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

## రూ. 77.50 లక్షల స్వాధీనం



**నెల్లూరు క్రైం, జూలై 3, ప్రభాతవార్త** అన్నం పెడుతున్న సంస్థకే కన్నం పెట్టాలని ప్రయత్నించిన ఓ ప్రబుద్ధుడు తన స్నేహితులతో కలిసి దొంగతనం నాటకానికి తెరతీశాడు. పోలీసులు సరైన దిశలో దర్యాప్తు జరిపి కూపి లాగడంతో సంస్థ ఉద్యోగి నిర్వాకం బయటపడింది. సోమవారం కావలి మీ ఫోన్లో జాతీయ రహదారిపై బస్సులో జరిగిన దొంగతనం కేసులో నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా అదనపు ఎస్పీ సౌజన్య బుధవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె వెల్లడించిన సమాచారం మేరకు చెన్నైలోని ఒక కన్స్ట్రక్షన్ చింతకుంట చెన్నకేశవరెడ్డి స్టోర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. తమ కంపెనీకి సంబంధించిన రూ. 80 లక్షల నగదును ఈనెల 1వ తేది తమ సంస్థకు చెందిన మరో ఉద్యోగి చిత్తూరు జిల్లా పెద్దపంజంగి మండలానికి చెందిన లచ్చన్న గారి హరినాథ్ రెడ్డితో కలసి తీసుకొని, ప్రవేట్ ట్రావెల్స్ బస్సులో చెన్నై కు బయలు దేరారు. బస్సు కావలి మండలం, రుద్రకోట నమీవంలో గల ఒక డాబా వద్ద బస్సు అపగా, చెన్నకేశవరెడ్డి మూత్రం పోసుకునేందుకు బస్సు దిగారు. తిరిగి అతను బస్సు ఎక్కువగా తనను ఎవరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బస్సులోనికి వచ్చి మత్తు ఇచ్చి డబ్బులు ఉన్న బ్యాగులు ఎత్తుకుపోయినట్లు తెలిపారు. వెంటనే చెన్నకేశవరెడ్డి ఈ సంఘటనపై కావలి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. డబ్బుతో పాటు ప్రయాణిస్తున్న హరినాథ రెడ్డి ముందుగానే డబ్బు కొట్టేయాలని పక్క ప్లాన్‌తో విషయాన్ని తన స్నేహితులైన అన్నమయ్య జిల్లా గడ్డంపల్లి గ్రామానికి చెందిన లచ్చన్న గారి వినోద్ కుమార్, లచ్చన్న గారి రమేష్‌లకు సమాచారం ఇచ్చాడు. వీరిద్ద రూ సాధా రణ ప్రయాణికుల లాగనే బస్సు లో కూ ర్చొని బస్సు లో రాగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఖాదర్ భాషా ట్రావెల్ బస్సు వెనకనే కారులో ఫాలో అయ్యారు. కావలి వద్ద బస్సు ఆగిన తర్వాత నగదు బ్యాగులను తీసుకొని నిందితులిద్దరూ వెనుక వస్తున్న కెఏ 53 ఏబి బి 1694 నెంబర్ కారులో వెళ్ళిపోగా హరినాథ్ రెడ్డి తనకు మత్తు ముందును ఇచ్చి బలవంతంగా సొమ్మును ఎవరో తీసుకెళ్లిన్నట్లుగా నాటక మాడాడు. దర్యాప్తు అధికారులు వివిధ కోణాలలో బస్సును వెంబడిస్తున్న వారు డిటెయిల్స్ కనుక్కొని విచారణ చేయగా పైన పేర్కొన్న నలుగురు ముద్దాయిలు ఒక పథకం ప్రకారం ఈ నేరం చేసినట్లుగా వెల్లడైంది.

# వైఎస్సార్సీ పాలనలో దాదాపు రూ.3,480 కోట్ల బకాయిలు

**- 2023లో కట్టాల్సిన బకాయిలను 2024లో బటన్‌నొక్కి డబ్బులు ఇవ్వలేదు - తల్లుల ఖాతాల్లో డబ్బులు వేశామని మోసం - ఇపుడు ఫీజుల పేరుతో సిగ్గులేని రాతలు - మీడియా సమావేశంలో**

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్**



**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి 'కూటమి' ప్రభుత్వం అధికారం చేపట్టి 20 రోజులు కాకుండానే పిల్లలపై పిడుగు అంటూ వైకాపా నీలి మీడియాలో తప్పుడు రాతలు, అబద్ధపు ప్రచారాలు రాయటానికి సిగ్గుండాలని టిడిపి రాష్ట్రఅధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు. తప్పుడు రాతలు రాస్తుంటే వైఎస్సార్ నీలి మీడియా బుర్రలేకుండా అబద్ధపు రాతలను ప్రోత్సహిస్తున్నారా? అని ప్రశ్నించారు. బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నపుడు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యావతసతి బకాయిలు దాదాపు రూ,3,480 కోట్లు విద్యార్థులకు చెల్లించకుండా ఇబ్బంది పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లుల ఖాతాల్లో డబ్బులు వేశామని చెప్పిమోసం చేశారన్నారు. టిడిపి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కట్టలేదని తప్పుడు రాతలు రాస్తున్నారని ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వం వచ్చి సోమవారానికి 19 రోజులే అయ్యిందన్నారు. అపుడు వైకాపా నీలిమీడియా రోత రాతలు రాస్తోందని మండిపడ్డారు. ఒక్క ఛాన్స్ అంటూ జనాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేయటమే కాకుండా, ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఇపుడు ఇలా రాయటం సిగ్గుచేటన్నారు. వారి కథనాల ప్రకారం 2024 జూన్‌నాటికి రూ,3,480 కోట్లు విద్యార్థులు ఫీజులు కట్టాలని చెబుతోందని, మూడు నెలలకు ఒకసారి కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తానని వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఫీజులు కట్టకుండా వాయిదా వేసుకుంటూ వచ్చిందన్నారు. గత ఏడాది 2022 జూన్‌లో ప్రారంభమైన విద్యా సంవత్సరానికి కేవలం ఒక్క త్రైమాసికానికి మాత్రమే డబ్బులు రిలీజ్ చేసిందన్నారు. అదికూడా 2023 జూన్‌లో కట్టాల్సిన వాయిదాకు, 2024న మార్చి 1 పామర్రులో బటన్ నొక్కారన్నారు కానీ, డబ్బులు వేయలేదన్నారు. 2023 జూన్‌లో విద్యాసంవత్సరం ప్రారంభం అయితే, 2024 మార్చి వరకు ఒక్క రూపాయి కూడా ఎందుకు చెల్లించలేదో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఏడాదిపాటు బకాయిపెట్టి నేడు సిగ్గులేకుండా పిల్లలపై పిడుగు అంటూ రోత రాతలు రాస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి అప్పులు పెట్టి, ఇపుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వాన్ని 18 రోజుల్లోనే కట్టమనిచెప్పటం కంటే దారుణం ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. 9,64,066 మంది విద్యార్థులకు ఫీజులు కట్టకుండా జగన్‌రెడ్డి మోసం చేశారని అన్నారు. జగన్‌రెడ్డి ఫీజులు కట్టకపతే నానా అగచాట్లు పడి పిల్లలే ఫీజులు కట్టుకుని పరీక్షలు రాసుకున్నారని చెప్పారు. సర్టిఫికెట్లు తీసుకున్నారని, మేం ఇపుడు దానికి పరిష్కారం కోసం చూస్తుంటే... సిగ్గులేకుండా ఫీజులు కట్టలేదని వైకాపా నీలి మీడియాలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. 19 రోజుల్లోనే ఫీజులుకట్టాలని జగన్‌రెడ్డి, ఆయన తోక పేపర్ ఎలా అడుదుతారని నిలదీశారు. తల్లిదండ్రుల అకౌంట్‌లో డబ్బులు వేయకుండా మళ్లీ రోత రాతలు రాస్తున్నారని అన్నారు. చేయాల్సింది అంతా చేసి రాష్ట్రంపై, విద్యార్థులపై పిడుగులు వేసి వారిని ఇబ్బంది పెట్టారన్నారు. అందుకే దారుణంగా ఓడిపోయారన్నారు. మీ అస్మదీయ కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించుకుని పిల్లల ఫీజులు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. ఏడాదిపాటు విద్యావసతి రూ.1200 కోట్లు ఎందుకు వేయలేదన్నారు. మూడు సంవత్సరాల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు బాకీ పెట్టి పోయావ్ జగన్‌రెడ్డి? అంటూ నిలదీశారు.

# రాజధాని అమరావతి కలలు సాకారం చేస్తాం

## - రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ

**సచివాలయం,జూలై 3,ప్రభాతవార్త :** సాంకేతిక, ఆర్థిక, సామాజిక, పర్యాటక, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కలలు సాకారం చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. బుధవారం సచివాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల రాజధాని అభివృద్ధి పనులు వేగవంతం చేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి నాపై నమ్మకం ఉందని తిరిగి పురపాలక శాఖ అప్పగించారు. ఆస్ఫూర్తితో పూర్తిస్థాయిలో అభివృద్ధి సమీక్షలు నిర్వహించిన అనంతరం వేగంగా అమరావతిలో నిర్మాణాలు కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు. ఎన్ని ఆర్థిక పరమైన ఇబ్బందులు వున్నా రాష్ట ప్రజల ఆసక్తి, కలలుకన్న అమరావతికి నూతన హంగులతో పనులు వేగవంతం చేస్తామన్నారు. గత 5ఏళ్ళుగా అమరావతిలో జరిగిన విధ్వంసాని ధీటుగా అభివృద్ధి, పరిశ్రమలు ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వం సంస్థలు నిర్మాణం జరగనున్న నేపథ్యంలో దేశంలోని అందరూ అమరావతి వైపు చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మా ప్రభుత్వం ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దుతామని దీనికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి సహకారం అవసరం ఉందన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దార్శనికత దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఆ దిశగానే అధికారులు ముందుకు కొనసాగాలని ఆదేశించామన్నారు. ఇప్పటికే క్లీన్ అమరావతి ,గ్రీన్ అమరావతి నినాదంతో సీఆర్‌డిఏ సిబ్బంది పనులు కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు.



సియం చంద్రబాబునాయుడుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మహేష్‌చంద్రలడ్డా

# చంద్రబాబును కలిసిన ఐబి ఛీఫ్ లడ్డా

**విజయవాడ, జులై 3, ప్రభాతవార్త-ప్రతినిధి :** రాష్ట్ర ఇంటిలిజెన్స్ అధిపతిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌చంద్ర లడ్డా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడను కలిసారు. కేంద్రసర్వీసుల నుండి వచ్చిన ఆయన రాష్ట్ర ఇంటిలిజెన్స్ ఛీఫ్‌గా బుధవారం ఉదయం బాద్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# ఇస్రో ఆధ్వర్యంలో భారతీయ అంతరిక్ష్ హ్యాకథాన్

**శ్రీహరికోట (తడ), జూలై 3 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఎన్ఎస్‌పిడి-2024లో భాగంగా భారతీయ అంతరిక్ష్ హ్యాకథాన్ నిర్వహిస్తున్నట్లు తమ అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇందులో జియో స్పేసియల్ అప్లికేషన్లపై ప్రధాన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. భారతీయ యుజి, పిజి మరియు పిహెచ్‌డి విద్యార్థుల బృందాలు మూడు లేక నాలుగుమంది ప్రత్యేక వెబ్ పోర్టల్ ద్వారా పాల్గొనవచ్చని చెప్పారు. ఈ పోర్టల్‌ను గురువారం ఉదయం 10.30 గంటలకు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ప్రారంభిస్తున్నారని అధికారికంగా తెలిపారు. అంచలంచెలుగా ఈ భారతీయ అంతరిక్ష్ హ్యాక్‌థాన్ (బిఎహెచ్) కార్యక్రమాలు ఉంటాయని, ఉన్నత విద్య చదివే వారు, ఉత్సాహవంతులు ఇందులో చురుగ్గా పాల్గొనాలని కోరారు.

# టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసు

## - పోలీసుల అదుపులో వైఎస్సార్ కార్యకర్తలు

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** గడచిన ప్రభుత్వ పాలనలో టిడిపి కేంద్రకార్యాలయంపై జరిగిన దాడి కేసులో పోలీసుల ముమ్మర విచారణ చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించి బుధవారం పోలీసులు ఐదుగురు వైఎస్సార్సీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. నిందితులందరినీ మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. వీరిలో గుంటూరుకు చెందిన వెంకట్‌రెడ్డి, మస్తాన్‌వలి, దేవానందం, రాంబాబు, మొహిద్దీన్ ఉన్నారు. 2021 అక్టోబర్ 19న టిడిపి కేంద్ర కార్యాలయంపై రాడ్లు , కర్రలు, రాళ్లతో వైఎస్సార్సీ మూకలు దాడికి తెగబడ్డ సంగతి తెలిసిందే. కాగా ఈ కేసు విచారణలో భాగంగా పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి నిందితులకు సంబంధించిన వివరాలను సేకరించారు. విధ్వంసానికి పాల్పడిన వారిని సిసి కెమేరాల ద్వారా గుర్తించి, నిందితుల్లో గుంటూరుకు చెందిన వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలే అని నిర్ధారించారు.

కాగా పోలీసులు తమ కోసం గాలిస్తున్నారని తెలుసుకున్న నిందితులు కొన్నాళ్లు అజ్ఞాతంలో గడిపారు. అయితే పోలీసులు గుంటూరుకు చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వైఎస్సార్సీ నాయకులు, విద్యార్థి విభాగం నాయకలను మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్టు సమాచారం.

# మొక్కులు తీర్చుకునేందుకు అమరావతి రైతులు, ప్రజలు తిరుమలకు పయనం

## - జెండా ఊపి బస్సుయాత్రను ప్రారంభించిన తాడికొండ ఎమ్మెల్యే



జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్


**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ప్రాంత రైతులు తమ మొక్కులు చెల్లించేందుకు తిరుమల శ్రీవారి దర్శనానికి బయలు దేరారు. రాజధాని ఉద్యమం విజయం సాధించటం, అమరావతి రూపశిల్పి చంద్రబాబు సిఎంగా ఎన్నికకావటంతో తమ మొక్కులు చెల్లించుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు రైతులు, మహిళలు పెద్దఎత్తున బస్సుల్లో తిరుమలకు బయలుదేరారు. ఈ బస్సులను తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రపంచ స్థాయి గుర్తిపొందేలా రాష్ట్ర రాజధాని అమరావతిని రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ప్రజల సలహాలు, సూచనలతో అద్భుత ప్రజారాజధాని నిర్మాణం చేస్తామని ఆయన తెలిపారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైం, జూలై 3, ప్రభాతవార్త** గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో సుమారు 50 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం స్థానిక వేదయపాలెం నెల్లూరు రైల్వే స్టేషన్ల మధ్య జరిగింది. మృతుడు గోధుమ రంగు చొక్కా, బూడిద రంగ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసు తెలిపారు. ప్రమాదం గురించి తెలుసుకున్న జీఆర్పి ఎస్ఐ మాలకొండయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజారోగ్యం విషయంలో అలసత్వం సహించను : సిఎం చంద్రబాబు

## సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకున్న చర్యలపై ముఖ్యమంత్రి సమీక్ష



**విజయవాడ, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజారోగ్యం విషయంలో అలసత్వాన్ని ఎంత మాత్రం సహించనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. దోమలు నివారణ విషయంలోను, డయేరియా ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయంలోని సీఎం చంద్రబాబు తన సమావేశ ప్రాంగణంలో బుధవారం జరిగిన సమీక్షలో సీజన్ వ్యాధులు, దోమల నివారణ అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. సమావేశంలో నివారణకు తీసుకున్న చర్యలపై అధికారులు సీఎంకు వివరించారు. మలేరియా, డెంగ్యూ నివారణకు అమలు చేస్తున్నామని ఫీవర్ కేసులు ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నామని హైరిస్క్ కేసులపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని అధికారులు వివరించారు. డెంగ్యూ, చికెన్ గున్యాకు ర్యాపిడ్ టెస్ట్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉందని అన్నారు. ఈ సీజన్ లో ఇప్పటి వరకు రాష్ట్రంలో 60 డయేరియా కేసులు నమోదయ్యాయని. ప్రస్తుతం 6 గ్రామాల్లో 35 డయేరియా యాక్టివ్ కేసులు ఉన్నాయని అన్నారు. ఈ సీజన్‌లో 9 మంది డయేరియాతో చనిపోయారని వివరించారు. కలుషిత తాగునీరు వల్లే వీరంతా డయేరియా బారిన పడి చనిపోయారి అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామాలు పట్టణాల్లో కలుషిత తాగునీరు, పారిశుద్య లోపం దోమల నివారణకు చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాటిపై ఇప్పటికే తగు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందని సీఎం అభిప్రాయపడ్డారు. సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో సీజన్ వ్యాధుల భారిన పడే వారి సంఖ్య అధికంగా ఉంటుందని వారిపై వైద్య ఆరోగ్య శాఖ మరింత దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. అన్ని చోట్లా వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని కనీసం తాగునీటి పరీక్షలూ జరపడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామాల్లో వాటర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్ పనులు పక్కాగా జరిగేవని నేడు మళ్లీ నాటి బెస్ట్ ప్రాక్టీసెస్ పునరుద్ధరించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడితే మాత్రం ఉపేక్షించేది లేదని సీఎం హెచ్చరించారు. డెంగ్యూ వస్తే వైద్యానికి లక్షల్లో ఖర్చు అవ్వడంతో పాటు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వారి జీవితాలు తల్లకిందులు అవుతున్నాయని సీఎం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వాటర్ క్వాలిటీ చెకింగ్ ల్యాబ్ కు కేవలం రూ.14 లక్షలు చెల్లించకపోవడంతో సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. సీజన్ వ్యాధుల నివారణలో సమన్వయంతో పనిచేయాలని అప్పుడే ఫలితాలు వస్తాయన్నారు.

# పారిశ్రామికవాడల్లో సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : మంత్రి టి.జి.భరత్

## మంత్రి, ఎమ్మెల్యే సందర్శనతో పారిశ్రామికవేత్తల ఆనందోత్సాహం



మోహన్ స్పిన్‌టెక్స్‌లో అధికారులు, పారిశ్రామికవేత్తలతో మంత్రి భరత్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సమావేశం

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), జులై 3, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవాడల్లోని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి టి.జి.భరత్ అధికారులను ఆదేశించారు. కృష్ణాజిల్లా గన్నవరం నియోజక వర్గంలోని వీరపనేనిగూడెం, మల్లవల్లి గ్రామాల్లోని పారిశ్రామికవాడల్లో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లాకలెక్టర్ డి.కె.బాలాజీతో కలిసి బుధవారం ఉదయం మంత్రి పర్యటించారు. ఈసందర్భంగా పారిశ్రామికవాడల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మల్లవల్లిలోని వి.సి. న్యూట్రిఫుడ్స్, మోహన్ స్పిన్‌టెక్స్ పరిశ్రమలను సందర్శించారు. పరిశ్రమల్లోని వివిధ విబాగాలను పరిశీలించి ఇక్కడ తయారు అవుతున్న ఉత్పత్తుల వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం మోహన్ స్పిన్‌టెక్స్‌లో పారిశ్రామకివేత్తలు, ఏపిఏఐఐసి అధికారులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇక్కడ భూముల రేట్లు గణనీయంగా పెంచటంతో పరిశ్రమల ఏర్పాటు కాలేదన్నారు. ప్రస్తుతం ఇక్కడ భుముల ధరలు తగ్గించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈరెండు పారిశ్రామికవాడల్లోనూ విద్యుత్ సరఫరాలో అవాంతరాలు వస్తున్నాయని, అవాంతరాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అదేశించారు. ఇక్కడ నీటి సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్గత రహదారులు అబివృద్ధి చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్ సహకారంతో భూసేకరణ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. వెచ్చ వంశీకృష్ణ, అతని సోదరుడు చైతన్యలు విదేశాల్లో ఉద్యోగాలు వదలివేసి ఇక్కడ చాక్‌లెట్ పరిశ్రమ ఏర్పాటు చేసి వెయ్యిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించటం అభినందనీయమన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి పారిశ్రమలు పెద్దఎత్తున ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు ఒక బ్రాండ్ అని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తాము కూడా కష్టపడి పనిచేసి రాష్ట్రాభివృద్ధిలో బాగస్వాములు అవుతామన్నారు. విద్యావంతుడైన యర్లగడ్డ వెంకట్రావ్‌ను ఎమ్మెల్యేగా ఎన్నుకోవటం నియోజక వర్గ ప్రజలకు మేలు కలుగు తుందన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని మల్లవల్లి పారిశ్రామికవాడ రాష్ట్రంలోనే అతిపెద్దపారిశ్రామిక వాడగా తీర్చిదిద్దుతామన్నారు.

# రాష్ట్రంలో మూడు నెలల వ్యవధిలో 1.28లక్షల పేదల గృహాల నిర్మాణం పూర్తి: మంత్రి కొలుసు పార్థసారధి



**విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు నెలల వ్యవధిలో 1,28లక్షల పేదల గృహాలను నిర్మాణం పూర్తి చేస్తామని ఏపీ గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి ఏపీలోని అన్ని ప్రభుత్వ శాఖలు 100 రోజుల కార్యచరణతో పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యచరణలో భాగంగా తమ శాఖల పరిధిలో రూ.2,520 కోట్లుతో ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న 8.02 లక్షల గృహాలను వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా నిర్మాణ దశలో ఉన్న 6.08లక్షల గృహాల స్టేజ్ కన్వర్షన్ చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు., గృహ నిర్మాణాలు జరిగే లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించి విశాఖపట్టణం, విజయవాడ, నెల్లూరు, రాయలసీమల్లోని థర్మల్ స్టేషన్ల నుండి వచ్చే ఫ్లైయాష్ వినియోగించేందుకు చర్యలు తీసుకో నున్నట్లు మంత్రి పార్ధసారధి తెలిపారు. అంతకు ముందు ఆయన తన చాంబర్‌లో గృహనిర్మాణ శాఖపై సమీక్షను నిర్వహించిన మంత్రి 2015లో ప్రారంభమైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) గృహ నిర్మాణాల ప్రగతిని, రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్మాణాల వంద రోజుల ప్రణాళికఉంటుంది.

# ఎసిబి వలలో గోపాల్‌పేట తహసిల్దార్ శ్రీనివాసులు

**వనపర్తి ప్రతినిధి జులై 3 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం జింకల బీడు తాండాకు చెందిన మూడవ పాండు అనే వ్యక్తి దగ్గర బుధవారం సాయంత్రం రూ. 8వేలు లంచం తీసుకుంటూ తహసిల్దార్ ఎస్.శ్రీనివాసులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. మూడవ పాండు తన భార్య పేరున ఉన్న వ్యవసాయ పొలాన్ని నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ 8వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో తహసిల్దార్‌కు బాధితుడు లంచం ఇస్తుండగా ముందస్తు పథకం ప్రకారం వలపన్ని అధికారులు తహసిల్దార్ శ్రీనివాసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేశారు.


పట్టుబడ్డ తహసిల్దార్ శ్రీనివాసులు

# వైకుంఠపాళి ఆటలో పెద్దపాము కెసిఆర్

## ఎక్స్‌వేదికగా కాంగ్రెస్ సెటైర్లు

**హైదరాబాద్, జులై 3,ప్రభాతవార్త:** తెలంగాణలో ఇందులో మాత్రమే ఉంది అందులో లేదని కాకుండా అన్నింటిలో కెసిఆర్ అవినీతి పాకిందని కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' వేదికపై నుంచి విమర్శించింది. రాష్ట్రంలో పెద్దపాము కెసిఆర్ అని ఆయనను మించిన పాము మరొకటి లేదని ట్వీట్ చేసింది. ప్రజలు పెద్దపాము కెసిఆర్ అని గుర్తించడం వల్లే ఆయన కోరలు పీకి మూలకు కూసోబెట్టిండ్రు అని ట్విట్‌లో పేర్కొన్నారు. అలాంటి పెద్దపాము పాములు, తేళ్ళ గురించి మాట్లాడటం విచిత్రంగా ఉందని ఎద్దేవాచేస్తూ పోస్టు ఉంది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలోనే చెప్పిండు పొరపాటున కాంగ్రెస్‌వస్తే రైతుబంధుకు రాం రాం..కరెంటు కాటగలుస్తదని కైలాసం వైకుంఠ పాళి ఆటలో మళ్ళీ పెద్దపాము మిగినట్లైతదని మళ్ళా కథమొదటికిచ్చిందని అని కెసిఆర్ చెప్పిన మాటలకు స్పందనగా బుధవారం ఈ పోస్ట్ కాంగ్రెస్ చేసింది.


బుధవారం పోలీసు కమాండ్ కంట్రోల్ రూంలో పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులతో భేటీ అయిన కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో అదనపు సిపిలు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), సత్యనారాయణ (హెడ్ క్వార్టర్స్) తదితరులున్నారు

# వరుస పర్వదినాలతో పలు కమిటీ సభ్యులతో కొత్వాల్ భేటీ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో త్వరలో మొదలవున్న వరుస పండగలు, ఉత్సవాల నేపథ్యంలో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులతో బుధవారం భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ భేటీలో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చీఫ్ ప్యాట్రన్ హఫీజ్ ముజఫర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కిషన్ శర్మ సహా అన్ని జోన్లలో వుండే శాంతి సంఘాలు, వెల్ఫేర్ కమిటీల సభ్యులు, నాయకులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జంట నగరాలలో జరిగే అన్ని పండగలు, ఉత్సవాల్లో పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యుల పాత్ర కీలకంగా వుందని అన్నారు. అసాంఘీక శక్తుల ఆగడాలను నిరోధించడంలోనూ వీరి పాత్ర వుందని ఆయన అన్నారు. త్వరలో జంట నగరాలలో జరగనున్న బోనాల వేడుకలు ఆ తరువాత జరిగే గణేష్ ఉత్సవాల సహా ఇతర అన్ని పండగలు, వేడుకలు సాఫీగా సాగేందుకు పోలీసులు చేబట్టే ఏర్పాట్లకు పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులు తమ సమాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చీఫ్ ప్యాట్రన్ హఫీజ్ ముజఫర్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలో శాంతిని కాపాడడం తమ అ భిమతని, ఈ విషయంలో పోలీసులకు సహకరిస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కిషన్ శర్మలు మాట్లాడుతూ పోలీసులు చేబట్టే అన్ని ఏర్పాట్లకు తమ సహకారం వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్లు విక్రంసింగ్ మాన్ (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), సత్యనారాయణ (హెడ్ క్వార్టర్స్) సహా పలువురు డిసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


బుధవారం జరిగిన సాహితీ సప్తాహంలో ప్రసంగిస్తున్న సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి

# ఇనాక్ రచనలు మానవీయ కోణంలో ఆవిష్కృతం

## సాహితీ సప్తాహంలో డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి

**హైదరాబాద్, జులై 3 ప్రభాతవార్త:** ఆచార్య కొలకలూరి ఇనాక్ రచలన్నీ మానవీయ కోణంలో ఆవిష్కృతమై ఉంటాయని ప్రముఖ కవి, సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన మూడవ రోజు ఆచార్య ఇనాక్ కవిత్వంపై డాక్టర్ ఎనుగు నర్సింహారెడ్డి ప్రసంగించారు. తెలుగు జాతికి ఒక వరం, అక్షరస్వరం ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు. తెలంగాణ పోలీ సుహౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ సాహిత్యంలో అన్ని ప్రక్రియలలో రచనలు చేసిన గొప్పవ్యక్తి ఆచార్య ఇనాక్ అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంధ్రాచార్యులు ఆచార్య సూర్య ధనంజయ్ మాట్లాడుతూ తెలుగు సాహితీప్రక్రియలలో సాగు చేసి అద్భుతమైన పంటను పండించిన వ్యక్తి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు. ఆయన గొప్ప పండితుడు, కవివరేణ్యుల అని, ఆయన సాహిత్యంవిలక్షణంగా వైవిధ్యంగా ఉంటుందన్నారు. చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు డాక్టర్ ఎం.వి.సౌందరరాజన్ మాట్లాడుతూ ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన మునివాహనుడు నాటకం చరిత్ర సృష్టించిందన్నారు. ఈ నాటకంలో తాత్వికత, తర్కం, కళాసౌందర్యం తొణికిసలాడే ఎన్నో సంభాషణలు రాశారన్నారు. కార్యక్రమంలో తిరుమాణి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ప్రముఖ వీణా విద్వాంసురాలు సుష్మా నిర్వహించిన వీణా కచేరి అందరిని అలరించింది.

# చిన్నారిని బలిగొన్న కలం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** అప్పటి వరకు ఆడుతూ పాడుతూ చిరునవ్వులు విరజల్లిన చిన్నారి తల్లిదండ్రుల నిర్లక్ష్యం కడుపు శోకాన్ని మిగిల్చింది. చిన్నారి పాలిట కలం కత్తి అయ్యింది. కలం కారణంగా చిన్నారి మృత్యువాత పడిన సంఘటన భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో జరిగింది. వివరాలలోకి వెళితే పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకు చెందిన ఐదేళ్ల వయస్సున్న రియాన్షిక అనే చిన్నారి యూకేజీ చదువుతోంది. కాగా మంగళవారం స్వగృహంలో మంచంపై కూర్చొని రాసుకుంటుండగా ఉండగా హఠాత్తుగా కింద పడడంతో చేతిలో ఉన్న పెన్ను తలలో కుచ్చుకుంది. చిన్నారి బోరున విలపించడంతో గమనించిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు హుటాహుటిన స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు చేసి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తీసుకెళ్ళాలని సూచించారు. దీంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించడంతో ఆపరేషన్ చేసి తలకు కుచ్చుకున్న పెన్నును తొలగించి చికిత్స అందిస్తుండగా బుధవారం ఉదయం చిన్నారి రియాన్షిక మృతిచెందింది. చిన్నారి మృతితో సుభాష్‌నగర్ కాలనీలో విషాధ


రియాన్షిక(ఫైల్)



చాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి.

# 20కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం

## 14వేల నర్సరీల్లో 22 కోట్ల మొక్కలు సిద్ధం

## ఆశా ఫౌండేషన్ సేవలు మెచ్చుకున్న మంత్రులు

## వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు సురేఖ, పొంగులేటి

**సత్తుపల్లి, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 20కోట్లు మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని ఇందుకు రాష్ట్రంలో 14వేల నర్సరీల్లో 22కోట్లు మొక్కలు సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర అటవీశాఖ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలంలోని అటవీశాఖ ఆధ్వర్యంలో గొల్లగూడెంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం అటవీ, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రులు మొక్కలు నాటారు. ఇక్కడే అటవీశాఖ ఏర్పాటు చేసిన వివిధ రకాల అటవీ ఉత్పత్తుల స్టాల్స్ ను, ఫోటో ప్రదర్శనను మంత్రులు తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గంగా సత్తుపల్లి జెవిఆర్ డిగ్రీ కళాశాలకు వచ్చిన మంత్రులు వివిధ రకాల అటవీ మొక్కలను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఇద్దరు మంత్రులు మొక్కలు నాటారు. అనంతరం ఈ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వనమ హోత్సవంపై మంత్రులు వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అటవీదేవదా యశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరో గ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలని ఆమె అన్నారు. ప్రతి జిల్లాకు ఈ మొక్కలు పెంచే లక్ష్యం పెట్టడమే కాకుండా ప్రతిశాఖకు మొక్క లునాటే లక్ష్యం నిర్ణయించడం జరిగిందని మంత్రి సురేఖ అన్నారు. ఈ నియోజకవర్గంలో ఆశా ఫౌం డేషన్, స్వచ్ఛందసేవా సంస్థ ప్రజలకు సేవలం దిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ దంపతులను మంత్రి కొండా సురేఖ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర అటవీ పర్యావరణ సైన్స్ టెక్నాలజి ప్రిన్సి పల్ కార్యదర్శి అహ్మద్ నజీన్, రాష్ట్ర విద్యా మౌళిక సంస్థల చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి.బీమా నాయక్ ప్రసంగించిన వారిలోఉన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ సిద్దార్ధ విక్రమ్‌సింగ్, ఎఫ్ డివో మంజుల, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఇంచార్జి స్థానిక సంస్థల అదన పుకలెక్టర్ సన్యాసయ్య, జెడ్పి సిఈవో వినోద్, జిల్లా పం చాయితి అధికారి హరికిషన్, బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్‌పర్సన్ సృజనారాణి, ప్రకృతికవి జయరాజ్, కల్లూరి ఏసిపి రఘు, సిఐ, అధికారులు పాల్గొన్నారు.



బుధవారం గొల్లగూడెంలో మొక్కలు నాటుతున్న మంత్రులు పొంగులేట, సురేఖ

# పిసిపి అధ్యక్షుడిగా బిసిలకు అవకాశం కల్పించండి

## ఏఐసిపి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు జాజుల శ్రీనివాస్‌గౌడ్ లేఖ

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 60శాతం జనాభా కలిగిన బిసిలకు కాంగ్రెస్ పార్టీలో మొదటినుంచి తీరని అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్‌పార్టీలో ఒకే సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని కానీ కాంగ్రెస్ బడుగు బలహీనవర్గాల పార్టీగా గుర్తింపు పొందాలంటే బిసి సామాజిక వర్గానికి పిసిసి పదవి ఇవ్వాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేను కోరారు. ఈమేరకు బుధవారం పలుఅంశాలతో కూడిన లేఖను ఖర్గే కార్యాలయానికి పంపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సందర్భంలో ఓసి సామాజిక వర్గానికి చెందిన వారు ముఖ్యమంత్రిగా ఉంటే బిసిసామాజిక వర్గానికి సంబంధించిన వారికి పిసిసి అధ్యక్షులుగా అవకాశం కల్పి స్తుండటం ఆనవాయితీగా వస్తుందన్నారు. కావున ఈసారి సిఎంగా రేవంత్‌రెడ్డి ఉన్నందును బిసి వర్గానికి పిసిసి పదవి ఇవ్వాలన్నారు. కావున పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్ర పై దృష్టిసారించి బిసిలకు తగిన రాజకీయ అవకాశాలు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని జాజుల పేర్కొన్నారు.

# గంజాయి, ఎల్ఎస్‌డి అమ్ముతున్న ముగ్గురి అరెస్టు

## కొత్త తరహాలో నేరగాళ్ల ఆటకట్టించిన టి.నాబ్, ఉత్తర మండల పోలీసులు

**హైదరాబాద్, (అడ్డగుట్ట) జులై 3, ప్రభాతవార్త:** కాలేజి విద్యార్థులతో పాటు వ్యాపారులకు గంజాయి, ఎల్ఎస్‌డి వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలను అలవాటు చేస్తూ వారిని డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లను తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టినాబ్)తో పాటు ఉత్తర మండల పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఉత్తర మండల డిసిపి రష్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టేందుకు పోలీసులు కొత్త ఎత్తులు వేయసాగారు. ఇప్పటి వరకు డ్ర గ్స్ అమ్మేవారి గురించి సమాచారం సేకరించి వారిని అరెస్టు చేస్తుండగా తాజాగా డ్రగ్స్‌కు బానిసలుగా మారిన విద్యార్థుల సమాచారం సేకరించి, వారిద్వారా నేరగాళ్ల భరతం పట్టసాగారు. కొన్నిరోజుల క్రితం మాదాపూర్‌లో ఈ తరహాలో కొందరు స్మగ్లర్లు దొరికిపోగా తాజాగా ఉత్తర మండల పరిధిలోని కార్ఖానా పోలీసు స్టేషన్‌లో ము గ్గురు స్మగ్లర్లతో పాటు ఎనిమిది మంది గంజాయి వ్యసనపరులు పట్టుబడ్డారు. వాస్తవానికి గంజాయికి బానిసలుగా కొందరు విద్యార్థులు, నిరుద్యోగులు, చిరు వ్యాపారులు మారినట్లు టి.నాబ్ పోలీసులకు సమాచారం అందింది. దీనిపై పక్కా సమాచారం సేకరించిన ఆ విభాగం అధికారులు అనుమానంపై కొందరిని అదుపులోకి తీ సుకుని వారికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఎనిమిది మంది డ్రగ్స్‌కు బానిసలుగా మారినట్లు తేలింది. వ్యసనపరులుగా మారిన వారిలో బోయిన్‌పల్లికి చెందిన ని రుద్యోగి భరణీ కుమార్ (26), పద్మారావునగర్‌కు చెందిన వ్యాపారి రోషన్ సింగ్ (28), బంజారాహిల్స్‌కు చెందిన విద్యార్థి అర్జున్ చౌదరి (19), జుబ్లీహిల్స్‌కు చెందిన వ్యాపారి నిఖిల్ రెడ్డి (29), ఇదే ప్రాంత వ్యాపారి నివాసి సూర్యతేజ (29), రాయదుర్గం నివాసి సాయి చరణ్ రెడ్డి (29), మలక్‌పేట్‌కు చెందిన వ్యాపారి సాయి పృ థ్వీనాథ్ రెడ్డి (26) వున్నారు. వీరికి పరీక్షలు నిర్వహించగా మాదకద్రవ్యాలకు బానిసలుగా మారినట్లు తేలి ంది. వీరిని విచారించగా లంగర్‌హౌజ్‌కు చెందిన మహమ్మద్ అక్రం, కార్ఖానకు చెందిన ప్రణయ్, వెస్ట్ మారెడ్‌పల్లికి చెందిన రోహన్ విలిమమ్స్‌లు తమకు మాదకద్రవ్యాలు అమ్మినట్లు వారిద్వారానే తాము వ్యసనపరులుగా మారా మని చెప్పారు. గంజాయిలో కొత్త రకం ఓసియన్ గ్రౌన్ పేరిట గల సరుకును ఈ ముగ్గురు ఒక గ్రాము నాలుగు వేల రూపాయలకు, ఎల్ఎస్‌డి బ్లాట్ మూడు వేల రూ పాయలకు అమ్మేవారని వారు చెప్పారు. దీంతో టి.నాబ్ పోలీసులు, కార్ఖాన పోలీసుల సహకారంతో మహమ్మద్ అక్రం, ప్రణయ్, రోహన్ విలిమమ్స్‌లను బుధవారం అరెస్టు చేసి విచారించగా తమ నేరాన్ని అంగీకరించారు. వీరి వద్ద కొంతమేర గంజాయి పట్టుబడినా వీరు చాలా మంది విద్యార్థులతో పాటు ఇతరులను డ్రగ్స్‌కు బాని సలుగా మార్చినట్లు తేలింది. ఇందులో షాద్‌నగర్‌కు చెందిన సింబోయిసిస్ విద్యా సంస్థలో ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న 20 మంది విద్యార్థులు కూడా వున్నట్లు తేలిం ది. వీరిని పిలిపించి పరీక్షలు చేశాక, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి ఆనక నిబంధనల ప్రకారండి అడిక్షన్ కేంద్రానికి తరలించనున్నారు. కాగా బుధవారంపట్టుబడ్డ ఎనిమిది మందిని కూడా ఈ కేంద్రానికి తరలించనున్నారు. కాగా మాదకద్రవ్యాలపై సమాచారం వుంటే పోలీసులకు తెలపాలని డిసిపి రష్మీ పెరుమాళ్ కోరారు. ఈ సమావేశంలో టి.నాబ్ ఎస్పి సాయి చైతన్య పాల్గొన్నారు.


కాలేజి విద్యార్థులకు గంజాయి, ఎల్ఎస్‌డి అమ్ముతున్న నేరగాళ్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఉత్తర మండల డిసిపి రష్మీ పెరుమాళ్. చిత్రంలో టి.నాబ్ ఎస్పి సాయి చైతన్య తదితరులున్నారు

# రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జెన్కో ద్వారానే నిర్మించండి

## ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు పవర్ ఎంప్లాయిస్ జెఎసి వినతి

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జెన్కోచేతనే నిర్మించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరింది. ఈమేరకు బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలతో కూడిన వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల టిజిజెన్‌కోకి చెందిన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ను మూసేసి సుమారుగా 580 ఎకరాల స్థలాన్ని సింగరేణికి అప్పగించి సింగరేణిచేత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్నారని దీంతో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. కావున ప్రభుత్వం చేపట్టే నూతన ప్రాజెక్టలన్నింటిని వందశాతం ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి జెన్‌కో ద్వారానే నిర్మించాలన్నారు. అలాగే విద్యుత్ ఉద్యోగుల పెన్షన్ ట్రస్ట్‌కు సంబంధించి జెన్కోకు ఏపీ నుంచి 2478కోట్లు, ఏపీ ట్రాన్స్‌కో నెంచి తెలంగాణ ట్రాన్స్‌కోకు 914కోట్లు మొత్తం ఏపీ విద్యుత్ సంస్థలనుంచి తెలంగాణ విద్యుత్ సంస్థలకు 3342 కోట్లు రావాల్సి ఉందన్నారు. కావున ఈమొత్తాన్ని 6న జరగబోయే ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చిచే తెలంగాణ విద్యుత్ సంస్థలకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రత్నాకర్‌రావు, కోకన్వీనర్ బిసిరెడ్డి, వైస్ చైర్మన్ అనిల్‌కుమార్, సదానందం, నారాయణరెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


భట్టికి వినతిపత్రం ఇస్తున్న రత్నాకర్‌రావు, బిసిరెడ్డి, సదానందం తదితరులు

# త్వరలో ప్రభుత్వానికి రవాణా శాఖ అధికారుల నివేదిక

## ఆదాయ మార్గాల అన్వేషణపై పలు రాష్ట్రాల్లో పర్యటన

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు అధిక ఆదాయం వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాలు రవాణా శాఖలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం పలు రాష్ట్రాలలో పర్యటించింది. ముందుగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్రలో బృందాలు పర్యటించింది. రెండు రోజుల క్రితం తమిళనాడులో రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అధికారుల బృందం బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగి శ్రీనివాస్ ఉన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న విధానాలను రెండు రోజుల పాటు ఈ బృందం అధ్యయనం చేసింది. ఇందులో భాగంగా ఆ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ షణ్ముగ సుందరంతో భేటీ అయ్యారు. గత మూడేళ్ల నుంచి రెవెన్యూ, మెయింటెనెన్స్ ఆఫ్ సెల్ఫ్ లైఫ్ ఆఫ్ రికార్డ్ తదితర అంశాలపై తమిళనాడులో అమలవుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నట్లు డీటీసీ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే, మంగళవారం ఆ రాష్ట్రంలో ఆర్టీవో కార్యాలయాల నిర్వహణ, పనితీరును పరిశీలించింది. కాగా, తెలంగాణ అధికారుల బృందం అధ్యయనానికి వీలుగా తమిళనాడు జేటీసీ సురేశ్, ఆర్టీవో సంపత్ కుమార్, ఎంవీఐ కార్తీక్‌లను ఆ రాష్ట్ర రవాణా శాఖ నియమించింది. కాగా, అధ్యయనం చేసిన అంశాలను త్వరలోనే కమిషనర్‌కు నివేదిక రూపంలో సమర్పిస్తామని ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టండి


## డీఎంఈ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ధర్నా

**హైదరాబాద్, జులై3, ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన జీతాలు సక్రమంగా చెల్లించకుండా యాజమాన్యాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం కోఠిలోని వైద్య విద్య సంచాలకుల కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. జీవో నం. 60ని టెండర్ షెడ్యూల్‌లో పెట్టి దానిని అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మిక చట్టాలను అమలు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ కాంట్రాక్టర్ల కింద దాదాపు 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారనీ, 2022లో టెండర్ పిలిచిన సందర్భంగా వారికి జీవో నం.60 ప్రకారం జీతాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

అయితే, ఆ జీవో ప్రకారం కార్మికులకు రూ.13,600 జీతం చెల్లిం చాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా అతి తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏ ఆసుపత్రిలో కూడా జీవో నం. 60 ప్రకారం జీతాలు చెల్లిస్తున్నట్లు పొందుపరచి దానిని అమలు చేయకుండా రూ. 12 వేలు జీతం చెల్లించే విధంగా వేరొక సర్క్యులర్ తీసుకొచ్చి అది కూడా అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ లేబర్ చట్టం ప్రకారం నాలుగు పండుగ సెలవులు, నాలుగు జాతీయ సెలవులు, 16 ఆర్జిత సెలవులు కలిపి మొత్తం 23 సెలవులు ఇవ్వాల్సి ఉండగా, వాటిని సైతం ఇవ్వకుండా అన్యాయంగా వ్యవ హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కార్మికులకు రూ.3200 పీఎఫ్ జమ చేయాల్సి ఉండగా, కేవలం రూ.1500 మాత్రమే జమ చేస్తున్నారనీ, కార్మికులతో నిత్యం అనేక పనులు చేయించుకుంటున్న అధికారులు వారికి రావాల్సిన జీతం ఇప్పించడంలో పట్టించుకోవడం లేదంటూ డీఎంఈ, టీవీవీపీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

# చిన్నారి ప్రాణాలు బలిగొన్న బైక్ సరదా

**అడ్డగూడూరు,జులై3, ప్రభాతవార్త:** ఇంట్లో మారం చేస్తున్న కుమార్తెను సరదాగా బైక్ పైన తండ్రి బయటికి తీసుకెళ్లగా ఆ సరదా కాస్త చిన్నారి ప్రాణాలను బలిగొన్న సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే చిర్రగూడూరు గ్రామానికి చెందిన మొల్కపురి శివ ఉమారాణి దంపతులు అల్లారుముద్దుగా పెంచుతున్న తన కూతురు ఈశితను ఆమె తండ్రి బైక్ పైన్ సరదాకు అనంతారం గ్రామ బ్రిడ్జ్ పైకి తీసుకెళ్లాడు. అదే సమయంలో శివకు ఫోన్ రావడంతో శివ బైక్‌ను బ్రిడ్జిపైన పక్కకు ఆపి బైక్ పైనే కూర్చొని ఫోన్ మాట్లాడుతుండగా బైకుపై కూర్చున్న చిన్నారి బైక్ ఆటోమేటిక్ స్టార్ట్ బటన్ నొక్కింది. దీంతో ఒక్కసారిగా బైక్‌తో సహా తండ్రి శివ చిన్నారి ఈశిత బ్రిడ్జి కింద పడిపోయారు. దీంతో చిన్నారి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సూర్యాపేటకు తరలించగా మార్గమధ్యంలో మృతి చెందిందని తండ్రికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.



# పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీగా లోకేష్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై3:** తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీగా లోకేష్‌కుమార్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అప్పగించారు. అక్కడున్న సందీప్‌కుమార్ సుల్తానియా బదిలీ అయిన విషయం తెలిసిందే. కాగా, ప్రస్తుతం ఆయన రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయంలో అడిషనల్ సీఈవోగా లోకేష్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. ఈమేరకు బుధవారంనాడు సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భయపెట్టబోతున్న అప్సరా రాణి 'రాచరికం'

అప్సరా రాణి, విజయ్‌శంకర్, వరుణ్‌సందేశ్ ప్రధాన పాత్రల్లో గతంలో ఎన్నడూ చూడని కథతో 'రాచరికం' అనే మూవీ రాబోతోంది. ఈశ్వర్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాను చిల్‌బ్రోస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి సురేష్ లంకల పల్లి కథ,



కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయి. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా పర్ఫెక్ట్ అవుట్ పుట్ తీసుకొస్తున్నారు మేకర్స్. రీసెంట్‌గా రాచరికం మూవీ నుంచి హీరోయిన్ అప్సరా రాణి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేయగా ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చింది. కాళీమాత ఉగ్రరూపందాల్చితే, రక్తంతో ఒళ్లంతా తడిసిముద్దతై ఎలా ఉంటుందో.. ఈ పోస్టర్‌లో అప్సరా అలా కనిపించారు. ఈ పోస్టర్ చూస్తుంటే అప్సరా రాణికి అద్భుతమైన పాత్ర లభించినట్టుగా కనిపిస్తోంది. థ్రిల్లింగ్ కాన్సెప్ట్, డిఫరెంట్ కంటెంట్, సగటు ప్రేక్షకుడిని కట్టిపడేసే సన్నివేశాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు సారథి స్టూడియోస్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. చివరిదశలో పనుల్లో ఉన్న ఈ సినిమాపై అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈచిత్రంలో హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయరామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మహబూబ్ భాష, రూపేష్ మర్రాపు, ప్రాచీ థాకర్, లత, ఈశ్వర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ సందేశ్ రోల్ మాస్ ఆడియన్స్‌కి పూనకాలు తెప్పిస్తుందట. ఈ మూవీకి వెంగి సంగీతాన్ని అందించగా.. ఆర్య సాయికృష్ణ కెమెరామెన్‌గా పని చేశారు. రామ్ ప్రసాద్ మాటలు అందించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా చాణక్య, ఎడిటర్‌గా జేపీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అతి తర్వలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.

# 'పేక మేడలు' నుంచి ఆడ పిల్ల సాంగ్

'నా పేరు శివ', 'అంధగారం' తదితర హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్‌ను 'పేక మేడలు'తో హీరోగా పరిచయం చేస్తూ అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమా పేక మేడలు. ఎవరికి చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని



ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ఫస్ట్ సాంగ్‌కు అనూహ్య స్పందన లభించింది. రీసెంట్‌గా హీరో వినోద్ కిషన్ చేసిన వినూత్న ప్రమోషనల్ విడియో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమాలోని రెండవ సింగిల్ ఆడపిల్ల సాంగ్ విడులైంది. 'ఆనందం అత్తకు స్వాహా మనశాంతి మామకు స్వాహా ఆడదాని జన్మంతా స్వాహా' అంటూ సాగే ఈ సాంగ్ సింగర్ సాకే రాజశేఖర్ గారు పాడగా లిరిక్స్ రాసింది భార్గవ కార్తీక్. స్మరణ్‌సాయి అందించిన మ్యూజిక్ చాలా ఎట్రాక్టివ్‌గా కొత్తగా ఉంది. ఈపాట అద్యంతం కొత్తగా, వైవిధ్యంగా చిత్రీకరించినట్లుగా తెలుస్తోంది. ఒకమంచి కాన్సెప్ట్, కంటెంట్ ఉన్న స్టోరీగా ఈ సినిమా కచ్చితంగా మంచి విజయం సాధిస్తుంది. ఈ సినిమా జులై 19న విడుదల చేస్తున్నట్లు తెలిపారు మూవీ టీం. నటీనటులు: వినోద్ కిషన్, అనూష కృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్ యోగిరాజ్, అనూష నూతల, గణేష్ తిప్పరాజు, నరేన్ యాదవ్. నిర్మాణం: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్, నిర్మాత: రాకేష్ వర్రే, రచయిత, దర్శకుడు: నీలగిరి మామిళ్ల, డిఒపి: హరిచరణ్ కె., ఎడిటర్: సృజన అడుసుమిల్లి, హంజా అలీ, సంగీత దర్శకుడు: స్మరణ్ సాయి, లైన్ ప్రొడ్యూసర్: అనూషా బోరా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:కేతన్ కుమార్, పిఆర్ఒ: మధు విఆర్.




# 'మహారాజ' బ్లాక్ బస్టర్ హిట్

వర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి కెరీర్‌లో 50వ చిత్రంగా తెరకెక్కిన 'మహారాజ' బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. పూర్తి క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా వచ్చిన 'మహారాజ' చిత్రాన్ని దర్శకుడు నిథిలన్ సామినాథన్ డైరెక్ట్ చేశారు. ఈ సినిమాలో విజయ్ సేతుపతి యాక్టింగ్‌తో పాటు స్క్రీన్‌ప్లేకు మంచి మార్కులు పడ్డాయి.



ఈ సినిమాను దర్శకుడు నిథిలన్ సామినాథన్ మలిచిన తీరును ప్రేక్షకులు ఫిదా అయ్యారు. దీంతో ఈ సినిమా సాలిడ్ వసూళ్లతో మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా తరువాత నిథిలన్ తన నెక్స్ట్ ప్రాజెక్టును రెడీ చేసే పనిలో పడ్డారట. ఇప్పటికే తన నెక్స్ట్ మూవీకి సంబంధించి ఓ స్టోరీలైన్‌ను స్టార్ హీరోయిన్ నయనతారకు వినిపించాడట ఈ డైరెక్టర్. లెడీ ఓరియెంటెడ్ సినిమా కావడం, స్టోరీలైన్ కూడా సూపర్‌గా ఉండటంతో నయనతార ఈ సినిమాకు ఒకే చెప్పిందట. దీంతో ఈ సినిమా స్క్రిప్టును పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నాడట ఈ డైరెక్టర్. ఇక నయనతార త్వరలోనే ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాలో నటించనుందనే టాక్ సినీ వర్గాలోలన జోరుగా వినిపిస్తోంది. మరి ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఎప్పుడు వస్తుందో చూడాలి.

# 'తిరగబడర సామీ' ట్రైలర్ లాంచ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ సింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ట్రైలర్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్‌టైన్మెంట్ హైలెట్‌గా నిలిచాయి. రాజ్‌తరుణ్ యాక్షన్ మునుపెన్నడూ కనిపించని యాక్షన్ అవతార్‌లో అదరగొట్టారు. తన ప్రజెన్స్, పెర్ఫార్మెన్స్ హైలీ ఎనర్జిటిక్‌గా వుంది. హీరోయిన్ మాల్విమల్హోత్రా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా డిజైన్ చేశారు. మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే క్యారెక్టర్స్ కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా



వున్నాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో తరుణ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి అందరం ప్రాణం పెట్టి చేశాం. మా అందరికంటే ఎక్కువ కష్టపడింది డీవోపీ జవహర్ రెడ్డి. ఆయన లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది కాదు. ఈ సినిమాలో నన్ను పార్ట్ చేసిన నిర్మాత శివగారికి థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ, ఎమోషనల్‌గా వుంది. 2004 ఇదే రోజున యజ్ఞం విడుదలై నా జీవితాన్ని మలుపు తిప్పింది. అదే రోజున ఈ ట్రైలర్ రిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. మాల్వి మల్హోత్రా మాట్లాడుతూ, ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. ఇది చాలా బ్యూటీఫుల్ కథ. ఇందులో చాలా మంచి పాత్ర చేశాను. ఇందులో బాలకృష్ణ ఫ్యాన్‌గా కనిపిస్తా. ఈ సినిమాతో తెలుగులో పరిచయం కావడం ఆనందంగా వుంది అన్నారు. నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ, ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు. రవికుమార్‌చౌదరి కథ చెప్పిన వెంటనే చాలా నచ్చింది. రాజ్‌తరుణ్ బావుంటుందని వారు ఒప్పుకోగానే సినిమా స్టార్ట్ చేశాం. జెబి అద్భుతంగా నేపథ్య సంగీతం చేశారు. జవహర్‌రెడ్డి చాలా మంచి విజువల్స్ ఇచ్చారు. నేను ప్రతి సినిమాలో కొత్తవారిని పరిచయం చేస్తుంటాను. మాల్వి ఈ సినిమాతో తెలుగు తెరకి ఎంట్రీ అవుతున్నారు. ఈ పాత్రని చాలా చక్కగా చేశారు. మంచి సినిమా ప్రేక్షకులకు అందివ్వాలని టీం అంతా సమిష్టి కృషితో పనిచేశాం. రాజ్‌తరుణ్ యాక్షన్‌పాత్రలో చాలా కొత్తగా కనిపిస్తారు. సైలెంట్‌గా మొదలై వైలెంట్ ముగింపు వుంటుంది. ఈ నెలలోను సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అన్నారు.

# ఫిబ్రవరి 14న 'లైలా'

ఇది నిజంగా సర్‌ప్రైజింగ్, డేరింగ్ స్టెప్. ఈ జనరేషన్ హీరోలెవరూ లేడీ క్యారెక్టర్ చేయడానికి సాహసం చేయరు. అయితే, డిఫరెంట్ జానర్‌ల చిత్రాలను చేస్తున్న మాస్ విశ్వక్సేన్, షైన్ స్క్రీన్స్ సాహు గారపాటి నిర్మిస్తున్న తన లేటెస్ట్ మూవీ 'లైలా'లో మ్యాన్ అండ్ విమన్ కనిపించనున్నారు. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకుడు. విశ్వక్సేన్‌ను లైలాగా మునుపెన్నడూ లేని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయడానికి పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. బ్రేవ్ అండ్ టఫ్ క్యారెక్టర్‌ని అంగీకరించడం మెంటల్‌గా ఫిజికల్‌గా ఛాలెంజ్‌తో కూడుకున్నది. మేకర్స్ లైలా ఐలుక్‌ని రిలీజ్ చేశారు. విశ్వక్‌సేన్ లైలాగా ఛార్మింగ్ లుక్‌తో అదరగొట్టారు. విశ్వక్సేన్‌కి ఇది బ్యూటీఫుల్ మేక్‌ఓవర్. అతను పర్ఫెక్ట్‌గా విమన్‌లా కనిపించిన లుక్ అద్భుతంగా ఉంది. ఫిమేల్ గెటప్‌లా మరే యాక్టర్ కనిపించి ఉండరనడంలో సందేహం లేదు. ఆ పాత్రకు ఆయన ఎంత అద్భుతంగా సూట్ అయ్యాడో ఆ కళ్లను చూస్తేనే అర్థమవుతుంది. లైలాగా విశ్వక్సేన్ కంప్లీట్ ఫేస్‌ని చూసేందుకు ఎక్స్‌యిమెంట్ మరింతగా పెంచింది. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ముహుర్తపు సన్నివేశానికి దర్శకుడు కె.రాఘవేంద్రరావు క్లాప్ ఇవ్వగా హరీష్ శంకర్ కెమెరా స్విచాన్ చేశారు. స్క్రిప్ట్‌ను నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, జెమినీ కిరణ్ మేకర్స్ హ్యాండోవర్ చేశారు. హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందనున్న ఈ సినిమాతో ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. లైలా సినిమా కోసం టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రిచర్డ్ ప్రసాద్ డీవీపీ కాగా, వాసుదేవ మూర్తి రైటర్. తనిష్క్ బాగ్చి, జిబ్రాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, అన్వర్ అలీ ఎడిటర్. బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్. 'లైలా' మూవీ ఫిబ్రవరి14న వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. తారాగణం: విశ్వక్‌సేన్, ఆకాంక్షశర్మ. బ్యానర్: షైన్ స్క్రీన్స్ నిర్మాత: సాహు గారపాటి, దర్శకత్వం: రామ్‌నారాయణ్ రైటర్: వాసుదేవమూర్తి, సంగీతం: తనిష్క్‌బాగ్చి, జిబ్రాన్, సినిమాటోగ్రాఫర్: రిచర్డ్‌ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మకడలి ఎడిటర్: అన్వర్‌అలీ.



# 'చిట్టి పొట్టి' గ్లిమ్స్‌కు అనూహ్య స్పందన!

భాస్కర్ గ్రూప్ ఆఫ్ మీడియా బ్యానర్‌పై భాస్కర్ యాదవ్ దాసరి దర్వకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం చిట్టి పొట్టి. రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

అన్నా చెల్లెలి అనుబంధంతో నడిచే ఈ సినిమాలో భావోద్వేగాలు, తెలుగుదనం అనురాగాలు, అప్యాయతలు ఉంటాయి. మూడు తరాలలో చెల్లెలుగా, మేనత్తలుగా, బామ్మగా .. ఒక ఆడబిడ్డకి పుట్టింటి పైన ఉన్న ప్రేమ, మమకారంను తెలిపే చిత్రం. ప్రతి ఇంట్లో ఉండే ఆడపిల్ల విలువ తెలియజేసే సినిమా ఇది. చిట్టి పొట్టి టైటిల్, మోషన్ పోస్టర్‌కు చక్కటి ఆదరణ లభించింది. అలాగే ఇటీవల విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. సోషల్ మీడియాలో గ్లిమ్స్‌లోని డైలాగ్స్ వైరల్ అవ్వడం విశేషం. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని దర్శక నిర్మాత భాస్కర్ యాదవ్ దాసరి తెలిపారు.

నటీనటులు: రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి, కాంతమ్మ, ఆచారి, హర్ష, సతీష్, రామకృష్ణ, సరళ.

సాంకేతిక నిపుణులు: కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: నిర్మాత: భాస్కర్ యాదవ్ దాసరి. సంగీతం: శ్రీవెంకట్ ఎడిటర్: బాలకృష్ణ బోయ కెమెరా: మల్హర్భట్ జోషి పిఆర్ఒ: లక్ష్మినివాస్ తదితరులు.



# ఆగస్టు 2న 'ఆపరేషన్ రావణ్'

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరణ్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్'. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'ఆపరేషన్ రావణ్' సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వారు వెల్లడించారు.



'ఆపరేషన్ రావణ్' రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌పై ఓ సైకో స్టోరీ అనే క్యాప్షన్ పెట్టారు. యాక్షన్ సీక్వెన్సులోని హీరో రక్షిత్ అట్లూరి స్టిల్‌తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఆపరేషన్ రావణ్ సినిమాలో రాధికా శరత్ కుమార్, చరణ్ రాజ్, తమిళ నటుడు విద్యాసాగర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజయంపై మూవీ టీమ్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. నటీనటులు: రక్షిత్ అట్లూరి, సంగీర్తన విపిన్, రాధికా శరత్ కుమార్, చరణ్ రాజ్, కాంచి, రాకెట్‌రాఘవ, రఘు కుంచె, కెఎ పాల్ రాము, విద్యా సాగర్, టివి5 మూర్తి, కార్తీక్ తదితరులు. సంగీతం: శరవణ వాసుదేవన్, డైలాగ్స్, లక్ష్మీలోహిత్‌పూజారి, ఎడిటర్: సత్య గిద్దుటూరి, ఆర్ట్:నాని.టి, ఫైట్స్: స్టంట్ జాషువా, కొరియోగ్రఫీ: జేడి, ఛాయాగ్రహణం: నాని చమిడిశెట్టి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రీపాల్ చొళ్లేటి, పిఆర్ఒ:జెఎస్‌కె మీడియా, నిర్మాత: ధ్యాన్ అట్లూరి, రచన-దర్శకత్వం: వెంకట సత్య.

# 'కుబేర ఫస్ట్ లుక్ విడుదల

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ సోషల్ డ్రామా 'కుబేర' మోస్ట్ ఎవెయిటింగ్ పాన్ ఇండియన్ చిత్రాలలో ఒకటి. ఈ చిత్రం నుంచి రష్మిక మందన్న అఫీషియల్ ఫస్ట్‌లుక్ గ్లింప్‌సన ఇంటర్నెట్‌లో సంచలనం క్రియేట్ చేస్తూ మాగ్నం ఓపస్ కోసం ఎక్స్‌యిట్మెంట్‌ని మరింతగా పెంచింది. అఫీషియల్ లుక్‌ని 5 జులై 2024న లాంచ్ చేస్తుండగా, మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో రష్మిక క్యారెక్టర్ పింక్ కలర్ సూట్ ధరించి, ఆమె వెనక సూట్‌కేస్‌ని లాగుతున్నట్లు ప్రెజెంట్ చేసింది. కొత్త పోస్టర్‌ని విడుదల చేయడంతో పూర్తి లుక్‌ని చూడాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే కుబేర నుంచి విడుదలైన సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని ఫస్ట్ లుక్‌లు దేశవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనలు అందుకున్నాయి. శేఖర్‌కమ్ముల కుబేరలో ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని, రష్మి మందన్న, జిమ్ సర్భ్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమి గోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'శేఖర్ కమ్ముల కుబేర' పాన్ ఇండియా మల్టీ లాంగ్వేజ్ ఫిల్మ్ తమిళం, తెలుగులో ఏకకాలంలో షూటింగ్



# డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపు పొందిన ఏకైక మైక్రోస్కోపిస్ట్..

**ప్రభుత్వ ఉద్యోగం వస్తే.. కుటుంబాన్ని చక్కగా పోషించుకోవచ్చు అన్నది ఆమె కల. అలాగని కొలువు వచ్చింది చాల్లే అని ఆగిపోలేదు. వృత్తికి వందశాతం అంకితం అయ్యారు. కాబట్టే గిరిజనులకు 'మలేరియా అమ్మ' కాగలిగారు. తాజాగా అదే కృషితో దక్షిణ భారతదేశం నుంచి డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపు పొందిన ఏకైక మైక్రోస్కోపిస్ట్‌గా నిలిచారు.. ఎం.వి.లక్ష్మీసుభద్ర గుర్చి తెలుసుకుందాం..**



మా స్వస్థలం శ్రీకాకుళం. నాన్న మంగు వెంకట రంగనాథం ఉద్యోగి, అమ్మ వెంకట ఝాన్సీ పదోతరగతి పూర్తయ్యిందో లేదో పెళ్లైంది. కానీ మావారు జనార్ధనరావు ప్రోత్సాహంతో తిరిగి చదువుకున్నా. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌సి (మైక్రోబయాలజీ) పూర్తిచేశా. ఆపై ఓ ప్రైవేటు స్కూల్లో వైస్‌ప్రిన్సిపల్‌గా చేస్తూ ల్యాబ్‌నీ నిర్వహించేదాన్ని. అవి చేస్తూనే ప్రభుత్వ కొలువుకి ప్రయత్నించి, సాధించా. పాడేరులో పోస్టింగ్. అక్కడంతా గిరిజనులే. కొవిడ్‌కి ముందు అక్కడ ప్రధాన సమస్య మలేరియానే. జ్వరం తగ్గట్లేదు అనిపించగానే నా వద్దకు వచ్చేవారు. రాత్రుళ్లూ ఇంటి తలుపు కొట్టేవారు. వాళ్లకోసం ప్రత్యేకంగా ర్యాపిడ్ కిట్లతోపాటు కొన్ని అత్యవసర మందులూ ఇంట్లో ఉంచేదాన్ని. పరిస్థితి విషమించి ఎవరైనా కోమాలోకి వెళితే డాక్టర్లే కబురు పంపేవారు. అర్ధరాత్రి జోరు వర్షంలో టార్చ్‌లైట్ వెలుగులో వెళ్లిపరీక్షలు చేసిన రోజులున్నాయి. అందుకే అక్కడివారంతా నన్ను 'మలేరియా అమ్మ' అని పిలిచేవారు. అలా ఎనిమిదేళ్లు పనిచేశా. ఐటిడిఏ ఉత్తమ ఉద్యోగిగా అవార్డునీ అందుకున్నా. తరవాత వైజాగ్ డిఎంఓ ఆఫీసుకి బదిలీ అయ్యా. అక్కడ జిల్లాస్థాయిలో కొత్తవారికి శిక్షణ, అనుభవం ఉన్నవారికి రీఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌లు నిర్వహించేదాన్ని. అక్కడా మెరిట్ అవార్డులొచ్చాయి. ఈ సేవలకు గుర్తుగా సెంట్రల్ మలేరియా ల్యాబొరేటరీలో రాష్ట్రస్థాయి శిక్షకురాలిగా, క్రాస్‌చెకర్‌గా డిప్యుటేషన్‌పై తీసుకొచ్చారు. మొత్తంగా 'మైక్రోస్కోపిస్ట్'గా 20 ఏళ్ల ప్రయాణం నాది.

**డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపెలా? ....** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ).. 'ఎక్స్‌టర్నల్ కాంపిటెన్స్ అసెస్‌మెంట్ ఆన్ మలేరియా మైక్రోస్కోపీ' అనే పరీక్ష నిర్వహిస్తుంది. మలేరియా మైక్రోస్కోపీలో ప్రపంచంలోనే అత్యున్నత పరీక్ష ఇది. దానిలో 90శాతంపైగా మార్కులు సాధించినవారికి లెవెల్-1 సర్టిఫికేషన్ ఇస్తుంది. దక్షిణాదిన దాన్ని సాధించిన తొలి వ్యక్తిని నేను. ఇదేమిటంటే.. మనదేశంలో సెరిబ్రల్ మలేరియా, కాలేయంపై దాడిచేసే వైవాక్స్ అనే రెండు రకాల పరాన్నజీవులు ఉంటాయి. ఇవి సోకితే పరీక్షల్లో తేలికగా గుర్తించొచ్చు. ఇప్పుడు ప్రపంచమే కుగ్రామమైంది. మనదేశంలోలాగే వేరే దేశాల్లో ఇతర పరాన్నజీవులు ఉంటాయి. విదేశీయుల ద్వారా మనదేశానికి వచ్చి, సోకితే కనుక్కోవడం కష్టం. ఒక్కోసారి వ్యక్తుల మరణానికీ దారితీయొచ్చు. అవి కనిపెట్టే నిపుణులను తయారుచేసేలా ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూహెచ్‌ఓ ఈ పరీక్షను తీసుకొచ్చింది. దేశంలో 20 మంది పాల్గొంటే ముగ్గురం ఎంపికయ్యాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అయిదు రకాల మలేరియా పరాన్నజీవులను గుర్తించడమే కాదు. నిర్ణీత రక్తపరిమాణంలో వాటి సంఖ్యనీ కచ్చితంగా చెప్పాలి. నిజానికి మన దగ్గర తక్కువ, మధ్యస్థం, ఎక్కువ అని చెబితే సరిపోతుంది. కానీ ఇక్కడ కచ్చితమైన సంఖ్యనీ చెప్పాలి. సమయపరిమితి అయిదు నిమిషాలే! ఇంత కష్టమైనది కాబట్టే.. ప్రపంచవ్యాప్తంగా లెవెల్-1 వాళ్లు 300 మందికిపైగా మాత్రమే ఉన్నారు. వాళ్లందరినీ అంతర్జాతీయ కోర్ గ్రూప్ (ఐసిజి)లో భాగంగా చేస్తారు. కొత్త పరాన్నజీవి వచ్చినట్లు అనుమానం వస్తే మాలాంటివారిని ఆ పరిశోధనలో భాగం చేస్తారు. ఈ సర్టిఫికేషన్‌తో దేశవ్యాప్తంగా శిక్షణనీ ఇవ్వొచ్చు.



**.ఇది ఊరటే..** మొదట్నుంచీ నాది సవాళ్లను స్వీకరించే తత్వం. పెళ్లయ్యాక చదువు కష్టమన్నారు. కొనసాగించి చూపించా. ప్రభుత్వ కొలువు అసాధ్యమంటే అదీ సాధించా. ఏజెన్సీలో కొలువా అని హేళనచేస్తే గుర్తింపు సాధించా. కానీ రెండేళ్ల క్రితం చేతికొచ్చిన కొడుకు గుండెపోటుతో కళ్లముందే కుప్పకూలిపోయాడు. అది తట్టుకోలేక డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. తిరిగి నన్ను బయటపడేసింది పనే. కానీ మా డిపిహెచ్ అధికారిణి పద్మావతి. మరో ఆఫీసర్ సుబ్రహ్మణ్యేశ్వరి నాపై నమ్మకం ఉంచి, ప్రభుత్వ స్పాన్సర్‌షిప్‌తో నన్నీ పరీక్షకు పంపారు. వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయలేదు. అది సంతోషాన్నిస్తోంది. గ్రౌండ్‌లెవల్ వాళ్లకి ఉత్తమ శిక్షణివ్వాలి. మరికొందరినైనా లెవెల్-1 స్థాయికి తీసుకెళ్లాలి. ప్రపంచంలో రెండే దేశాల్లో మలేరియా లేదు. వాటి సరసన ఎపిని నిలబెట్టాలన్నది నా ముందున్న లక్ష్యాలు.

# గ్రామాల్లో చిరుధాన్య విప్లవం

**చేయి చేయి కలిపితే చేతకానిది ఏముంటుంది? వీళ్లదీ అదేమాట. ఐదువేలమంది మహిళలు కాయగూరలు పండించి నగరాలకు ఎగుమతి చేశారు. ఫర్నిచర్ తయారుచేసి పట్టణాలకు పంపించారు. తాజాగా చిరుధాన్యాలని సామాన్యులకు చేరవచేస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు.** జనగామ జిల్లాలోని కాకతీయ మహిళా సహకార సంఘం ఏం చేసినా అది తోటివారికి స్ఫూర్తినిస్తూనే ఉంది.

కొవిడ్ తరవాత స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలోని పల్లెల్లో ఒక కార్పొరేట్ సంస్థ సర్వే నిర్వహించింది, ఆశ్చర్యంగా ఒక్క తాటికొండ గ్రామంలోనే 600 బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులున్నట్టు ఆ సర్వేలో తేలింది. ఈ విషయం తెలుసుకున్న కాకతీయ మహిళా సహకార సంఘం సభ్యులు.. అనారోగ్యం నుంచి కోలుకోవడానికి చికిత్సతో పాటు చిరుధాన్యాలతో స్వీట్లతో సహా అన్ని రకాల వంటలూ చేసుకోవచ్చని ముందుగా తమ సంఘ సభ్యులకే అవగాహన కల్పించారు. ఆ తరవాత నుంచీ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వంటిచోట్ల సేంద్రియ పద్ధతుల్లో పండించిన జొన్నలు, రాగులు, సజ్జలను నెలకోసారి లారీల్లో ఘన్‌పూర్ తెప్పించుకుంటున్నారు. సొంతంగా గిర్నీలు, మరమిల్లులు ఏర్పాటు చేసుకుని చిరుధాన్యాలని మర పట్టిస్తున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసి బయటకన్నా పది రూపాయలు తక్కువకే పిండి, రవ్వ అమ్ముతున్నారు. ప్రస్తుతం వీరు 75 గ్రామాల్లో ప్రతి నెలా జొన్న, రాగి, సజ్జ పండి, రవ్వలతోపాటు గోధుమలను విక్రయిస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు. ఇంతకీ వీళ్ల ప్రయాణం ఎలా ప్రారంభమైందంటే 22 ఏళ్ల నక్రితం గ్రామీణ మహిళల శక్తిని ప్రపంచానికి చాటేందు వెంకటస్వామి స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో 12 మంది సభ్యులతో కాకతీయ మహిళా మాక్స్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. వీరంతా నెలకు రూ.పది నుంచి రూ.50 వరకు పొదుపు చేస్తూ ఆర్థికంగా బలపడ్డారు. క్రమంగా వీళ్ల పొదుపు కోట్ల రూపాయలకు చేరుకుంది. అలా అలా ఒకరి నుంచి ఒకరు స్ఫూర్తి పొందుతూ 75 ఊళ్లలో 5200 మంది సభ్యులు ఈ సంఘంలో చేరారు. పొదుపు సొమ్ముతో మొదట వీళ్లు ఒక సూపర్ మార్కెట్ ప్రారంభించారు. ఆ తరవాత వ్యాపారంలో చురుకుగా ఉండేందుకు కంప్యూటర్ శిక్షణ తీసుకున్నారు., 2018లో సేంద్రియ కూరగాయలు పండించి హైదరాబాద్‌కు మొత్తంలో ఎగుమతి చేసేవారు. సంఘంలోని ఒంటరి మహిళలువడ్రంగం పనిలో శిక్షణ తీసుకున్నారు. గుమ్మాలు, కిటికీలు, డైనింగ్ టేబుళ్లు కంప్యూటర్ టేబుల్ చేసి ఉపాధి పొందుతున్నారు. అలా అంచెలంచెలుగాఎదుగుతున్న ఈ సంఘం ప్రస్తుతం చిరుధాన్యాల ఉత్పత్తులతోనూ దూసుకెళ్లోంది.




# వైవిధ్యమైన ఫ్యాషన్ నగలు









దుస్తులూ,
యాక్సెసరీల్లోనే కాదు..
పసిడి నగల్లోనూ వైవిధ్యమైన ఫ్యాషన్లను
కోరుకుంటోంది ఈ తరం. అందుకే, ఇప్పుడు ఆభరణాలన్నీ
ఆధునిక సొగసుద్దుకుని మరీ వారిని ఆకట్టుకుంటున్నాయి.
అలాంటి వాటిల్లో ఎసెమిట్రికల్ స్టైల్ ఒకటి. నిన్నమొన్నటివరకూ
సాధారణంగా డ్రెస్‌ల్లో కనిపించినఈ డిజైన్ ఇప్పుడు జ్యూయెలరీకి నిండుదనం
తెస్తోంది. పాశ్చాత్యశైలినితలపిస్తూ సంప్రదాయ సౌందర్యాన్ని మరింత
అందంగా ఇనుమడింపజేస్తోంది. ఎసిమెట్రికల్ ప్యాటర్న్ అంటే. నగ
అంతా ఒకే తీరున ఉండకపోవడమే ! రెండు డిజైన్లను ఒకే ఆభరణంలో
కలగలిపో, లేదంటే ఒక వైపున కాస్త పెద్దగా, మరోవైపున చిన్నగా
ఉండేలా తీర్చిదిద్దడమో, ఇవేవీ కావంటే పెండెంట్ మధ్యకి
కాకుండా కాస్త పక్కగా ఏర్పాటు చేయడమో! ఏది ఏమైనా
ఈ తరహా నగలు.. ధరించినవారికి కొత్తదనాన్ని
తెచ్చిపెట్టడమే కాదు చూసేవాళ్లందరినీ
అయస్కాంతంలా ఆకట్టుకుంటున్నాయి.
వాటిని మీరూ ఓ సారి
చూసేద్దురూ!











# పుస్తక పఠనం మంచిదే ..

**కొంతమంది పిల్లలు గట్టిగా బయటకు చదివితే నెమ్మదిగా చదవలేవా అంటూ తిడుతుంటాం. కానీ ఇలా పుస్తక పఠనం చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు. నిపుణులు. అవేంటంటే..**

- పిల్లలు పుస్తకంలో పదాలను గుర్తిస్తూ బయటకు చదివేటప్పుడు వాటిని గుర్తుంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు విషయాన్ని సులభంగా గ్రహించగలుగుతారు. ఇది వారిలో జ్ఞాపకశక్తి పెంచుతుంది.
- .విని నేర్చుకునే వారిని ఆడియో లెర్నర్స్ అంటారు. ఇలాంటివారు దేన్నైనా శ్రద్ధంగా వినడానికి ప్రయత్నిస్తారు. వారిలో భాషానైపుణ్యం మెరుగుపడి చిన్నతనం నుంచే ఉచ్చారణ అలవాటు అవుతుంది. పదాలు సులభంగా నేర్చుకుంటారు.
- చాలామంది పిల్లలకు చదవమంటే చిరాకు వస్తుంది. అదే గట్టి చదువు అంటే మాత్రం ఎంతో హుషారుగా ఉంటారు. దీని వల్ల వారిలో ఉన్న ఒత్తిడి, ఆందోళనలు దూరం అవుతాయని అంటూన్నారు.



## చెలి చిట్కా

వామును నీళ్ళలో నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే వాంతులు తగ్గుతాయి.

# ఇంజినీరే జీవితం కాదు !

వ్యధ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మేము పేద వారము. పిల్లల్ని ప్రైవేటు స్కూళ్ళు, కాలేజీలలో చదివించే స్తోమత లేదు. మాకు ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. అమ్మాయి పదవతరగతి పాస్ అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల మంచి మార్కులు తెచ్చుకోలేకపోయింది. దీనితో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులో సీటురాలేదు. ఎలాగైనా డాక్టరు లేక ఇంజినీరు కావాలని కోరుకుంటున్నది. అయితే ఆఖరికి హెచ్.ఇ.పి గ్రూపులో సీటు వచ్చింది. అతి కష్టం మీద హాస్టల్లో కూడా సీట్లు వచ్చింది. అయితే అమ్మాయి చాలా బాధపడుతున్నది ప్రైవేటు జూనియర్ కళాశాలలో కనీసం ఎంపిసి గ్రూపులో చేరి ఇంజనీరైనా కావాలంటోంది. మాకు ఆశక్తి లేదంటే ఏడుస్తోంది. తన కర్మఖాలి మాలాంటి పేదవారికి పుట్టాను అంటోంది. ఆమె లెక్కలు, సైన్స్‌లో కొంత వెనుకబడింది. సాంఘిక శాస్త్రంలోమంచిమార్కులు వచ్చాయి. ఆమె కోరినట్టు ప్రైవేటు కాలేజీలో చేర్పించలేము. ఆర్ట్స్ గ్రూపు చదివి గుమాస్తా ఉద్యోగం చేయడం కంటే మా వృత్తి చేయడమే మేలాటోంది. తన స్నేహితులు కొందరు మంచి కాలేజీల్లో చేరారు. వారితో పోల్చుకుని బాధపడుతున్నది. కనీసం తన తమ్ముడిని అయినా మంచి పాఠశాల, కాలేజీలో చదివించమంటోంది. ఆమె మాటలు వింటే ఆస్తి మూరడు ఆశ బారెడు అన్న సామెత గుర్తుకు వస్తోంది. నేను నా భర్త పదవ తరగతి వరకు చదువుకున్నాము. అయినా ఆర్ట్స్ గ్రూపులు చదివి చాలా గొప్పవారైన వారిని గూర్చి తెలుసు. ఆ మాట చెప్పితే ఆమె వినడం లేదు. చేతకాక సామెతలు చెప్పడం ఎందుకు అంటూ ఈసరించ కుంటోంది. ఈ దశలో ఆమెలో ప్రేరణ కలిగించే మార్గం చెప్పండి.

**- ఒక సోదరి, చిత్తూరు జిల్లా**



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయింది. చాలా మంది విద్యార్థులు, యువకులు ఆలోచనా విధానాలలో లోపం ఉంది. ఆశమూరెడు అర్హత చిత్తేడు అన్నట్లు మాట్లాడుతుంటారు. పోటీ ప్రపంచంలో రాణించేందుకు నిరంతరం కృషి చేయక తప్పదు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే మార్కులు రావు అన్నది నిజం కాదు. నిజానికి ప్రైవేటు పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకే ఎక్కువ విద్యార్హతలు ఉంటాయి. అతి కొద్ది మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా ఉండవచ్చు నేమో కానీ అందరూ బాగానే చెపుతుంటారు. అయితే విద్యార్థుల్లో శ్రద్ధ, కృషి, తెలివితేటలు నైపుణ్యాల లోపంవల్ల చదువులో వెనకబడుతుంటారు. కొందరు కొన్ని సబ్జెక్టుల్లో రాణించి, కొన్నింటిలో వెనకబడుతుంటారు. అలాంటి వారిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గుర్తించి సరిదిద్దాలి,. అలాగే విద్యార్థులు కూడా స్వయంప్రేరణతో లోపాలను అధిగమించే ప్రయత్నం చేయాలి. అయితే సహజ సిద్ధంగా ఉన్న తెలివి తేటలు, నైపుణ్యాలకు అనుగుణంగా కోర్సులు ఎంచుకోవడం మంచి పద్ధతి మన సమాజంలో డాక్టరు, ఇంజినీరు వృతుల పట్ల ఎక్కువ మోజు ఉంది. మిగిలిన వృత్తులను గూర్చి ఆలోచించడం మానేశారు. ఉదాహరణకు సుప్రీంకోర్టులో కొందరు సీనియర్ లాయర్లు ఒక గంట వాదించేందుకు 20 లక్షలకుపైగా తీసుకుంటారు మల్టీనేషనల్ కంపెనీలలో కీలక బాధ్యతలు నిర్వహించే వారు డాక్టర్లు, ఇంజనీరు కంటే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఐఎఎస్ , ఐపిఎస్ చదివిన వారు సమాజం ఉన్నత స్థాయి వ్యక్తులుగా ఉన్నారు. వీరంతా ఆర్ట్ గ్రూపు చదివిన వారే అన్నది గుర్తుపెట్టుకోవాలి. అతికొద్ది మంది సైన్స్ చదివి ఇతర వృత్తులు చేపట్టేవారు ఉన్నారు. కాబట్టి ఇంజనీరు మాత్రమే గొప్ప కాదన్న అవగాహన కల్పించండి

# పిచ్చి బఠాణీలు.. మెచ్చు గుణాలు

**తాజా బఠాణీలు..** ఆకుపచ్చ ముత్యాల్లా ఎంత అందంగా ఉంటాయి కదూ! చూస్తుంటేనే నోట్లో వేసుకోబుద్దేస్తుంది. బఠాణీలను క్యాలీఫ్లవర్, క్యాబేజ్, బంగాళదుంప, క్యారెట్.. ఇలా దేనితో కలిపి వండినా వాటి రుచి రెట్టింపవుతుంది. బిర్యానీ, కిచిడీల్లో ఇవి గనుక లేకపోతే.. పెద్ద లోటుగానే ఉంటుంది. వీటితో స్వీట్లు, హాట్లు కూడా చేయొచ్చు. సూప్, సలాడ్ రూపంలోనూ సేవించవచ్చు. బఠాణీల్లో ఎన్ని సుగుణాలున్నాయంటే.. ఇవి.. పచ్చిబఠాణీలు ఎర్రరక్త కణాలు వృద్ధిచెందడంలో, శరీరం అంతటికీ ప్రాణవాయువును అందజేయడంలో తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తాయి. బఠాణీలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. తరచుగా బఠాణీలు తినేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. వీటిలో ఉన్న సెపోనిన్స్ ద్రవ్యాలు క్యాన్సర్ చేరిన సూక్ష్మ క్రిములను నశింపచేస్తాయి. వీటిల్లో ఉండే కెరోటినాయిడ్స్, జిక్సాంథౌధిన్లు కళ్లకు దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడతాయి. యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మధుమేహం, ఉబకాయం, గుండెజబ్బుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నిరోధిస్తాయని పరిశోధనల్లో తేలింది. పీచు, పొటాషియం, ప్రొటీన్లు ఉన్నాయి. మాంసాహారం తినని వాళ్లకి మంచి పోషకాహారం. ఇంత మేలు చేసే బఠాణీలను విస్మరిస్తే ఎలా! తరచూ ఏదో రూపంలో తీసుకుందాం. ఆరోగ్యంగా ఉందాం కానీ అవసరమైన దాని కంటే ఎక్కువగా తింటే మాత్రం అనర్థమేనండోయ్.



# చోఖామేళా

ఆధ్యాత్మికం

**సాయిబాబా షిరిడీకి వచ్చినప్పుడు** ఖండేరావు గుడిలోనికి పోబోతుంటే, ఆ ఆలయ పూజారి మహల్సాపతి వారించాడు. సాయిబాబా అప్పుడు కోపం తెచ్చుకోకుండా.. నీ అభిమతాన్ని అనుసరించి నేను దూరం నుండే దర్శనం చేసుకుంటాలే! దానికి అభ్యంతరం లేదనుకుటాను. మీ పురాణాలలో ఒక కథ ఉన్నది. పంచముడైన చోఖామేళా పాండురంగనికి ప్రియమైనవాడు. పాండురంగని వద్ద పూజ చేసే పురోహితులకంటే వంద రెట్లు శ్రేష్ఠుడు. శ్రీహరి ద్వారాన్ని చేరుటకు శ్రద్ధతో ప్రయత్నంచేసేవారు తప్ప మిగిలిన అందరూ పంచములే! ఎవరి ఆంతర్యం పరిశుద్ధంగా ఉంటుందో, వాడు సర్వత్ర పరిశుద్ధుడే! అన్నాడు. మహారాష్ట్రలో చోఖామేళాను గూర్చి తెలియని వారుండరు. అతనిని పాండురంగని ఆలయంలోపలకు రానీయలేదు. కానీ అంతటా పాండురంగని చూచి మైమరచిపోయే భక్తుడు. ఒకనాడు ఒక గోడను కడుతూండగా, అది కూలటం వలన చోఖామేళా, మరి కొందరు మరణించారు. శవాలను తీయటానికి చాలా సమయం పట్టింది. సామూహిక దహనం చేశారు. నామదేవునితో పాండురంగడు 'నా భక్తుడు చోఖామేళా అతని సమాధి నా మందిరమునకు ఎదురుగా ఉండాలనే ఒకే ఒక్క కోరికతో జీవించాడు. ఆ కోర్కె తీర్చుట నా లక్ష్యం' అన్నాడు. చోఖామేళా ఎముకలను గుర్తించటం సాధ్యం కాదుకదా? అన్నాడు నామదేవు. పాండురంగడు చోఖామేళుని ఎముకలు సహితం నా నామాన్ని ఉచ్చరిస్తాయి అన్నాడు. నాదేవుడు ఆ ఎముకల గుట్ట దగ్గరకు వెళ్లి, ఒకొక్క ఎముకను చెవి దగ్గర పెట్టుకొని, ఏవి అయితే పాండురంగని నాకు స్మరణ చేసినవో, వాటిని ఏరి తీసుకువచ్చి, పాండురంగని ఆలయమునకు ఎదురుగా చోఖామేళా సమాధిని నిర్మించాడు. చోఖామేళుని ఎముకలు రంగని నామాన్ని ఉచ్చరిస్తాయి. చోఖామేళుడు వైశాఖ బహుళ పంచమినాడు (మే నెల) దేహాన్ని త్యజించాడు. సాయిదేహాన్ని త్యజించాడు. మహా సమాధిని నిర్మించాడు. బొంబాయి నివాసి యగు శ్రీమతి రుస్తుంజీ బాబా మహా సమాధిపై శిరమునుంచి బాబా నీవు జీవించి ఉన్నప్పుడు నా కష్టాలను కడతేర్చి నన్ను రక్షించినావు, ఇప్పుడు నాకు దిక్కెవ్వరు? అని రోదించగా ఆమెకు సమాధి నుండి రుస్తుంబేటా కబ్ ఆయా? అన్న మాటలు మూడుసార్లు వినిపించినవి. సాయి బాబా అంటారు నా ఎముకలు సహితము భక్తులతో మాట్లాడును.



**- యం.పి.సాయినాథ్**



## ఒలింపిక్స్‌కు భారత్ స్టార్ అథ్లెట్స్ జ్యోతి, అన్ను

**ఢిల్లీ:** ఇండియా స్టార్ స్ప్రింటర్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి యెర్రాజీ జ్యోతి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. జ్యోతితో పాటు, ఆసియా గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ అన్ను రాణి సహా ఎనిమిది మంది ఇండియా ట్రక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్లు వరల్డ్ ర్యాంకింగ్స్ ద్వారా పారిస్ బెర్తు దక్కించుకున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్ ఈవెంట్ల క్వాలిఫికేషన్ విండో జూన్ 30వ తేదీతో ముగిసింది. అయితే ఈ మెగా గేమ్స్‌లో పోటీపడే అథ్లెట్ల జాబితాను వరల్డ్ అథ్లెటిక్స్ అధికారికంగా ఇప్పుడు నిర్ధారించింది. అథ్లెట్లు ఆయా ఈవెంట్లలో అర్హత ప్రమాణాలను అందుకోవడం లేదంటే క్వాలిఫికేషన్ విండో ముగిసిన తర్వాత రోడ్ టు ప్యారిస్ ర్యాంకింగ్స్‌తో తమ దేశం తరుపున పారిస్ కోటాలను సాధించవచ్చు. ఈ నేపథ్యంలో మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో కటాఫ్ ర్యాంక్ 40 కాగా, జ్యోతి 34వ స్థానంలో నిలిచి పారిస్‌కు ఎంపికైంది. ఇక జావెలిన్ త్రోయర్ అన్ను రాణి, రోడ్ టు ప్యారిస్ ర్యాంకింగ్స్‌లో టాప్ 32, అథ్లెట్లలో 21వ స్థానంలో నిలిచి కోటా దక్కించుకుంది. కాగా మెన్స్ షాట్‌పుట్‌లో రెండు సార్లు ఆసియా ఛాంపియన్ అయిన తేజిందర్ పాల్ సింగ్ తూర్ 23వ ర్యాంక్‌తోను, మహిళల షాట్‌పుట్‌లో అభా ఖతువా 23వ ర్యాంక్‌తో, మహిళల 5,000 మీటర్ల ఈ వెంట్‌లో పారుల్ చౌదరి 34వ ర్యాంక్‌తోను, మెన్స్ ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబేకర్ 21వ ర్యాంక్, ప్రవీణ్ చిత్రవేల్ 23వ ర్యాంక్, మెన్స్ హైజంప్‌లో సర్వేష్ కుషారే 23వ ర్యాంక్‌తో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. అయితే మెన్స్ లాంగ్ జంప్ నేషనల్ రికార్డు హోల్డర్ జెస్విన్ ఆల్డ్రిన్ 33వ ర్యాంక్‌తో కటాఫ్ మార్కు 32తో కొద్దిలో కోల్పోయాడు. కాగా అర్హత ప్రమాణాలు అందుకోవడంలో ద్వారా ఇండియా నుండి ఇప్పటికే 14 మంది అథ్లెట్లు ఒలింపిక్స్‌కు ఎంపియ్యారు.

# సిరీస్ టు ఛాంపియన్స్

## 6న జింబాబ్వేతో ఫస్ట్ మ్యాచ్

### ఫిబ్రవరిలో పాకిస్థాన్‌తో చివరి మ్యాచ్

### బిజీ బిజీగా టీమిండియా షెడ్యూల్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ముగిసిన తదుపరి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జడేజా టీ 20 లాంటి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు గుడ్ బై చెప్పారు. అంతేకాకుండా ఇప్పటి వరకూ టీమిండియా కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రావిడ్ పదవీ కాలం కూడా ముగిసింది. టీమిండియాకు కొత్త కోచ్ రావడంతో పాటు, టీమిండియాలో యంగ్ ప్లేయర్లు తమ సత్తా నిరూపించుకునే అవకాశాలు కలుగుతున్నాయి. ఇదే సమయంలో టీ 20 ప్రపంచ కప్ టోర్నీ ముగిసిన తరువాత కొత్త కోచ్ నేతృత్వంలో టీమిండియా వరుస షెడ్యూల్‌తో బిజీ బిజీ కానుంది. జింబాబ్వేతో సిరీస్ మొదలుకుని పాకిస్థాన్‌తో ఛాంపియన్ ట్రోఫీ వరకూ టీమిండియా తన ప్రయాణాన్ని కొనసాగించనుంది. ఈ నెల 6వ తేదీ నుండి జింబాబ్వేతో భారత్ టీ 20 సిరీస్‌లు ఆడనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే టీమిండియా జింబాబ్వే టూర్‌కు వెళ్లింది. టీ 20, 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జింబాబ్వే జట్టుతో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో యంగ్ ప్లేయర్లతో కూడిన టీమిండియా తలపడనుంది. తదుపరి జూలై 27వ తేదీ నుండి శ్రీలంక పర్యటనకు భారత్ టీమ్ వెళ్ల నుండి. అక్కడ టీమిండియా టీ 20లు, మూడు వన్డేలు ఆడుతుంది. ఈ సిరీస్‌లో టీ 20లో ఆడపోయినప్పటికీ వన్డేల్లో మాత్రం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఆడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో బంగ్లాదేశ్ భారత్ పర్యటనకు రానుంది. దీంతో స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్ మ్యాచ్‌లు, మూడు టీ 20ల సిరీస్‌లను టీమిండియా ఆడనుంది. ఈ టెస్ట్ సిరీస్ 2023-2025 ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో కౌంట్ అవుతుంది. దీంతో ఈ సిరీస్ బంగ్లాదేశ్, భారత్‌కు కీలకం కానుంది. అలాగే అక్టోబరు, నవంబరులో మూడు టెస్టు మ్యాచ్‌ల కోసం న్యూజిలాండ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ప్రంచ టెస్ట్ ఛాంఫియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి న్యూజిలాండ్, టీమిండియాలకు ఈ రిసీస్ ప్రాధాన్యత సంతరించుకుంది. నంబరులో భారత్, దక్షిణాఫ్రికా మధ్య నాలుగు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జరగనున్నాయి. టీ 20 ప్రపంచ కప్-2024 తర్వాత మళ్లీ ఈ రెండు జట్లూ తొలిసారిగా తలపడనున్నాయి. ఇందుకోసం భారత్ దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్ల నుంది. నంబరు నుండి జనవరి 2025 వరకూ ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమిండియా ఆస్ట్రేలియా వెళ్లనుంది. అక్కడ ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం భారత్ ఆడనుంది. జనవరి, ఫిబ్రరిలో ఇంగ్లండ్‌తో భారత్ తపడనుంది. దీని నిమిత్తం ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టీ 20లు, మూడు వన్డేలు ఆడుతుంది. ఇక 2024-25లో చివరి మ్యాచ్ కీలకం కానుండి. మార్చి నెలలో పాకిస్థాన్‌తో భారత్ హై వోల్టేజ్‌తో ఢీ కొట్టనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌లో భారత్ పర్యటించనుంది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లేందుకు భారత్ ప్రభుత్వం అనుమతి ఇస్తుందా లేదా అనేది ఇంకా తెలలేదు.

## యూరో కప్ క్వార్టర్ ఫైనల్‌కు తుర్కియే

### ఉత్కంఠ పోరులో ఓడిన ఆస్ట్రియా



**ఢిల్లీ:** యూరో కప్-2024 క్వార్టర్ ఫైనల్ బెర్త్‌లన్నీ ఖరారయ్యాయి. స్పెయిన్, జర్మనీ, పోర్చుగల్, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్విట్జర్‌లాండ్, నెదర్లాండ్స్, తుర్కియే జట్లు ఫైనల్-8కి అర్హత సాధించాయి. జర్మనీలోని రెడ్ బుల్ అరెనా ఫుట్‌బాల్ స్టేడియంలో బుధవారం జరిగిన చివరి రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో ఆస్ట్రియాపై తుర్కియే 2-1 గోల్స్ తేడాతో గెలిచింది. తుర్కియే తరపున మెరి దిమిరల్ రెండు గోల్స్ చేయగా, ఆస్ట్రియా తరపున మైఖేల్ గ్రెగోరిచ్ గోల్ చేశాడు. చివరి నిముషంలో తుర్కియే గోల్ కీపర్ మెర్ట్ గునాక్ అద్భుతమైన స్టాప్‌తో మ్యాచ్ డ్రా కాకుండా చేశాడు. మరోవైపు మరో రౌండ్ ఆఫ్ 16 ప్రీ కార్వర్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో రొమేనియాపై నెదర్లాండ్స్ 3-0 గోల్స్ తేడాతో గెలుపొంది, క్వార్టర్ ఫైల్స్‌కు అర్హత సాధించింది. కాగ్వా క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 5వ తేదీన స్పెయిన్-జర్మనీ మధ్య, 6వ తేదీన పోరుచగల్-ఫ్రాన్స్, ఇంగ్లండ్-స్విట్జర్టాండ్ జట్ల మధ్య, 7వ తేదీన నెదర్లాండ్స్-తుర్కియే మధ్య మ్యాచ్ జరుగునుంది.



## 27 నుండి డ్యూరాండ్ కప్ టోర్నీ

**ఢిల్లీ:** ఆసియాలోనే అత్యంత పురాతనమైన ఫుట్ బాల్ టోర్నీగా గుర్తింపు పొందిన డ్యూరాండ్ కప్ ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ సారి ఈ మెగా టోర్నీకి కోల్‌కతా, అస్సాంలోని కోక్రఝర్‌తో పాటు, కొత్తగా జంషెడ్‌పూర్, షిల్లాంగ్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తున్నాయి. 133వ ఎడిషన్‌గా జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నీ అగస్టు 31వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. ఈ మెగా టోర్నీలో 24 జట్లు పాల్గొననున్నాయి. ఈ మొత్తం జట్లు ఆరు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఇండియన్ సూపర్ లీగ్, ఐ లీగ్ జట్లతో పాటు, పలు అంతర్జాతీయ జట్లూ పోటీ పడనున్నాయి. ఈ టోర్నీ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగనుంది.

## ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా హార్ధిక్

### టి 20 వరల్డ్ కప్ ర్యాంకింగ్స్ ప్రకటించిన ఐసిసి



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ నెంబర్ వన్ ఆల్ రౌండర్‌గా టీమిండియా వైస్ కెప్టెన్ హార్ధిక్ పాండ్య నిలిచాడు. శ్రీలంకకు చెందిన వనిందు హసరంగను అధిగమించి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. ఇందులో ప్రపంచ నెంబర్‌గా హార్ధిక్‌ను ప్రకటించింది. ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో హంసరంగ, మార్కస్ స్టోయినస్, సికిందర్ రజా, షకీబ్ అల్ హసన్, మహ్మద్ నబీ, దీపేంద్ర సింగ్, లియామ్ లివింగ్‌స్టోన్, ఐడెన్ మార్‌క్రమ్, మోయిన్ అలీ ఉన్నారు. ఇక టీ 20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అదిల్ రషీద్ మొదటి స్థానంలో ఉన్నాడు. అన్రిచ్ నోర్‌ట్‌జె రెండో స్థానానికి చేరుకున్నాడు. ఏడు స్థానాలు మెరుగుపరుచుకుని రెండో స్థానానికి ఎగబాకాడు. ఇక ప్రపంచ కప్‌లో 15 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా 12 స్థానాలు మెరుగుపరుచుకుని 12వ స్థానానికి చేరాడు. టాప్-10 బౌలర్లలో అక్షరపటేల్, కుల్దీప్ యాదవ్ చోటు సంపాదిరు. టీ 20 ప్రపంచ కప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన అర్షదీప్ సింగ్ 13వ స్థానానికి చేరాడు. శ్రీలంక బౌలర్ హసరంగ రెండో స్థానంలో ఉండగా, ఆఫ్గన్ ఆల్ రౌండర్ రషీద్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నాడు. కాగా టీ 20 వరల్డ్ కప్‌లో అద్భుతమైన ఆటతీరును కనపరిచిన పాండ్య రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 222 పాయింట్లతో హసరంగతో సమానంగా నిలిచాడు. వరల్డ్ కప్‌లో బ్యాటింగ్‌లోను, బౌలింగ్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాట్‌తో ఆకట్టు కోగా, అదే సమయంలో జట్టుకు అవసరమైన సమయంలో బంతితోనూ మ్యాజిక్ చేశాడు. 150 కంటే ఎక్కువ స్ట్రయిక్ రేట్‌తో 144 పరుగులు చేయడంతో పాటు 11 వికెట్లు తీశాడు. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లుక్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు, రబాడా వికెట్లు తీసి మ్యాచ్‌ను ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టైటిల్‌ను నెగ్గేందుకు సహకారం అందించాడు.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి సరికొత్త రికార్డులను తిరగరాశాయి. సెన్సెక్స్ తొలి సారి 80 వేల మార్కును అందుకుంది. ఇంట్రాడేలో 80,074 పాయింట్ల వద్ద జీవన కాల గరిష్టాలకు చేరింది. తర్వాత కాస్త క్షీణించి 80వేల మార్కు దిగువన ముగిసింది. నిఫ్టీ కూడా 24,307 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలను నమోదు చేసింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ప్రధానంగా కలిసొచ్చింది. సెన్సెక్స్ ఉదయం ఆరంభంలోనే 80,013.77 పాయింట్ల ఎగువన ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఇటీవలే 75వేల మార్కును అందుకున్న సెన్సెక్స్ కేవలం 57 రోజుల్లోనే 80వేల మార్కును చేరుకోవడం విశేషం. చివరికి సెన్సెక్స్ 545.35 పాయింట్ల లాభంతో 79,986.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 162.65 పాయింట్లు పెరిగి 24,286.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.52 రూపాయలుగా ఉంది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. టిసిఎస్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 86.30 డాలర్లు, ఔన్సు బంగారం 2356 డాలర్ల వద్ద ట్రేడయింది.

## హెక్సావేర్‌లో 8వేల ఉద్యోగాలు!

**ముంబై, జులై 3:** ప్రముఖ ఐటి సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ 2024లో సుమారు 6వేల నుంచి 8వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధమైంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిభావంతులను ఆకర్షించేందుకు కంపెనీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుందని సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ బాలసుబ్రమణియన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కంపెనీ వర్క్‌ఫోర్స్‌ను విస్తరించాలని భావిస్తున్నాం. ప్రతిభావంతులైన వ్యక్తులను ఆకర్షించడానికి కంపెనీ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తుంది. ఇండియా, యుఎస్, కెనడా,



మెక్సికో, యూకేతో సహా వివిధ దేశాలలో 2024లో 6వేల నుంచి 8వేల మంది ఉద్యోగులను నియమిస్తాం. భారత్‌లో హైదరాబాద్, నోయిడా, కోయంబత్తూరు, డెహ్రాడూన్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని కంపెనీ కార్యాలయాల్లో ఉద్యోగులను నియమించాలని నిర్ణయించాం. టెక్ లీడ్స్, ఆటోమేషన్ టెస్టింగ్ స్పెషలిస్ట్‌లు, ఎఇఎం ఆర్కిటెక్ట్‌లు, బిగ్ డేటా లీడ్స్, వర్క్ డే ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది' అన్నారు. అంతర్జాతీయంగా ప్రముఖ ఐటి సంస్థలు కాస్ట్‌కటింగ్ పేరిట ఉద్యోగులను తొలగిస్తున్న నేపథ్యంలో కొన్ని కంపెనీలు మాత్రం కొత్త వారికి అవకాశం కల్పిస్తుండడం మంచి పరిణామమని ఐటి నిపుణులు చెబుతున్నారు.

## ఎంక్యూర్ ఫార్మా, బన్సల్ వైర్ ఐపిఒలు షురూ

**న్యూఢిల్లీ, జులై 3:** ఎంక్యూర్ ఫార్మా ఐపిఒ బుధవారం ప్రారంభమైంది. జులై 5 వరకు షేర్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ధరల శ్రేణిని రూ.960 -1008గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.1,952 కోట్లు సమీకరించనుంది. కొత్తగా రూ.860 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.1,152 కోట్లు విలువ చేసే షేర్లు అందుబాటులో ఉంచింది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,112తో 14 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కొన్ని షేర్లను రిజర్వ్ చేశారు. అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 50శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని ఎంక్యూర్ ఫార్మా తెలిపింది. పుణె కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ వివిధ రకాల ఔషధాల అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలు చేపడుతోంది. అదేవిధంగా బన్సల్ వైర్ ఐపిఒ కూడా బుధవారమే ప్రారంభమైంది. జులై 5 వకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. రూ.745 కోట్లు



సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.243-256గా నిర్ణయించింది. ఈ ఐపిఒ పూర్తిగా కొత్త షేర్లజారీ ద్వారానే జరుగుతోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఇన్వెస్టర్లు కనీసం ఊ.14,848తో 58 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులతో కంపెనీ కొత్త రకం వైర్ల తయారీలోకి ప్రవేశించే యోచనలో ఉంది. అందుకనుగుణంగా దాద్రీలోని తయారీ కేంద్రంలో మార్పులు చేయనుంది. అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 50శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఈ కంపెనీ హై కార్బన్ స్టీల్ వైర్, మైల్డ్ స్టీల్ వైర్, స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ ఇలా మూడు విభాగాల్లో వైర్లను తయారు చేస్తోంది.

## పెరిగిన టెల్కో టారిఫ్‌ల ధరలు ఇవే..

**ముంబై, జులై 3:** ప్రముఖ టెలికం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా తమ మొబైల్ టారిఫ్ ధరలను పెంచాయి. జియో, ఎయిర్‌టెల్ కొత్త ధరలు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వొడాఫోన్ ఐడియా కొత్త ప్లాన్లు నేటి నుంచి అమల్లోకి వస్తాయి. పెరిగిన ఛార్జీలతో 28 రోజులకు జియోలో కనీస రీఛార్జి మొత్తం రూ.189కి చేరగా, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలో రూ.199కి పెరిగింది. 56 రోజుల ప్లాన్ విషయంలో మూడు టెలికం కంపెనీల ధరలు ఇంచుమించు ఒకేలా ఉన్నాయి. ఎక్కువ మంది వినియోగించే 84 రోజుల ప్లాన్ ధర జియోలో రూ.666 నుంచి రూ.799కి పెరగ్గా, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, ప్రీపెయిడ్ ప్లాన్ ధరలు రూ.719 నుంచి ఏకంగా రూ.859కి పెరిగాయి. డేటా ప్లాన్, పోస్ట్ పెయిడ్ ధరలూ భారీగానే పెరిగాయి. దీనికి తోడు ఇన్నాళ్లు కనీస రీఛార్జి ప్యాకేజీలపై 5జి డేటాను ఉచితంగా, అపరిమితంగా ఇస్తూ వచ్చిన జియో, ఎయిర్‌టెల్ సంస్థలు ప్లాన్ల సవరణ సందర్భంగా కొత్త నిబంధనను తీసుకొచ్చాయి. ఎవరైతే 2జిబి కంటే ఎక్కువ రీఛార్జి చేస్తారో వారికే అపరిమిత 5జి డేటాను అందిస్తామని ప్రకటించాయి. దీంతో 5జి ఫోన్ నుంచి అపరిమిత డేటా అందించాలంటే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి ఉంటుంది. అంటే జియో యూజర్లు 84 రోజులకు రూ.859తోనూ, ఎయిర్‌టెల్‌యూజర్లు 979 రీఛార్జి చేయాల్సి ఉంటుంది.





## అన్‌అకాడమీలో మరోసారి లేఆఫ్స్

**ముంబై, జులై 3:** సాఫ్ట్‌బ్యాంకు పెట్టుబడులున్న ఎడ్‌టెక్ సంస్థ అన్‌అకాడమీ మరోసారి ఉద్యోగులను తొలగించింది. ఈ సారి 250 మందిని కంపెనీ నుంచి తీసేసింది. వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే ప్రయత్నంతో పాటు, వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 2023 మార్చిలోనే అన్‌అకాడమీ తొలగింపులు చేపట్టింది. కంపెనీ ఆన్‌లైన్ వ్యాపార వృద్ధి క్షీణించిన కారణంగా మొత్తం ఉద్యోగుల్లో 10శాతం నుంచి 12 శాతం మందికి ఉద్వాసన పలికింది. ఆ తర్వాత నష్టాలను తగ్గించుకోవడంతో పాటు నిధుల్ని సమకూర్చుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా గత రెండేళ్లలో దాదాపు 1500 -2000మంది ఉద్యోగులను తొలగించింది. స్థిరమైన వృద్ధి, వ్యాపార సామర్థ్యం లాంటి విషయాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. తమ కంపెనీలోని ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయాన్ని సంస్థ ప్రతినిధి ధృవీకరించారు. లేఆఫ్‌కు గురైన వారిలో మార్కెటింగ్, సేల్స్‌తో సహా వివిధ భాగాల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఉన్నారు. తాజాగా అన్‌అకాడమీ వ్యవస్థాపకుడు, సిఇఒ గౌరవ్ ముంజాల్ స్టార్టప్ సంస్థల వైఫల్యాల గురించి ప్రస్తావించారు. ఈ విషయం తెలిపిన మరుసటి రోజే సంస్థ నుంచి లేఆఫ్ ప్రకటన రావడం విశేషం. ఇదిలా ఉండగా, 2023 మార్చి నాటికి కంపెనీ ఆదాయం 26.15శాతం వృద్ధి చెందింది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు 41 శాతం మేర తగ్గి రూ.1,678కోట్లకు చేరుకున్నాయి.




## ఓపెన్‌ఏఐ బోర్డులో 'ఆపిల్'!

**న్యూఢిల్లీ, జులై 3:** ప్రపంచ నంబర్ వన్ కంపెనీ ఆపిల్ ఓపెన్‌ఏఐ బోర్డులో పరిశీలన స్థానాన్ని పొందినట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఆపిల్ తన ఉత్పత్తుఓల్ల ఓపెన్‌ఏఐ ఆధ్వర్యంలోని చాట్‌జిపిటిను వాడుతున్నట్లు ప్రకటించింది. దాంతో ఇరు కంపెనీల విధానాలను ఏకీకృతం చేయడానికి ఆపిల్ ఓపెన్‌ఏఐ బోర్డులో స్థానం పొందినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు యాప్‌స్టోర్‌కు సారథ్యం వహిస్తున్న ఫిల్ షిల్లర్‌ను బోర్డులో పరిశీలకుడిగా ఎంచుకున్నట్లు కూడా తెలిపింది. ఆయన గతంలో ఆపిల్ మార్కెటింగ్ వ్యవహారాలు కూడా పర్యవేక్షించేవారు. అతడు ఓపెన్‌ఏఐ బోర్డులో సభ్యుడిగా ఉన్నా ఓటింగ్‌హక్కులు వంటి కీలక అధికారాలు మాత్రం ఉండవని ఆపిల్ స్పష్టం చేసింది. రెండు సంస్థల విధానాలను ఆపిల్‌కు అనుగుణంగా ఏకీకృతం చేయడానికి ఆయన ప్రయత్నిస్తారని తెలిపింది. ఈ యేడాది చివరి నుంచి షిల్లర్ పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. జూన్ నెలలో నిర్వహించిన వరల్డ్‌వైడ్ డెవలపర్‌నస కాన్ఫరెన్స్ 2024లో భాగంగా ఆపిల్-ఓపెన్‌ఏఐ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటిను వినియోగిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ యేడాది చివరి నాటికి ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి అందుబాటులోకి వస్తుందని తెలిపాయి. ఎలాంటి లాగిన్ వివరాలు అవసరం లేకుండానే ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవచ్చని ఆపిల్ పేర్కొంది. జనరేటివ్‌ఏఐ వినియోగానికి సంబంధించి ఆపిల్ మెటా, గూగుల్‌తోనూ చర్చలు జరుపుతోంది. ఇంకా వాటిపై స్పష్టత రావాల్సి ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.